# VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 29

## విషయ సూచిక


దేవుని గ్రంథము

బైబిలు దేవుని వాక్యమైయున్నది 15

బైబిలును నమ్ముటకు గల కారణములు 17

దేవుడు

మంచి దేవుడు 20

దేవుని నామములు 22

దేవుని పరిశుద్ధత 25

క్రీస్తు - క్రొత్త నిబంధన

నీవు క్రీస్తును చూడవచ్చును 28

అన్నిటికన్నా గొప్పది 30

క్రొత్త నిబంధనలో గొప్ప సంగతులు 31

మనం మరచిన బైబిలు వ్యక్తులు 33

రక్షణ

ఆలకించుడి కన్యక గర్భవతియై కుమారుని కనును 37

మేకలతో వెళ్లవద్దు 42

దాని ఖరీదెంత? 44

విచిత్రమైన సిలువను వీక్షించునప్పుడు 46

పొలములను చూడుడి 48

నీవు మారు మనస్సు నొందినట్లు నీకెట్లు తెలియును? 49

పాపము యొక్క మూడు వాస్తవములు 51

అసూయ, ఒక భయంకర పాపము 53

**సంఘము ప్రాముఖ్యత**

యేసుక్రీస్తు స్థాపించిన సంఘము 55
మహిమ గల సంఘము 57
హింసింపబడిన సంఘము 59
పేరు లేని సంఘము 61
అభివృద్ధి జెందుచున్న సంఘ లక్షణములు 62
సంఘము అంత ప్రాముఖ్యమా? 64
ఎఫెసులోని సంఘ పెద్దలకు హెచ్చరిక 66

**క్రైస్తవ జీవితము**


అక్కర లేకుండా కాపురమున్నవాడు 68
గొప్పతనము యొక్క పరిమాణములు 70
అమూల్యమైన స్వాధీనములు 72
అత్యంత విలువైన దానిని కనుగొనుట 74
నేను నీ రాజ్యమును ప్రేమించుచున్నాను, ప్రభువా! 76

**ప్రత్యేకాంశములు**

పది మంది కన్యకలను గూర్చిన ఉపమానము 78
సాత్వీకులు ఎవరు? 82
యోబు గ్రంథము నుండి పాఠములు 83
ప్రసంగ మాలికలు 85
ద్రాక్షావల్లి మరియు తీగలు 88

**Editorials:**

The Pattern of Sound Words ...... 3
The Servant Elder...... 7
The Church in Prophecy..... 10



# The Pattern of Sound Words

*Byron Nichols*

The word "Sound" is generally used in the Bible as an adjective to describe something, and its typical meaning has to do with good health, whether physical or spiritual. This is not the typical way that we use the word "sound" today, but it is commonly used in this manner in the Lord's Word.

Let's look at some examples of the use of this word in the Scriptures, also making some present-day applications to the proper use of this word "sound".

## Some examples of the use of the word "SOUND" in God's Word

**1. Safe and Sound.** I'm confident that most of us have used the expression "safe and sound". Someone may have been reported as "missing", but fortunately the person is later found, unharmed and in satisfactory condition. In such situations, it is commonly said that he/she was found "safe and sound".

This very expression is used by Jesus in Luke 15:27 as He told of the return home by the wayward son (Prodigal Son), and the son is described as being ***"safe and sound"***. The idea being expressed is that the son arrived home in apparently good condition.

**2. Sound Wisdom.** Proverbs 2:7 says, ***"He stores up sound wisdom for the upright..."*** (All quotations are from the New King James Version.) We read in Proverbs 8:14, ***"Counsel is mine, and sound wisdom..."***. The admonition to ***"... Keep sound wisdom and discretion"*** is found

in Proverbs 3:21.

**3. Sound <u>Heart</u>.** ***"A sound heart is life to the body...",*** according to Proverbs 14:30. The second part of this proverb contrasts that by pointing out that ***"envy is rottenness to the bones".*** Our spiritual heart can have a very definite effect on our physical body.

**4. Sound <u>Speech</u>.** In the New Testament Paul instructs Titus to use *"<u>sound speech</u> that cannot be condemned..."* (Titus 2:8). James, Chapter three, issues a strong warning that our speech, which is so often not *sound*, can get us into more trouble than we can successfully handle.

**5. Sound <u>Doctrine</u>.** In 1 Timothy 1:10, beginning in verse 9, Paul lists several sins, and in verse 10 he concludes by saying, ***"...and if there is any other thing that is contrary to <u>sound doctrine</u>...".*** In his second letter to Timothy (4:3) Paul warns the young preacher that ***"...the time will come when they will not endure <u>sound doctrine</u>..."***

God made us, but He doesn't deserve the blame for the choices we sometimes make that demonstrate the folly accompanying our failure to embrace the doctrine that can bring about spiritual vigor and strength. It is imperative that we realize that not all doctrine is "created equal". Some is false and promotes a false sense of spiritual fitness, bringing on a likely continuing spiritual decline.

As we study the qualifications and duties of elders in the church, we are made aware by Paul that an elder must ***"hold fast the faithful words as he has been taught, that he may be able, <u>by sound doctrine</u>, both to exhort and convict those who contradict"*** (Titus 1:9). We are all responsible for knowing and practicing sound doctrine (that which promotes spirituality and is able to help us ward off worldliness), but our shepherds have the awesome responsibility of being so knowledgeable that they can appropriately aid us in this area and also divert and defeat those who might attempt to entice any of the flock to succumb to doctrine that would be detrimental to spiritual fitness.

**<u>6. Pattern of Sound Words</u>.** There is a 6th use of "sound" that we need to be aware of. ***"Hold fast the pattern of <u>sound words</u> which you have heard from me, in faith and love which are in Christ Jesus"*** (2 Timothy 1:13). Paul was telling Timothy (and us)

that we are to be careful regarding both *what* is said and *how* it is said.

In Acts 7:38, Romans 3:2, and Hebrews 5:12 we read of the importance of the ***"oracles"*** (sayings, Scriptures) of God. We, the church, are to speak in a manner that is in keeping with the ***"oracles"*** of God... the Word of God. This all means that we are to speak sound words, words that are in keeping with God's Word, the Bible, because these are the words that contribute to spiritual health and well-being.

## What we should not say and what we should say

Very likely we would all agree that it is much easier to *speak first* and *think second.* It is so easy to say things or use expressions without giving very much thought ahead of time.

**Here are some things Christians sometimes say that need some correction :**

| Do Not say | Suggested Alternatives |
|---|---|
| "Church of Christ Preacher" | "Gospel Preacher" or "preacher of the Gospel" |
| "Church of Christ doctrine | "The Gospel" or "New Testament teaching" |
| "Come hear what the Church of Christ teaches" | "Come hear what the Bible teaches" |
| "I'm trying to convert her to the Church of Christ" | "I am trying to convert her to Christ" |
| "I am Church of Christ"<br>"I am a Church of Christ"<br>"I am a Church of Christer" | "I am a Christian" |
| "The Church of Christ is right" | "The Word of God is right" |
| "We are Church of Christ People" | "We are Christians" |
| "I am trying to teach him our position (or doctrine)"<br>"The Church of Christ teaches..." | "I am trying to teach him the Word of Gld"<br>"The Bible teaches..." |


Let me ask you to think seriously with me about some things that we sometimes hear Christians -- members of the church -- say that are NOT in keeping with the oracles of God, the inspired Word of God. If we are not careful we may find ourselves using the term "Church of Christ" in a denominational way, which cannot be pleasing to the Lord.

God is perfect... God's Word is perfect... Christ is perfect... BUT THE CHURCH IS NOT PERFECT. Let's resolve to make a diligent effort to "speak as the Bible speaks" and to "call Bible things by Bible names". In doing so, we will **speak soundly** and we will be ***"holding fast the pattern of sound words"*** (2 Timothy 1:13).



**Psalm 103 : 1-11**

Bless the Lord, O my soul: and all that is within me, bless his holy name. Bless the Lord, O my soul, and forget not all his benefits: Who forgiveth all thine iniquities; who healeth all thy diseases; Who redeemeth thy life from destruction; who crowneth thee with lovingkindness and tender mercies; Who satisfieth thy mouth with good things; so that thy youth is renewed like the eagle's. The Lord executeth righteousness and judgment for all that are oppressed. He made known his ways unto Moses, his acts unto the children of Israel. The Lord is merciful and gracious, slow to anger, and plenteous in mercy. He will not always chide: neither will he keep his anger for ever. He hath not dealt with us after our sins; nor rewarded us according to our iniquities. For as the heaven is high above the earth, so great is his mercy toward them that fear him.



# "The Servant Elder"

*Jerry Bates*

From the very beginning of the church, God ordained that she be led by elders and deacons. Throughout the centuries, man has perverted this divine plan of organization into several alternative systems. Nevertheless, those churches that desire to follow God's plan continue to be led by the simple plan of elders and deacons. The question we want to consider in this treatise is, "How are elders to lead the church?" I submit that most elders are very conscientious about their duties and sincerely do their best to lead and oversee their respective congregations in the way that God would have them to go. On the other head, some lead in wrong ways or with wrong motives.

Leadership is an awesome responsibility. Some of the harshest words in the Bible are reserved for men who should have been leaders but weren't. A picture of the bad shepherd is painted in Ezekiel 34:1-6, and Isaiah described Israel's leaders as bline watchmen and dogs who do not bark (Isaiah 56:9-12). Consider the words of Jesus in Matthew 23 to the scribes and Pharisees in which we find a series of woes. These Jewish leaders should have been examples of righteousness. Instead, Jesus called them hypocrites eight times in that one chapter. Clearly, that is not the model one should follow.

Some see business as the model by which an elder should lead. Elders attempt to manage the congregation like a board of directors and act as the bosses, making decisions that the rest of the congregation must follow. They hire various staff members

to do the work, and if they do not produce the desired results, replacements are found who will. However, the above model is not biblical. The dominant metaphor used in the Bible for spiritual leadership is the shepherd and his relationship to his flock. It is used more than 500 times. Jesus is the Chief Shepherd, and today's spiritual leaders are to imitate Christ through loving service and genuine relationships. It should not be a relationship of lords over servants, but one of love and service.

The imagery of a shepherd and sheep to describe the relationship of elders to the church implies at least three things. One, the elder must be available. Just as the shepherd spends much time with the sheep, time must be spent with the spiritual flock to develop that relationship. Secondly, the shepherd is committed to the sheep. Whatever the sheep needs, the shepherd will try to give provide it. Thus, the elder must be committed to the spiritual welfare of the flock. The elder will not be judgmental over the weaknesses of the sheep; rather, he will show great compassion over the shortcomings and weaknesses of the flock. Finally, trust is earned and built over time. The sheep trusts the shepherd, and the church must be able to trust the elders. However, this trust must be earned, and obviously, it should be there even before one becomes an elder. We trust Jesus because we know He keeps His promises; thus, an elder must be trustworthy in all aspects.

**Elders are to be the examples to the flock.** Some have falsely concluded that elders have no real authority and that they only lead by exmaple. Rather than this imagery reducing their authority, it simply describes how they do their work. Someone said, "When a person needs to assert his authority, it usually means he has very little of it. "When an elder is the right example, others are usually glad to follow his leadership.

Their work is not merely telling others what to do. Instead, they are to show others how to live and work for God. Their work is one of mentoring, similar to how Jesus related with His disciples. Jesus said, ***"You know that the rulers of the Gentiles lord it over them, and those who are great exercise authority over them. Yet it shall not be so among you; but whoever desires***

***to be great among you, let him be your servant. And whoever desires to be first among you, let him be your slave -- just as the Son of Man did not come to be served, but to serve, and go give His life a ransom for many"*** (Matthew 20:25-28). Mentors model the way that one should live. Paul said something very similar in I Corinthians 11:1 when he wrote, ***"Imitate me, just as I also imitate Christ"***. Mentors inspire hope, and they know how to point others to Jesus.

**Elders should also equip others for better service to God** (Ephesians 4:12). Equipping is not merely giving people jobs to do. It means to help people discover and develop their own particular talents and abilities. When each member is properly equipped and working for the Lord, the body will grow both numerically and spiritually.

One final function and possibly the most important function that we should consider is one of protection. Just as the shepherd protects the sheep from wild animals. etc., **the elders should spiritually protect the flock.** Paul warned the Ephesian elders that ***"....savage wolves will come in among you, not sparing the flock. Also from among ourselves men will rise up, speaking perverse things, to draw away the disciple after themselves. Therefore watch...."*** (Acts 20:29-31). The duty of elders is to protect the flock from false teaching, from both within and without. This requires a great deal of courage as well as knowledge and wisdom to be able to distinguish false doctrine from opinion or simply a different way of doing things.

To perform all of the above functions is an immense job and an awesome responsibility. However, there is no greater work that one can do for the Lord. ***"If a man desires the position of a bishop he desires a good work"*** (1 Timothy 3:1), and he is worthy of great honor and encouragement.





# "The Church in Prophecy"

## Louis Rushmore

The only church of which everyone now living desperately needs to be a member is the single church about which one can read in both testaments of the Bible. Especially in the Old Testament, the Bible student can read about ***the church in prophecy***. However, in the New Testament, the same truth seeker finds the fulfillment of those prophecies upon the establish-ment of the church that Jesus Christ died to establish and over which He alone is the Head.

Throughout the centuries preceding the commencement of Christianity, though, God's plan for mankind's redemption, and that is involved the church, remained a curious mystery (1 peter 1:10-12). Yet, the inter-relation of God's scheme for human redemption, the church and Jesus Christ is no longer hidden from earnest pupils of the Holy Scriptures since the New Testament completes divine revelation of the mind of God to mortals. What was formerly a "mystery" is now recognized as the Gospel of Jesus Christ.

> ***and to make all see what is the fellowship of the mystery, which from the beginning of the ages has been hidden in God who created all things through Jesus Christ; to the intent that now the manifold wisdom of God might be made known by the church to the principalities and powers in the heavenly places, according to the eternal purpose which He accomplished in Christ Jesus our Lord" (Ephesians 3:9-11 NKJV).***

If the New Testament church is the result of Old Testament prophecies, we should expect to

find church prophecies in the Old Testament. God had a **Plan** that involved **the church of prophecy**.

In fact, there are several hundred prophecies in the Old Testament about the church as well as about the Messiah. Obviously, we cannot on this occasion visit all of them, but we do want to notice some of them herein. Interestingly, many of these prophecies appear in chapter two of various Bible books : Psalm 2:6,7; Isaiah 2:2,3; Daniel 2:31-45; Joel 2:28; 3:2; Acts 2:16-21. Psalm 2 certainly was numbered by divine inspiration, bu the balance of the Bible books were divided into chapters and verses by man to facilitate easier use and reference. Yet, it is possible that God also indirectly through providence participated in those latter chapter designations, too. These Chapter 2's and additional citations forthcoming in this article represent **samples of the church of prophecy**.

Importantly, before one can see the church of prophecy in the Old Testament, a definition of terms is necessary. Namely, often the **kingdom** of prophecy and the **church** of prophecy refer to **the same divine institution**. This becomes clear when one realizes that Jesus Christ used the words "kingdom" and "church" interchangeably in the same conversation (Matthew 16:18, 19). Likewise, the apostles Paul (Colossians 1:13) and John (Revelation 1:9) also used references to the church and to the kingdom interchangeably to refer to the same divine institution. The **kingdom of prophecy** and the **church of prophecy** refer to the **same divine organization**.

Alone and without inspired New Testament commentary, some Old Testament prophecies about the church may seem ambiguous and unclear in their application. ***"Yet I have set My King On My holy hill of Zion. I will declare the decree : The Lord has said to Me, You are My Son, Today I have begotten You"*** (Psalms 2:6,7). From Acts 13:33, one sees that the Psalm 2 passage referred to the establishment of the church through Jesus Christ. ***"God has fulfilled this for us their children, in that He has raised up Jesus. As it is also written in the second Psalm : 'You are My Son, Today I have begotten You' "*** (Acts 13:33). Hebrews 1:5 and 5:5 further verify the prophetic application

of Psalm 2:6,7 to the New Testament church. Incidentally, Psalm 2:6,7 indicates the **Where of the church of prophecy** by reference to "My holy hill of Zion, "one of the four hills atop the central mountain range on which Jerusalem was built. Together, the Old Testament passage and the New Testament counterparts also identify **the Who of the church of prophecy** -- Jesus Christ.

One of the most descriptive Old Testament prophecies regarding the establishment of the New Testament church is Isaiah 2:2,3.

> ***Now it shall come to pass in the latter days [last days KJV] That the mountain of the Lord's house Shall be established on the top of the mountain, And shall be exalted above the hills; And all nations shall flow to it. Many people shall come and say, "Come, and let us go up to the mountain of the Lord, To the house of the God of Jacob; He will reach us His ways, And we shall walk in His paths. "For out of Zion shall go forth the law, And the word of the Lord from Jerusalem.***

The eternal, spiritual kingdom was prophesied to be founded in the "latter" or "last days". The physical manifestation of this kingdom or church was to appear in the mountains formerly occupied by Jacob and specifically at Zion or Jerusalem. Here we find Hebrew parallelism, where in two consecutive phrases employing different words the same declaration appears for the sake of emphasis. "Zion" and "Jerusalem" are different ways of referring to the same piece of real estate, and "law" and "word of the Lord" stand for each other in that sentence. Hence, Isaiah 2:2,3 provides for us both **the when** and **the where of the church of prophecy**.

Daniel 2:31-45 presents a bad dream that had come upon the ancient Babylonian king Nebuchadnezzar. Unlike a bad dream that you or I might have owing to what we ate or some activity in which we immersed ourselves before retiring for the night, God caused Nebuchadnezzar to have this dream, and He provided the prophet Daniel to interpret it. The summary of the dream was that during the time of the fourth Mediterranean world kingdom from the time of the Babylonians God would

bring to be the kingdom or church of prophecy. Historically, that fourth kingdom was the Roman Empire, and as one opens the New Testament, he sees the Romans ruling the nations ringing the Mediterranean Sea. During this time, Jesus was born and eventually after our Lord's ministry the kingdom or church of prophecy ws established.

Daniel 2:44 says in part, "And **in the days of these kings** the God of heaven will set up **a Kingdom** which shall never be destroyed... and it shall stand forever". Onece more one discovers **the when of the church of prophecy**.

Joel 2:28--3:2 is a remarkable passage about the establishment of the church of prophecy, which the apostle Peter quoted on the birthday of the church and applied to the church of prophecy (Acts 2:16-21). Phrases of particular importance for this study include "whoever calls on the name of the Lord shall be saved. For in Mount Zion and in Jerusalem there shall be deliverance" and "the Valley of Jehoshaphat". Herein we notice **the purpose** and **the where of the church of prophecy**. Peter prefaced the quotation of Joel 2 by saying. ***"this is what was spoken by the prophet Joel : 'And it shall come to pass in the last days, says God..."*** The Kingdom or church of prophecy was to be established in "the last days," and it was. Mankind has been living in the last days since the first century of Acts 2. Together, Joel 2 and Acts 2 announce the when of the church of prophecy.

The apostle Peter emphasized in his recitation of Joel 2 that ***"Whoever calls on the name of the Lord shall be saved"*** (Acts 2:21). The Gospel or the New Testament speaks of two varieties of salvation -- salvation for the non-Christian as he or she becomes a Christian as well as salvation for the Christian in whose life sin has entered. Summarized, Jesus Christ Himself announced the way in which one can have sins forgiven and become a child of God in the Christian Age. ***"He who believes and is baptized will be saved..."*** (Mark 16:16). Since it is before Jesus Christ everyone must eventually appear (2 Corinthians 5:10), it behooves each soul to opt for how Jesus declared one can saved, rather than opting for a manmade plan, which will miserably fail to derive eternal divine favor (Matthew 7:21-23).

On the other hand, Christians can receive renewed salvation from sins by observing what Peter stated. ***"Repent therefore of this your wickedness, and pray God if perhaps the thought of your heart may be forgiven you"*** (Acts 8:22; cf. 1 John 1:9). Salvation for the non-Christian and for the Christian corresponds to **the purpose of the church of prophecy**.

Another Old Testament prophecy relative to the establishment of the church of prophecy is found in Daniel 7:13,14. Words of special notice and application are ***"a kingdom... an everlasting dominion, Which shall not pass away, And His kingdom the one Which shall not be destroyed"***. Unlike earthly kingdoms, this spiritual kingdom, the church of prophecy will endure "forever" (2 Samuel 7:13,14). **The duration of the church of prophecy** is taught here.

In conclusion, the church of prophecy was planned by God. There are hundreds of prophecies about the church of prophecy. Often, the words "kingdom" and "church" refer to the same divine institution. Therefore, Jesus Christ is the King of the kingdom, and He is the Head of the church. The church of prophecy was founded nearly 2,000 years ago in the mountains of Judea. The purpose of the church of prophecy is to save human souls. Finally, the church of prophecy will last forever.


Jesus Christ is coming back to retrieve the church of prophecy (John 14:1-3; 1 Thessalonians 4:16,17). The most crucial question that each person must ask himself or herself is, "Have I been added to the church of prophecy by Jesus Christ?" (Acts 2:47).



# బైబిలు దేవుని వాక్యమై యున్నది

## (The Bible, the word of God)

*- Roger Johnson*



బైబిలు కంటె ప్రశస్తమైన శక్తివంత మైన గ్రంథము సాహిత్యములో వేరొకటి లేదు. ఈ దైవ గ్రంథములోని శక్తి వలన వ్యక్తుల జీవితంలో మార్పు సంభవించు టయే గాక అనేక నాగరికతలు దాని వలన ప్రభావిత మయ్యాయి. దుఃఖములో యున్నవారిని ఓదార్చుటకును, బలహీను లకు బలము నిచ్చుటకును, అంధకార ములో యున్నవారికి వెలుగు ప్రకాశింపజే యుట కును అది ప్రయోజనకరమై యున్నది. దానిని కవులు, రాజనీతిజ్ఞులు, క్రైస్తవులు ఎక్కువ ప్రేమిస్తారు. బైబిలు యొక్క విశిష్టతను దిగువ గమనించు దాము.

**1. దాని మూలము దేవుడే!**

"మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగా పలికిరి" (I పేతురు 1:21). మరియే ఇతర సాహిత్యము చెప్పుకోలేనంతగా బైబిలు మహోత్కృష్టమైన సాహిత్యము.

**2. అది దానికదే సర్వ సంపూర్ణమై యున్నది :**

బైబిలున్న రీతిగనే మానవుని యొక్క

అవుసరములను అది తీర్చును. మన జీవముకును భక్తికిని కావలసిన వాటన్నిటిని దేవుడు మన కొరకు వాని యందు పొందుపరచారు (2 పేతురు 1:3). అందువలన మానవ కల్పిత గ్రంథములు కేవలము నిష్ప్రయోజనములు.

### 3. దానిలోని వర్తమానము శక్తివంతమైనది :

ఆ గ్రంథము నిర్జీవమైన దేవుని నుండి కలిగిన మృత వాక్యము కాదు. అది నశించువారి ఆత్మలను రక్షించు దేవుని శక్తియై యున్నదని పౌలు ప్రకటించాడు (రోమా 1:16). నిజంగా మానవుని జీవితాన్ని తారుమారు చేసే ఏకైక గొప్ప సాహిత్యమది. పాపియైన మానవుని ఆత్మను మహిమ గల నీతిమార్గమునకు అది పైకెత్తును.

### 4. దాని భావ ప్రకటన సులువైనది :

యిది దానికున్న చాల ఆశ్చర్యకరమైన లక్షణము. ఏలయనగా సర్వజ్ఞానియైన దేవుని మనస్సును మనం గ్రహించుట చాల కష్టమని మనం తలంచుచుందుము. దానిలో అట్టి కష్టతరమైన భావ జాలము ఉండునని మనం తలస్తాము. గాని బైబిలు అట్లు కాదు. నిజానికి మన ప్రభుత్వము వారు యిచ్చు అప్లికేషన్ ఫారములను అర్థం చేసికొనుట కష్టము గాని బైబిలు అట్లు కాదు. మానవుని రక్షణార్థమై దేవుడిచ్చిన షరతులను అందరు అర్థము చేసికొనగల్గునట్లు అది వ్రాయబడి యున్నది (ఎఫెసీ 3:4).

### 5. అది యిప్పుడు నీకనుగ్రహించు వాటి విషయమై కృప గలిగినదై యున్నది:

యేసు యిట్లు చెప్పారు: "గొర్రెలకు జీవము కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని" యేసు చెప్పారు (యోహాను 10:10). మానవునికి జ్ఞాన ప్రదానము చేయుటకు వేలాది గ్రంథములు వ్రాయబడ్డాయి గాని బైబిలు ఒక్కటి మాత్రమే అతనికి జీవము కలుగజేయును.

### 6. అది నీకు తదుపరి చేయు వాగ్దానము ఎంతో గొప్పది :

విధేయత కలిగిన ప్రజలకు బైబిలు నిత్య జీవముననుగ్రహించుచున్నది (మార్కు 10:30). ఈ నిత్యజీవము క్రీస్తులో మాత్రమే కనుగొనగలము.

ఈ లక్షణములన్నియు పరిశుద్ధ బైబిలు గ్రంథములో యున్నవి గనుక దానిని అనుదినము ధ్యానించుట మన విధియైయున్నది. "నీ ధర్మశాస్త్రము నాకెంతో ప్రియమైనది. దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" అని దావీదు మహారాజు పలికాడు (కీర్తన 119:97). దానిని ధ్యానించుట వలన మన జీవితములు ధన్యకరములగును. మన తలంపులు ఈ లోక మాలిన్యముల నుండి మల్చబడి రాబోవు లోకము వైపు మళ్లించబడును.

– రోజర్ జాన్సన్

# బైబిలును నమ్ముటకు కారణములు
## (Reasons to Believe the Bible)

*- Garry Hampton*

బైబిలు దైవావేశము వలన కలిగినదని చెప్పుకొనుచున్నది. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును తప్పుదిద్దుటకును నీతి యందు శిక్షణ చేయుటకును ప్రయోజనకరమైయున్నది" (2 తిమో 3:16, 17). దైవావేశము అను మాట ధియోనూస్టాస్ అను గ్రీకు పదమును పౌలు వినియోగించాడు. అనగా దేవుని ఊపిరివలన కలిగిన మాటలని యర్థము.

### దైవావేశము

దైవావేశాన్ని పేతురు ఇట్లు వివరించాడు: "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21). దేవుడేమైనా చెప్పగా, మానవుడు దానిని లిఖించాడు. ప్రవక్తల కాలములో దైవావేశము ఇట్లు పనిచేసినది (హెబ్రీ 1:5, 8; 5:5, 6).

పాత నిబంధన లేఖకులు, క్రొత్త నిబంధన లేఖకులు కూడా దైవావేశము వలన వ్రాసినట్లు చెప్పుకొన్నారు. (యెషయా 1:1, 2, 10, 24; యిర్మియా 1:1, 2; 2:1; యెహెజ్కేలు 1:1-3; 1థెస్స 2:13; 2పేతురు 3:2). పాత నిబంధన లేఖనములు దైవావేశములని యేసు గమనించారు. అవి అధికార పూరితమైనవని ఆయన గుర్తించారు (మత్తయి 4:4, 7, 10). పాత నిబంధన ప్రవచనములను నెరవేరుస్తు దేవుని చిత్తమును జరిగించుటకే ఆయన ఈ లోకమునకు వచ్చెను (మత్తయి 5:7-18; యోహాను 15:25). పాత నిబంధన లేఖనములు దైవావేశము కలిగినవని క్రొత్త నిబంధన లేఖకులు గుర్తించారు (అపొ.కా. 1:15, 16; 4:25, 28:25-27; గలతీ 3:16-19).

క్రొత్త నిబంధన లేఖకులు కూడా తాము దైవావేశముచే వ్రాయుచున్నట్లు చెప్పుకొన్నారు. అపొస్తులులు పరిశుద్ధాత్మ వలన నడిపించబడుదురని యేసు చెప్పారు (యోహాను 14:25, 26; 16:12, 13; హెబ్రీ 2:1-4). పౌలు యొక్క వ్రాతలను గూర్చి పేతురు సవిస్తరముగా ఇట్లు చెప్పాడు "మరియు మన ప్రభువు యొక్క దీర్ఘశాంతము రక్షణార్థ మైనదని యెంచుకొనుడు. అలాగు మన ప్రియ సహోదరుడైన

పౌలు కూడ తనకు అనుగ్రహించబడిన జ్ఞానము చొప్పున మీకు వ్రాసియున్నాడు. వీటిని గూర్చి తన పత్రికలన్నిటిలోను బోధించుచున్నాడు. అయితే వాటిలో కొన్ని సంగతులు గ్రహించుకొనుటకు కష్టమైనవి. వీటిని విద్యాహీనులును, అస్థిరులైన వారును తక్కిన లేఖనములను అపార్ధము చేసినట్లు తమ స్వకీయ నాశనమునకు అపార్ధము చేయుదురు" (2పేతురు 3:15, 16).

## వైజ్ఞానికంగా యదార్ధము

అయితే ఇట్టి అంతరంగ ఆరోపణలు రుజువుకాకపోతే అవి నిష్ప్రయోజనము. గనుక వాటి యదార్ధతను మనం పరిరక్షించాలి. బైబిలు దేవుని నుండి కలిగినదని మనము తెలిసికొనగలము. ఏలయనగా మానవునికెరుక లేని అనేక వైజ్ఞానిక సంగతులు దానిలో వ్రాయబడియున్నాయి. ఆదికాండము 1:11, 12, 21, 24, 25 వచనాలలో వాటి వాటి జాతి ప్రకారము అనే మాటలు మనకు కనబడ్డాయి. యివి గడ్డి, చెట్లు, చేపలు, పక్షులు, జంతువులు మొ॥గు వాటిని గూర్చి చెప్పబడిన మాటలు. ఇవన్నీ వాటికవే కలిగినవని గాక వాటి వాటి జాతి ప్రకారము వ్యాప్తి జెందునట్లు సృజింపబడెను.

ఎనిమిది దినముల వయస్సు గల శిశువు రక్తములో గాయములను మాన్పు కణములుద్భవించునని ఆధునికంగా వైద్యులు కనుగొన్నారు. గాని కొన్ని వేల సంవత్సరముల క్రితమే మగశిశువులు ఎనిమిదవ దినమున సున్నతి చేయబడవలెనని మోషే బైబిలు నందు వ్రాసాడు (లేవీ 12:3). అంటువ్యాధులు కలవారిని ఎడముగా యుంచాలని ఆధునిక వైద్యులు తెలిసికొనకముందు నుండే, బైబిలు లేవీ 13:46లో కుష్టురోగులను ఎడముగా యుండాలని హెచ్చరించింది. "ఆ పొడ వానికి కలిగిన దినములన్నియు వాడు అపవిత్రుడై యుండును, వాడు అపవిత్రుడు గనుక ప్రత్యేకముగా నివసించవలెను" వాని నివాసము పాళెమునకు వెలుపల యుండవలెను. "మరియు ఆ పొడ గల కుష్టురోగి వస్త్రములను చింపివేయవలెను; వాడు తల విరియ బోసుకొనవలెను, వాడు తన పై పెదవి కప్పుకొని అపవిత్రుడను, అపవిత్రుడను అని బిగ్గరగా పలుకవలెను" (లేవీ 13:45). పూర్వమందు అమెరికా అధ్యక్షుడగు జార్జి వాషింగ్టన్ కాలములో రక్తము కారిపోతే రోగము పోయేదని తలంచారు. గాని ఇప్పుడైతే రక్తమే ప్రాణమని వైద్యులు అంగీకరిస్తారు. దీనిని మోషే బైబిలులో ఎప్పుడో వ్రాసాడు (ఆది.కా. 9:4; లేవీ 17:11, 14).

నదులన్నియు తమ నీటిని సముద్రములో పడవేయుచున్నట్లు అగుపడుచున్నను, ఈ భూమి ఎందుకు నిండిపోవుటలేదు? అని మనం అడుగవచ్చును. సొలొమోను ద్వారా దేవుడు దానికి జవాబిచ్చారు "నదులన్నియు సముద్ర

ములో పడును; అయితే సముద్రము నిండుట లేదు; నదులు ఎక్కడ నుండి పారి వచ్చునో అక్కడికే అవి ఎప్పుడు మరలిపోవును. ఎడ తెరపి లేకుండా సమస్తము జరుగుచున్నది. మనుష్యులు దానిని వివరింపజాలరు" (ప్రసంగి 1:7, 8). "మేఘములు వర్షముతో నిండియుండగా అవి భూమి మీద దాని పోయును" (ప్రసంగి 11:3). "సముద్రములను పిలిచి వాటిని భూమి మీద ప్రవహింప జేయువాడు ఆయనే" యని ఆమోసు కూడ సొలొమోనుతో ఏకీభవించు చున్నాడు (ఆమోసు 9:6).

బైబిలులో అద్భుతములు చేసినవారు, దేవుని దరుపున చేయుచున్నామని చెప్పుకొనిరి. మోషేదేవుని శక్తి వలన చేయుచున్నట్లు ఇశ్రాయేలీయులు గ్రహించుకొనునట్లు ఆయన మోషేకు సూచక క్రియలు చేసే శక్తినను గ్రహించెను (నిర్గమ 4:1-5). ఐగుప్తు దేశము మీద ఆయన మోషే ద్వారా కలుగజేసిన పది తెగుళ్ళను, పరమందొక దేవుడున్నాడని, మోషే ఆయన సేవకుడని గుర్తింపు పొందునట్లు వాటిని కలుగజేసెను (నిర్గమ 7:5, 17; 8:10, 22; 9:14, 29; 10:2; 11:7; 13:3; 14:14). యేసు దేవుని కుమారుడని నిరూపించుట కొరకు ఆయన మృతులలో నుండి లేపబడెను (రోమా 1:4). అపొస్తులులు చేసిన అద్భుత కార్యముల ద్వారా వారు చెప్పేది దేవుని వాక్యమేయని నిర్ధారించబడెను (మార్కు 16:14-20; హెబ్రీ 2:3, 4).

## భౌగోళికంగా బైబిలు యదార్ధము :

బైబిలు భౌగోళికముగా యదార్ధము. బైబిలు చెప్పు ప్రదేశములు, స్థలములు, పట్టణములు యదార్ధము. యేసు ఒక ఉపమానము చెప్పెను. "ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో పట్టణమునకు దిగి వెళ్ళుచు దొంగల చేతిలో చిక్కెను; వారు అతని బట్టలు దోచుకొని అతని కొట్టి కొన ప్రాణములతో విడిచి పోయిరి" (లూకా 10:30). యెరూషలేము కొండ ప్రాంతము. అక్కడ ఒలీవ కొండ 2680 అడుగులు ఎత్తు కలది. యెరికో అయితే మృత సముద్రము ముఖ ద్వారమున యుండెను. గనుక ఒకడు యెరూషలేము నుండి యెరికో పోవాలంటే దిగి వెళ్ళవలసినదే.

బైబిలు యదార్ధతను నిరూపించుట కొరకు మిగతా కొన్ని సంగతులు కూడా చెప్పుకొనవచ్చును. అది చారిత్రాత్మకంగా వాస్తవము. దానిలో 66 పుస్తకములు 1600 సంవత్సరముల కాలములో వ్రాయబడినను, 40 మంది లేఖకులు అందుకొరకు వినియోగింపబడినను, దానిలో గొప్ప ఐక్యత ఉన్నది. దాని వర్తమానము గొప్పది. గనుక బైబిలు యదార్ధము. నిజంగా అది దేవుని ఊపిరి వలన కలిగిన గ్రంధము.

- గేరీ హేంప్టన్

# మంచి దేవుడు

## (God is Good)

*- V O T*



దేవుడు మన సమస్యలను పరిష్కరించినప్పుడు, ఆయన శక్తి యందు మనము నమ్మక ముంచుతాము. ఆయన మన సమస్యలను పరిష్కరించనప్పుడు మన యందు ఆయన నమ్మకముంచుతాడు.

గుడ్లు పొదగబడు పద్ధతిలో యున్న క్రమమును మనం ఆలోచించితే ఆశ్చర్య పడుదుము. పక్షి జాతి గుడ్లు 14 రోజులలో పొదగబడును. పెంపుడు కోళ్ళు గుడ్లు 21 దినములలోను, బాతు గుడ్లు 28 దినములలోను, అడవి బాతు గుడ్లు 35 దినములలోను, చిలుక మరియు నిప్పు కోడి గుడ్లు 42 దినములలోను పొదగబడును.

ఆశ్చర్యం యేమంటే ఈ దినముల సంఖ్యలన్నియు 7తో విభాగింపబడును. వారములో 7 దినములున్నవని గమనించుము!

ఏనుగును సృష్టించుటలో దేవుని యొక్క జ్ఞానమును గమనించుము. ఈ భారీ యెత్తున యున్న గొప్ప జంతువు యొక్క నాలుగు కాళ్ళు ఒకేసారి ముందుకు వంగును. నాలుగు కాళ్ల మరియే జంతువు అట్లు చేయబడ లేదు. ఈ జంతువు యొక్క శరీరము భారీ యెత్తున ఉండునట్లు దేవుడు దాన్ని సృజించారు. రెండు కాళ్ళ మీదనే జీవించుటకది చాల పెద్ద జంతువు గనుక దేవుడు దానికి

నాలుగు గజస్తంభముల నిచ్చెను. వాటితో అది సులభముగా లేచి నిలువగలదు. గుఱ్ఱము పండుకొని నప్పుడు దాని ముందు కాళ్ళతో లేచి నిలుచును. ఆవు మాత్రము దాని వెనుక కాళ్ళ సహాయ ముతో లేచి నిలుచును.

## తాను చేసిన సృష్టి యంతటిలోను దేవుడు ఎంత జ్ఞానవంతుడో!

దీనినెప్పుడైనా గమనించారా? ప్రతి పుచ్చకాయ మీద నున్న చారలు ఎప్పుడు సరిసంఖ్యలోనే యుండును.

ప్రతి నారింజ పండులోని తొనలు సరిసంఖ్యలోనే యుండును. ప్రతి జొన్న పొత్తులో యున్న వరుసలు సరిసంఖ్యలోనే యుండును. గోధుమ వెన్నులోని గింజల న్నియు సరిసంఖ్యలోనే యుండును.

అరటి పండ్ల గెలలోని చివరి వరు సలో యున్న పండ్లు ఎప్పుడు సరిసంఖ్య లోనే యుండును. మరియు ప్రతి హస్త ములో యున్న పండ్లు వరుసకు ఒకటి తక్కువగా యుండును. గనుక ఒక వరు సలో సరిసంఖ్య యున్నట్లయితే మరియొక దానిలో బేసిసంఖ్య పండ్లుండును.

## యిది ఎంత ఆశ్చర్యమో!

సముద్ర కెరటములు అన్ని వాతావర ణములలోను నిమిషమునకు 26 సార్లు దరికి చేరును.

అన్ని రకాల ధాన్యముల వెన్నులలో యున్న గింజలన్నియు సరిసంఖ్యలోనే యుండును.

దినములో ఒక ప్రత్యేక సమయ మందు పువ్వులు విడుచుకొనునట్లు దేవుడు చేసారు. సరియైన వాతావర ణము, నేల వగయిరా యున్నట్లయితే ఏ పువ్వు రాత్రివేళగాని, పగటివేళగాని ఏ సమయ మునకు విడుచుకొనునో చెప్పవచ్చునని లెన్నియస్ అను గొప్ప జీవశాస్త్ర సంబంధ వైజ్ఞానికుడు చెప్పాడు.

మనలో ప్రతివాని జీవితము దేవునికి మహిమ తెచ్చునట్లు దేవుడు నియమిం చారు. దేవునిని బట్టి గాక మన నియ మాల చొప్పునే జీవించాలనుకొన్నప్పుడు నిరాశ నిస్పృహలనెదుర్కొనవలసివచ్చును.

మన మెదడును, హృదయాన్ని చేసిన దేవుడు మాత్రమే మనకు మేలు కలుగు నట్లు వాటిని నడిపించగలడు.

నీవు బైబిలును చేతపట్టుకొనినప్పుడు సాతానుకు తలనొప్పి మొదలగును. దానిని తెరచినప్పుడతడు కూలబడును. నీవు దానిని చదువునప్పుడు వాడు తన బలమును కోల్పోవును. నీవు దాని మీద నిలబడున్పుడు అపవాది నిన్నేమీ చేయ లేడు.

మీకు తెలుసా? దేవుడు లేని జీవి తము చెక్కబడకుండాయున్న పెన్సిల్ వలె మొద్దుబారి యుండును!

– వి.ఓ.టి.

# దేవుని నామములు
## (The Names of God)

**అదోనాయ్ (Adonai) :**

ప్రభువు, నా గొప్ప ప్రభువు (కీర్తన 8:1, 9; యెషయా 40:3-5; హబక్కూకు 3:19).

**ఏల్ (EL) :**

**అనగా శక్తి గల దేవుడు.** అబద్ధ దేవుండ్లందరి కంటే ఆయన శక్తిమంతుడు. ఆయన అన్ని అవాంతరములను జయించును. మనము ఆయనపై ఆధారపడవచ్చును. నిర్గమ 15:2; సంఖ్యా 23:22; ద్వితీయో 7:9; మార్కు 15:34

**ఏల్ ఎలోహి యిశ్రాయేల్ (El Elohe Yisrael) :**

ఇశ్రాయేలీయుల దేవుడు. ఆయన ఈ లోక దేవుండ్లు దేవతల కంటే ప్రత్యేకమైనవాడు. ఆదికా 33:20; నిర్గమ 5:1; కీర్తన 68:8; కీర్తన 106:48

**ఏలోహిమ్ (Elohim) :**

సర్వశక్తిగలవాడు. దేవుడు సర్వశక్తి గలవాడై ఈ విశ్వము యొక్క సృష్టికర్త. దేవుడు సమస్తమును ఎరుగును. సమస్తమునకు సృష్టికర్త, అన్నిచోట్ల ఒకే సమయమందుండువాడు. ఏల్ అను నామమునకు బహువచనము ఎలోహిమ్. ఆదికా 1:1-3; ద్వితీ 10:17; కీర్తన 68; మార్కు 13:19.

**ఏల్ ఎల్యాన్ (El Elyon) :**

సర్వోన్నతుడైన దేవుడు. ఆయన సర్వోన్నతుడు గనుక ఆయన యందు మనం నమ్మికయుంచగలము. ఈయన అన్ని దేవుండ్ల కంటె, అందరి కంటే సర్వోన్నతుడైనవాడు. ఆదికా 14:17-22; కీర్తన 78:35; దానియే 4:34; అపొ.కా. 16:17.

**ఎల్ ఓలమ్ (El Olam) :**

నిత్యదేవుడు; నిత్యమూ వుండువాడు. ఆదికా 21:23; కీర్త 90:1-2; యెషయా 40:28; రోమా 1:20.

**ఎల్ రోయి (El Roi) :**

నన్ను చూచుచున్న దేవుడు. ఆదికా 16:11-14; కీర్తన 139:7-12.

**ఎల్ షద్దయి (El Shaddai) :**

సర్వ సంపూర్ణమైన దేవుడు. సర్వ శక్తి గల దేవుడు. పర్వతముల దేవుడు. ఆదికా 17:1-3; 48:3; 49:25; 35:11; కీర్తన 90:2

### ఇమ్మానుయేలు (Emmanuel) :

దేవుడు మనతో యున్నాడు; ఉండు వాడు I AM. యెషయా 7:14; 8:8–10; మత్తయి 1:23.

### యెహోవా Jehovah (YHWH) :

ఉండుననువాడు. స్వయంభూతుడైన దేవుడు. నిర్గమ 3:14; 6:2–4; 34:5–7; కీర్తన 102.

### యెహోవాయీరే (Jehovah Jireh) :

ప్రభువే చూచుకొనును, అనుగ్రహించును. ఆదికా 22:13, 14; కీర్తన 23; మార్కు 10:45; రోమా 8:2.

### యేసు దేవుడైయున్నారు :

"ఆది యందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడై యుండెను (యోహాను 1:1)

### ఆయన దేవునితో ఏకమైయుండెను :

"నేనును తండ్రియు ఏకమైయున్నామని" ఆయన చెప్పెను (యోహాను 10:30)

### ఆయన నిత్యుడు :

"నేను మొదటివాడను, కడపటివాడను, జీవించువాడను" ప్రకటన 1:17.

### ఆయన సర్వాంతర్యామి :

సర్వాంతర్యామి అనగా అన్ని చోట్ల ఒకే సమయమందుండువాడు. "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తము పైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22–23).

### యేసు సర్వజ్ఞాని :

అనగా సమస్తమును ఎరిగినవాడు, "ప్రభువా, నీవు సమస్తమును ఎరిగినవాడవు...." (యోహాను 21:17).

### యేసు ప్రాణదాత :

"ఆయనలో జీవముండెను, ఆ జీవము మనుష్యులకు వెలుగై యుండెను" (యోహాను 1:4).

పాత నిబంధనలో దేవునికి వాడబడిన నామములతో యేసు తరుచు పిలువబడుచుండేవాడు. యేసు కూడ దేవుని నామములతో తన్ను తాను వర్ణించుకొనుట కూడ మనము చూడగలము. దిగువ కొన్ని ఉదాహరణలను గమనించుము.

### ఎల్ ఓలమ్ (El Olam) :

ఆదియు అంతమునై యున్నవాడు, నిత్యుడైన దేవుడు. "నేనే అల్ఫాయు, ఒమేగయు, మొదటివాడను, కడపటివాడను, ఆదియు అంతమునైయున్నాను" (ప్రక 22:13).

### యెహోవాయీరే (Jehovah Jireh) :

ప్రభువే చూచుకొనును; అనుగ్రహిం

చును. "అందుకు యేసు వారితో ఇట్లనెను - జీవాహారము నేనే, నా యొద్దకు వచ్చువాడు ఏమాత్రము ఆకలిగొనడు; నా యందు విశ్వాసముంచువాడు ఎన్నడును దప్పిగొనడు" (యోహాను 6:35)

### యావే రోహి (YHWH):

యెహోవా నా కాపరి. "నేను గొర్రెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొర్రెల కొరకు తన ప్రాణము పెట్టును" (యోహాను 10:11).

### యావే సిడ్కెను (YHWH TSIDKENU):

ప్రభువే నీతిమంతుడు. "మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను" (2 కొరింధీ 5:21)

### యావే రాఫా (YHWH Rapha):

స్వస్థపర్చు యెహోవా. "మన పాపముల విషయమై చనిపోయి, నీతి విషయమై జీవించునట్లు ఆయన తానే తన శరీరమందు మన పాపములను మ్రాను మీద మోసికొనెను. ఆయన పొందిన గాయముల చేత మీరు స్వస్థత నొందిరి" (I పేతురు 2:24).

### ఎల్ షద్దయి (El Shaddai):

సర్వ సంపూర్ణుడు. "నా కృప నీకు చాలును, బలహీనత యందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను" (2 కొరింధీ 12:9)

### ఇమ్మానుయేలు (Emmanuel):

అనగా దేవుడు మనకు తోడైయున్నాడు. ఆమె యొక కుమారుని కనును; తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను..... "ప్రభువు తన ప్రవక్త ద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను. ఇమ్మానుయేలను పేరునకు భాషాంతరమున దేవుడు మనకు తోడని యర్ధము" (మత్తయి 1:21-23).

### యావే షాలోమ్ (YHWH Shalom):

ప్రభువే శాంతియై యున్నారు. "శాంతిని మీకనుగ్రహించి వెళ్ళుచున్నాను; నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను" (యోహాను 14:27)

"నీకు తెలియలేదా? నీవు వినలేదా? భూదిగంతములను సృజించిన యెహోవా నిత్యుడగు దేవుడు. ఆయన సొమ్మసిల్లడు అలయడు. ఆయన జ్ఞానము శోధించుట అసాధ్యము. సొమ్మసిల్లినవారికి బలమిచ్చువాడు ఆయనే. శక్తిహీనులకు బలాభివృద్ధి కలుగుజేయువాడు ఆయనే..... యెహోవా కొరకు ఎదురుచూచువారు నూతన బలము పొందుదురు, వారు పక్షిరాజు వలె రెక్కలు చాపి పైకి ఎగురుదురు, అలయక పరుగెత్తుదురు, సొమ్మసిల్లక నడిచిపోవుదురు" (యెషయా 40:26-31)

# దేవుని పరిశుద్ధత

## (The Holiness of God)

***- Allen Webster***

పరిశుద్ధత దేవుని లక్షణమైయున్నది. అన్నిటికంటె ముఖ్యముగా ఆయన పరిశుద్ధుడని పాత నిబంధనలో వక్కాణించబడినది. రాజైన ఉజ్జియా మృతినొందిన సంవత్సరములో "అత్యున్నత సింహాసనమందు ప్రభువు ఆసీనుడైయుండగా" యెషయా చూచెను (యెషయా 6:1). దేవుని సింహాసనము చుట్టూయున్న సెరాపులు గొప్ప గాన ప్రతిగానములతో "సైన్యములకు అధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" యని ఆయనను కీర్తించుచుండిరి (యెషయా 6:3). "సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది" (యెషయా 6:3; ప్రక 4:8-11).

### దేవుని పరిశుద్ధత మనోహరమైనది

అన్యజనుల దేవుళ్లు, దేవతలు అసహ్యమైనవి, అందవికారమైనవి. పరమందలి నిజదేవుడు సౌందర్యుడు. దేవుడు ఎంత అందముగా యుంటారో నీవు ఎన్నడైనా ఆలోచించావా? దావీదు ఇట్లు చెప్పాడు "యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను" (కీర్తన 27:4). ఆయన సౌందర్యము పరిపూర్ణమైనది. "సంపూర్ణ సౌందర్యము గల సీయోనులో నుండి దేవుడు ప్రకాశించుచున్నాడు" (కీర్తన 50:2). హెబ్రీయుల కీర్తనల గ్రంధములో మోషే వ్రాసిన ఏకైక కీర్తనను ఇట్లు ముగించాడు "మా దేవుడైన యెహోవా ప్రసన్నత మా మీద నుండును గాక. మా చేతి పనిని మాకు స్థిరపరచుము. మా చేతి పనిని స్థిరపరచుము" (కీర్తన 90:17).

దేవుని సౌందర్యవంతునిగా చేయునదేమిటి? పరిశుద్ధత! యూదా రాజైన యెహోషాపాతు "యెహోవాను స్తుతించుటకు గాయకులను ఏర్పరచి, వారు పరిశుద్ధాలంకారములు ధరించి సైన్యము ముందర నడుచుచు యెహోవా కృప నిరంతరముండును ఆయనను స్తుతించుడి అని స్తోత్రము చేయుటకు వారిని నియమించెను" (2 దినవృ 20:20-21; I దినవృ 16:29; కీర్త 29:2; 96:9).

నాలుగు వందల సంవత్సరములకు పైగా ఐగుప్తు బానిసత్వములో నుండి ఇశ్రాయేలీయులు యెహోవా దేవుని వలన విడుదల పొందిన తరువాత మోషే దేవుని పరిపూర్ణ సౌందర్యమును గూర్చి ఇట్లు పాడెను : "యెహోవా, వేల్పులలో నీవంటి వాడెవడు? పరిశుద్ధతను బట్టి నీవు

మహనీయుడవు. స్తుతి కీర్తనలను బట్టి పూజ్యుడవు. అద్భుతములు చేయు వాడవు. నీ వంటి వాడెవడు?" (నిర్గమ 15:11). నీ వంటి వాడెవడు? అనగానే ఎవరును లేరను జవాబు అందులోయున్నది. "యెహోవా నిన్ను పోలిన వాడెవడును లేడు, నీవు మహాత్మ్యము గల వాడవు. నీ శౌర్యమును బట్టి నీ నామము ఘనమైన దాయెను అని యిర్మియా వ్రాసాడు (యిర్మియా 10:6).

ఆ సౌందర్యమును ఒకానొక దినమందు మనము స్వతంత్రించుకొందు మని క్రొత్త నిబంధన ఆశ్చర్యరీతిగా బయలుపరచుచున్నది. భక్తుడైన యోహాను ఇట్లు వ్రాసాడు: "ప్రియులారా ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్ష పరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుం దుమని యెరుగుదుము" (I యోహాను 3:2).

మనం దేవుని తెలిసికొనినప్పుడు సహజంగా ఆయననుబట్టి ఆయనను స్తుతించుదుము. దేవుని చూచి ఆశ్చర్య పడుట సహజము. యెహోవాను ఎరిగిన వారు ఇందలి విషయమై ఏకీభవింతురు. "యెహోవా మహా ఘనత వహించిన వాడు. ఆయన బహుగా స్తుతినొందదగిన వాడు. సమస్త దేవతల కంటే ఆయన పూజ్యుడు" (I దినవృ 16:25). "కీర్తనీయుడైన యెహోవాకు నేను మొర్రపెట్టితిని, నా శత్రువుల చేతిలో నుండి ఆయన నన్ను రక్షించెను" యని దావీదు చెప్పిన మాటలు సాధారణముగా యువకుల కిష్ట పూర్వకమైనవి. యెహోవా ప్రసన్నత నెరిగినవాడు ఆయనను కీర్తించకుండా యుండలేడు (కీర్తన 9:11; 33:2; 67:3; హెబ్రీ 13:15).

## దేవుని పరిశుద్ధత ప్రత్యేకమైనది

"యెహోవా వంటి పరిశుద్ధ దేవుడు ఒకడును లేడు, నీవు తప్ప మరి ఏ దేవుడును లేడు. మన దేవుని వంటి ఆశ్రయ దుర్గమేదియు లేదు" అని హన్నా దేవుని స్తుతించెను (I సమూ 2:2). "యెషూరూనూ, దేవుని పోలిన వాడెవడును లేడు. ఆయన నీకు సహాయము చేయుటకు ఆకాశవాహనుడై వచ్చును. మహోన్నతుడై మేఘవాహనుడగును" (ద్వితీ 33:6; కీర్తన 86:8; యెషయా 40:18, 25; 43:11-13). దేవుడొక్కరు మాత్రమే పరిపూర్ణ పరిశుద్ధుడు, ఆయన పరిశుద్ధ పరచ బడినవాడని బైబిలు దేవుని గూర్చి ఎన్నడు పలుకదు. గతంలో దేవుడు ఎప్పుడో పరిశుద్ధతను సంపాదించుకొనలేదు. దానిని ఆయన పోగొట్టుకొనేది కాదు. ఆయనే పరిశుద్ధుడు! కీడును బట్టి ఆయన శోధింపబడనేరడు (యాకోబు 1:13). నిజానికి ఆయన శోధించడు, శోధించబడడు.

## దేవుని పరిశుద్ధత అచంచలమైనది

"ఆయన వెలుగైయున్నాడు; ఆయన యందు చీకటి ఎంత మాత్రమును లేదు" అని యోహాను వ్రాసాడు (I యోహాను 1:5). దేవుడు పరిశుద్ధుడు. పరిపూర్ణుడు. కీడును బట్టి ఆయన పాడు చేయబడడు. దుష్టత్వము యొక్క ఛాయ నుండి ఆయన

వేరైనవాడు. దేవుని యొక్క తత్వములో స్వవిరుద్ధమైనదేదీ లేదు. ఏది సత్యమో దేవుడెరిగి అసత్యాన్ని జరిగింపడు. ఆయన క్రియలు ఎల్లప్పుడు నీతియే. ఆయన మాటలు ఎన్నడు సత్యమే (తీతు 1:1–2). పరిశుద్ధ లక్షణములను మానవుడు కలిగియుండగలడు. గాని దేవుడైతే స్వతహాగా పరిశుద్ధుడే. ఆయన నిత్యము పరిశుద్ధుడే. మనమైతే అట్లుకాదు. అప్పుడప్పుడు పరిశుద్ధత కొంత కనబరుస్తాము. ఆయన అంతరంగికముగా పరిశుద్ధుడు. ఆయనను బట్టి మనం పరిశుద్ధులము. మన పరిశుద్ధత క్షీణించును. దిగజారును. గాని దేవుని పరిశుద్ధత మార్పు లేనిది. క్షీణించనిది. కప్పిపుచ్చలేనిది (యాకోబు 1:17).

## దేవుని పరిశుద్ధత తీవ్రమైనది

దేవుని పరిశుద్ధత అచంచలమైనది. గనుక ఆయన కీడును ఎన్నడు అనుమతించరు. "నీవు దుష్టత్వము చూచి ఆనందించు దేవుడవు కావు. చెడుతనమునకు నీయొద్ద చోటు లేదు" అని దావీదు వ్రాసాడు (కీర్తన 5:4). "నీ కను దృష్టి దుష్టత్వము చూడలేనంత నిష్కళంకమైనది గదా; బాధించువారు చేయు బాధను నీవు దృష్టింపజాలవు కదా" యని ప్రవక్తయగు హబక్కూకు వ్రాసాడు (హబక్కూకు 1:13). దేవుడు ఎట్లు పాపము చేయలేరో అట్లే పాపమును ఆయన అనుమతించరు (సంఖ్యా 23:19). దేవుడు దుష్టత్వానికి అనుమతినియ్యరు, దానిని ఆయన జరిగించరు (సంఖ్యా 23:19). దుష్టత్వాన్ని ఆయన అంగీకరిస్తే దానిలో ఆయన పాలు పొందినట్లేయగును (I తిమోతి 5:22).

దేవుడు నిశితముగా పరిశుద్ధుడు గనుక, పాపమును ఆయన తీవ్రముగా ద్వేషిస్తారు (ఆమోసు 5:21–33; యెషయా 1:14). దేవుని పరిశుద్ధత సార్వజనికం. అనంతం. అందరిలోను, అన్ని కాలములలోను, దేవుడు పాపమును ద్వేషిస్తారు (కీర్తన 57:5; 7–11). దావీదు దేవునికి ఇష్టుడైయుండెను (అపో.కా. 13:22). గాని దేవుడతని పాపమును సహించలేక పోయెను (2సమూ 11–12 అధ్యా). మోషే దేవుని ప్రజలను బానిసత్వము నుండి విడిపించాడు. గాని ఒక్క విషయములో అవిశ్వాసమును కనుబరచినందున కానాను చేరలేకపోయాడు (సంఖ్యా 20:8–12). దేవుడు తన్ను తానే నిరాకరించుకోలేరు (2తిమో 2:13).

పరిశుద్ధులే దేవుని సన్నిధికి చేరుకోగలరు. అందరు పాపము చేసినందువలన (రోమా 3:23; I యోహాను 1:8–10). అందరు అపరిశుద్ధులైనందువలన మానవుడు ఎట్లు దేవుని చేరుకోగలడు? అతడు ఆరాధన ద్వారా దేవుని చేరుకొనక ముందు పరిశుద్ధుడని (పాప క్షమాపణ పొందినవాడని) ప్రకటింపబడాలి. కొరింధీయులు పాపులుగాని యేసు క్రీస్తునామము ద్వారాను, దేవుని ఆత్మ వలనను పరిశుద్ధులుగా చేయబడిరి (I కొరింధీ 6:9–11). మానవుడు యేసుక్రీస్తు ద్వారా మాత్రమే దేవునితో సమాధానపడగలడు (2 కొరింధీ 5:18).

– ఎలెన్ వెబ్‌స్టర్

# నీవు క్రీస్తును చూడవచ్చును

## (You can see Christ)

*- Glenn Colley*



తాము చూడలేని రక్షకుని యందు విశ్వాసముంచుటకు కొందరు వెనుకాడుదురనే సంగతి I పేతురు 1:8లో చెప్పబడియున్నది : "మీరాయనను చూడకపోయినను ఆయనను ప్రేమించుచున్నారు; ఇప్పుడాయనను కన్నులార చూడకయే విశ్వసించుచు, మీ విశ్వాసమునకు ఫలమును అనగా ఆత్మరక్షణను పొందుచు చెప్పనశక్యమును మహిమాయుక్తమునైన సంతోషము గలవారై ఆనందించుచున్నారు" (I పేతురు 1:8-9). క్రొత్త నిబంధన ద్వారా ఆయన మనలను పాలించుచు నడిపించుచున్నారు (హెబ్రీ9:1-17).

ఒక విధంగా క్రీస్తును నేడు మనం చూడవచ్చును. దమస్కు మార్గములో తార్సువాడైన సౌలుకు యేసు కనబడినప్పుడు "సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావని" ఆయన అడిగారు. సౌలు క్రీస్తును ఎట్లు, ఏవిధంగా హింసించాడు? యేసు క్రీస్తు చనిపోయారు. తిరిగి లేచి ఆయన పరమున కారోహణమై వెళ్ళిపోయారు. అయినను నీవేల నన్ను హింసించుచున్నావని ఆయన సౌలును అడి గారు. దీనికి అపొ.కా. 8:3లో జవాబు దొరుకుచున్నది. "సౌలయితే ఇంటింట జొచ్చి పురుషులను స్త్రీలను ఈడ్చుకొని పోయి చెరసాలలో వేయించి సంఘమును పాడుచేయుచుండెను".

వాస్తవం యేమంటే సౌలుగాని, మరింకెవరైనా గాని క్రీస్తు నామము ధరించినవారిని హింసించితే వారు క్రీస్తును హింసించుచున్నారు.

మనము క్రైస్తవులను ప్రేమించి ఆదరించితే క్రీస్తును చూడగలము. ఈ భావము తీర్పులో ప్రదర్శింపబడును. ఆ దృశ్యమును యేసు ఇట్లు వర్ణించారు :

"తన మహిమతో మనుష్య కుమారుడును ఆయనతో కూడ సమస్త దూతలును వచ్చునప్పుడు ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడైయుండును. అప్పుడు సమస్త జనులు ఆయన యెదుట పోగుచేయబడుదురు. గొల్లవాడు మేకలలో నుండి గొర్రెలను వేరుపరచునట్లు ఆయన వారిని వేరుపరచి తన కుడివైపున గొర్రెలను, ఎడమవైపున మేకలను నిలువ బెట్టును.

"అప్పుడు రాజు తన కుడివైపున వున్న వారిని చూచి నా తండ్రి చేత ఆశీర్వదించబడినవారలారా, రండి, లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి. నేను ఆకలిగొంటిని. మీరు నాకు భోజనము పెట్టితిరి. దప్పిగొంటిని. మీరు నాకు దాహమిచ్చితిరి. పరదేశినైయుంటిని నన్ను చేర్చుకొంటిరి; దిగంబరినైయుంటిని నాకు బట్టలిచ్చితిరి; రోగినైయుంటిని నన్ను చూడవచ్చితిరి; చెరసాలలోయుంటిని నా యొద్దకు వచ్చితిరని చెప్పును. అందుకు నీతిమంతులు ప్రభువా యెప్పుడు నీవు ఆకలిగొనియుండుట చూచి నీకు ఆహారమిచ్చితివిు? ఎప్పుడు పరదేశివై యుండుట చూచి నిన్ను చేర్చుకొంటివిు? దిగంబరివై యుండుట చూచి బట్టలిచ్చితివిు? ఎప్పుడు రోగివై యుండుట యైనను, చెర సాలలో యుండుటయైనను చూచి నీ యొద్దకు వచ్చితిమని అడిగెదరు. అందుకు రాజు మిక్కిలి అల్పులైన యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని వారితో అనును" (మత్తయి 25:31-40).

ఈ బోధ చాల విపులముగా యున్నది. అపార్థము చేసికొనే అవకాశము యేమీ లేదు. ప్రభువు ముఖమును చూడాలంటే మన దగ్గరే యున్న సోదర సోదరీల ముఖమును చూడాలి. వారికే విధమైన సదుపాయము మనము కల్పించినా, అది క్రీస్తుకు కల్పించినయట్లే. వారి ముఖములు మనము చూచునప్పుడు, అవుసరములలో యున్న సోదరుల ముఖమును చూచునప్పుడు నిజానికి మనం క్రీస్తు ముఖమును చూడగల్గుచున్నాము.

అందువలననే సంఘము క్రీస్తు శరీరమై యున్నదని చెప్పుటలో ఆశ్చర్యం యేమీ లేదు (ఎఫెసీ 1:22-23). మనం ఆయన స్నేహితులమే కాదు, గాని ఆయన శరీరమైయున్నాము. ఆయనను నేడును మనం చూడవచ్చును!

- గ్లెన్ కోలి

# అన్నిటికన్నా గొప్పది
## (The Greatest Thing)

***- Demar Elam***

అసాధ్యమైన సంగతులను గూర్చి కలలు గనేవారిని అనేకులు హేళన చేస్తారు. యెహోషువ, కాలేబు, గిద్యోను, దావీదు, 12 మంది అపొస్తలులు, అట్టివారనేకులు అసాధ్యమైన సంగతులను సుసాధ్యము చేసారు.

కలలు కనడం మంచిదేగాని, వాటిని సాధ్యపరచడం అంతకన్నా గొప్పది. ఒకని హృదయం అంతరంగికంగా మంచిగా యున్నప్పుడు అట్టివారి ద్వారా దేవుడు గొప్ప కార్యములు చేయగలరు. "తన యెడల యదార్థ హృదయముగలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోక మందంతటా సంచారము చేయుచున్నది" (2 దినవృ 10:9). దేవుని యందా ధార పడకపోవుటవలన అపజయములన్నీ మనకు సంభవించును. దేవునిపై ఆధార పడుటే విజయానికి సూత్రము (2 దినవృ 16:8). ఓరిమి లేమి వలన అసంఖ్యాక మైన కలలు చెరిగిపోవడం, సత్క్రియలు ఆగిపోవడం, సంఘముల అభివృద్ధి కుంటుబడడం జరుగుచున్నది.

దీర్ఘకాల పోరాటము వలన, అగ్ని పరీక్ష వలన, పరలోకదేవునిపై ఆధార పడుటవలన గొప్ప కార్యములు సాధ్యమైనవి. నేటి లోకం అంతా 'ఫాస్ట్ ఫుడ్స్' (తక్షణ ఆహారం) సంస్కృతిని నేర్చుకొనియున్నది. ఆర్డరు యిచ్చిన 5 నిమిషాల్లో ఆహారం మన చేతికి రాకపోతే ఏదో ఘోరం జరిగిపోయినట్లు భావిస్తాము. మన కలలు తక్షణమే నేరవేరకపోతే, వాటిని గూర్చి ప్రయత్నించడం విరమించుకొంటాము. అయితే ఘనకార్యములు ఒక్క రోజులోనే చేయలేము. మొదట ప్రార్థన, తరువాత చెమటోడ్చి చేసిన కృషి, దీర్ఘకాల ప్రయత్నం వలన యౌవన కాలంలో కనిన కలలు నెరవేర్తాయి. ఓర్పు, సహనము, పోరాటముల మూల్యము స్వల్పము కాదు. గనుక కలలు కనడం వాటిని సాకారం చేసుకొనడంలో యుండే శ్రమను మనము గుర్తించాలి. దేవునితో మనము వుంటే ఆయన మన ద్వారా అనేక గొప్ప కార్యములు సాధించగలరు.

జాన్ రస్కిన్ అనునతడు నీ కలలు సాకారం చేసికోవాలంటే "మొదట కష్టించి పనిచేయి, తరువాత విశ్రమించు" అని చెప్పాడు. "పగలున్నంత వరకు నన్ను పంపిన వాని క్రియలు చేయుచుండవలెను. రాత్రి వచ్చుచున్నది. అప్పుడెవడును పని చేయలేడని" యేసు ప్రభువు చెప్పెను (యోహాను 9:4). ప్రతి క్రైస్తవుడు పనిచేయవలసిన సమయము యిదే. కలలు కనడం గొప్ప సంగతే గాని వాటిని సాధించడం అంతకన్నా గొప్ప సంగతి!

– డీమర్ ఈలమ్

# క్రొత్త నిబంధనలో గొప్ప సంగతులు
## (The word Great in the New Testament)

*- K.S. Swamidass*

గొప్ప అనే మాట అనేక సంగతులను గూర్చి పలు సందర్భాలలో క్రొత్త నిబంధనలో వాడబడినది.

యేసు ప్రభువు గొప్ప వెలుగైయున్నారు : యేసు "నజరేతు విడిచి జెబూలూను నఫ్తాలి యను దేశముల ప్రాంతములలో సముద్రతీర మందున్న కపెర్నహూముకు వచ్చి కాపురముండెను. జెబూలూను దేశమును నఫ్తాలి దేశమును, యొర్దానుకు అవలనున్న చీకటిలో కూర్చుండి యున్న ప్రజలును గొప్ప వెలుగును చూచిరి. మరణ ప్రదేశములోను, మరణచ్ఛాయలోను కూర్చుండి యున్నవారికి వెలుగు ఉదయించెను" (మత్తయి 4:16).

ఆకలిగొనినవారి మీద, రోగుల మీద యేసు జాలి కలిగియుండెను. అయితే స్వస్థపడుటకు ఆయన యొద్దకు వచ్చిన వారందరినీ ఆయన హర్షించలేదు. "బహు జన సమూహములు ఆయన యొద్దకు కుంటివారు, గ్రుడ్డివారు, మూగవారు, అంగహీనులు మొదలైన అనేకులను తీసికొనివచ్చి ఆయన పాదముల యొద్ద పడవేసిరి. ఆయన వారిని స్వస్థపరచెను" (మత్తయి 15:30). అయితే ఒక శతాధిపతి తన దాసుని స్వస్థపరచమని యేసును ఇట్లు వేడుకొనెను : "ప్రభువా నీవు నా యింటిలోనికి వచ్చుటకు పాత్రుడను కాను. నీవు మాట మాత్రము సెలవిమ్ము. అప్పుడు నా దాసుడు స్వస్థపరచబడును". యేసు ఈ మాటలు వినగానే ఆశ్చర్యపడి "ఇశ్రాయేలులో ఎవనికైనను నేనింత గొప్ప విశ్వాసమున్నట్లు చూడలేదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 8:8-10).

కనాను స్త్రీ యొకతె ఆయన యొద్దకు వచ్చి దయ్యము పట్టి బాధపడుచున్న తన కుమార్తెను గూర్చి బ్రతిమలాడుకొనగా యేసు ఆమెతో "అమ్మా! నీ విశ్వాసము గొప్పది. నీవు కోరినట్టే నీకు అవునుగాక" అని ఆమెతో చెప్పెను (మత్తయి 15:28).

గొప్ప విశ్వాసము ఎవరికున్నది? ఆయనను వెంబడించిన జనసమూహములను చూచి యేసు "మీరు సూచనలను చూచుటవలన కాదు గాని రొట్టెలు భుజించి తృప్తి పొందుట వలననే నన్ను వెదుకు చున్నారని మీతో నిశ్చయముగా చెప్పుచు న్నాననెను" (యోహాను 6:26). మరల లూకా 6:17; యోహాను 6:2

కూడా చదువండి. యేసు యొక్క మాటలలోని అధికారమును, ఆయన శక్తిని విశ్వసిం చినవారినే ఆయన హర్షించెను.

ఆయన చేసిన గొప్ప కార్యములను గూర్చి ఆయనను స్తుతించువారిని గూర్చి ఆయన సంతోషించును.

"సర్వ శక్తిమంతుడు నాకు గొప్ప కార్యములు చేసెను గనుక ఇది మొదలుకొని అన్ని తరముల వారును నన్ను ధన్యురాలని యందురు. ఆయన నామము పరిశుద్ధము" అని యోహాను తల్లియైన ఎలీసబెతు దేవుని కొనియాడెను (లూకా 1:49).

ఆయన రాజ్యములో గొప్ప ప్రాముఖ్యత గల వాడెవడు? "కాబట్టి యీ ఆజ్ఞలలో మిగుల అల్పమైన యొకదానినైనను మీరి, మనుష్యులకు ఆలాగు చేయ బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో మిగులు అల్పుడన బడును; అయితే వాటిని గైకొని బోధించువాడెవడో వాడు పరలోక రాజ్యములో గొప్పవాడన బడును" (మత్తయి 5:19).

"మీలో ఎవడు గొప్ప వాడైయుండ గోరునో వాడు మీ పరిచారకుడై యుండ వలెను. మీలో ఎవడు ముఖ్యుడై యుండ గోరునో వాడు మీ దాసుడైయుండవలెను" (మత్తయి 20:28).

లేఖనములను పరిశోధించి సత్యమును అన్వేషించువారిని దేవుడు హర్షించును. "వీరు థెస్సలోని కలోయున్నవారి కంటె ఘనులైయుండిరి. గనుక ఆసక్తితో వాక్యమునంగీకరించి పౌలును సీలయు చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతి దినము లేఖనములను పరిశోధించుచుండిరి" (అపొ.కా. 17:11).

దేవుడు మనకనుగ్రహించిన గొప్ప ప్రేమను గూర్చి కృతజ్ఞులమై యుండాలి (I యోహాను 3:1). ఆయన అనుగ్రహించిన గొప్ప రక్షణను కొనియాడాలి (ఎఫెసీ 2:4; I తిమో 3:13; 2 పేతురు 1:4).

గొప్ప వెలుగును గొప్ప స్వస్థపరచువానిని, గొప్ప బోధకుని, గొప్ప రక్షణను గ్రహించినవానిని మనము నిర్లక్ష్యము చేయగలమా?

"ఇంత గొప్ప రక్షణను మనము నిర్లక్ష్యము చేసిన యెడల ఏలాగు తప్పించుకొందుము? అట్టి రక్షణ ప్రభువు బోధించుట చేత ఆరంభమై దేవుడు తన చిత్తానుసారముగా సూచకక్రియల చేతను మహత్కార్యముల చేతను వివిధములైన పరిశుద్ధాత్మ వరములను అనుగ్రహించుట చేతను వారితో కూడ సాక్ష్యమిచ్చుచుండగా వినిన వారిచేత మనకు దృఢపరచబడెను" (హెబ్రీ 2:3-4).

– కె.యస్. స్వామిదాసు
కలకత్తా



# మనం మరచిన బైబిలు వ్యక్తులు - యోసేపు

# (Forgotten Men of the Bible - Joseph)

*- Rebecca Rushmore*



బైబిలులో కొంత మందిని గూర్చి మనం బాగా ఎరిగియున్నాము. అయితే బైబిలులో చెప్పబడిన మరి కొందరిని గూర్చి మనకు తెలిసినది చాల తక్కువే. వీరిని గూర్చి బైబిలులో కూడ స్వల్పము గానే చెప్పబడినది. చాల సార్లు వీరిని గూర్చి తెలిసికొనుటకు మనం పెద్దగా ఆసక్తి కనుబరచము. ఏదో ఒక కారణ మును బట్టియే వారిని గూర్చి బైబిలులో చెప్పబడియుండును.

బైబిలులో యోసేపు అను వ్యక్తిని గూర్చి తలంచునప్పుడు మనం సాధార ణంగా పాత నిబంధనలో కనబడు యోసే పునే తలస్తాము. అయితే అదే పేరుతో మరి యిద్దరు బైబిలులో మనకు కనబడు దురు. వారిలో మొదటివాడు యేసు యొక్క పెంపుడు తండ్రియైన యోసేపు. రెండవవాడు ప్రభువు యొక్క శరీరమును పాతిపెట్టుటకు తన సమాధిని అనుగ్ర హించినవాడు.

## యేసును పెంచిన తండ్రియైన యోసేపు

మొదటిగా యేసును పెంచిన తండ్రి యైన యోసేపును గమనించుదాం. ఇత నిని గూర్చి బైబిలులో ఒకటి రెండు సార్లు మాత్రమే చెప్పబడినది. మత్తయి 1:16-21లో యేసు యొక్క జనన విధానమును గూర్చి మనం చదువగలము. అక్కడ మరియ యోసేపుకు ప్రధానము చేయబడి నట్లు చెప్పబడినది. యోసేపు మరియ లకు వివాహము జరుగకముందు ప్రధా నము చేయబడిన తరువాత గడిచిన సమ యమిది. ప్రధానము చేయబడిన తరు వాత కాబోయే వధువు తన తలిదండ్రుల యింటిలోనే యుండును గాని సమాజపు

దృష్టిలో (పురుషుడు, స్త్రీ) వివాహితులు గానే పరిగణింపబడేవారు (ద్వితీ 22: 23-24). ఈ నిశ్చితార్థ క్రియను లయ పరచవలెనన్న విడాకుల పత్రమును విధిగా తీసికొనవలెను.

ఇది ఇట్లున్న సమయములోనే పరిశుద్ధాత్మ వలన మరియ గర్భవతియాయెను. అయితే ఆమె ఎవరి వలన గర్భవతియాయెనో ఎరుగక యోసేపు ఆమెను విడనాడనుద్దేశించెను. గాని అతడామెను అవమాన పరచనొల్లకుండెను. ప్రధానము చేయబడిన స్త్రీ వేరొకనితో శయనించిన యెడల రాళ్లతో ఆమె చావగొట్టబడవలెను (ద్వితీ 22:23-24). గనుక ధర్మశాస్త్ర ప్రకారము యోసేపు ఆమెను విడనాడ నుద్దేశించెను (ద్వితీ 24:1). గాని ఒక స్వప్నము ద్వారా దేవుడు మరియను విడనాడరాదని యోసేపుకు తెలియజేయగా అతడామెను భార్యగా స్వీకరించెను.

మత్తయి 2:13-15; 2:19-23లో యోసేపును గూర్చి రెండవ మారు, మూడవ మారు ప్రస్తావించుట జరిగినది. ఈ రెండు సందర్భములలోను దేవుడు యోసేపుతో స్వప్నమందు మాటలాడెను. మొదటి సందర్భములో తన కుటుంబముతో యోసేపు ఐగుప్తుకు తరలిపోవలెనని చెప్పబడెను. రెండవ సందర్భములో అతడు స్వదేశమునకు తిరిగి వెళ్లుట క్షేమమేయని చెప్పబడెను.

మరియొక ప్రాముఖ్య సందర్భము లూకా 2:4-7లో మనకు కనబడును. ఇక్కడ యోసేపు మరియలు ప్రజాసంఖ్యలో వ్రాయబడు నిమిత్తము బేత్లెహేముకు పయనించుట చూడగలము. వారు బేత్లెహేములో యుండగా యేసు జన్మించెను. బాలుడైన రక్షకుని గొల్లలు దర్శించుటకు వచ్చినప్పుడు 10వ వచనములో యోసేపు అక్కడ వున్నట్లు చూడగలము. లూకా 2:22-39లో శిశువుగా యున్న యేసును దేవాలయమునకు తీసికొని వెళ్లుటకు వారు పడిన సిద్ధపాటును గూర్చి చూడ గలము (లేవీ 12:1-8). మరల యేసు 12వ సంవత్సరమునకు వచ్చినప్పుడు యోసేపు మరియలు పస్కాలో పాల్గొనుటకు యేసును వెంటబెట్టుకొని యెరూష లేముకు వెళ్లుట గమనించ గలము. అటు తరువాత యోసేపు యొక్క పేరు మూడు మారులు మాత్రమే బైబిలులో చెప్పబడెను (లూకా 3:23; యోహాను 1:45; 6:42). ఈ మూడు చోట్ల యోసేపు కుమారుడైన యేసు అని చెప్పబడెను.

పాపులను రక్షించుటకు దేవుడు తన కుమారుని ద్వారా చేసిన సంకల్పములో అంత ప్రాముఖ్య పాత్ర వహించిన యోసేపును గూర్చి బైబిలులో పెద్దగా చెప్పబడలేదు. నేడు యేసు తల్లి యైన మరియను అనేకులు జ్ఞాపకముంచుకొందురు. దేవునిచే ఎంపిక చేయబడినది గనుక ఆమె ఎంత నీతిమంతురాలో యనే దానికి ప్రాధాన్యత ఇయ్యబడుచున్నది. అయితే యోసేపును గూర్చి మాత్రం బహు అరు

దుగా చెప్పబడియున్నది. యేసుకు తల్లిగా యుండుట మరియకు ఎంత ఘనతో ఆయనకు తండ్రిగా యుండుట యోసేపుకు కూడా అంతే ఘనత.

యేసు యొక్క భూసంబంధ తండ్రిగా పిలువబడుటకు ఈ మనుష్యుడు ఎంచు కొనబడెను. మంచి మాదిరి ద్వారా యోసేపు తన పిల్లలకు నేర్పించినట్లు బైబిలును బట్టి తెలిసికొనగలము. యేసుకు ఎనిమిదవ దినమున సున్నతి జరుగు నట్లు యోసేపు జాగ్రత్తలు తీసికొన్నాడు. ధర్మశాస్త్ర నియమము లన్నియు పాటించుటలో అతడు తన భార్యను కూడ ప్రోత్స హించాడు. అట్లు చేయుట వలన అతడు తన గృహమునకు ఆత్మీయ నాయకుడయ్యాడు. మరల ఏటేటా పస్కా పండుగ నాచరించుటకు యెరూషలేముకు వెళ్ళు టలో అతడు వెనుకాడలేదు. యోసేపు వలె మనమును దేవుని ఆజ్ఞలను పాటించుటకు శ్రద్ధ కలిగియుండాలి. యోసేపు వలె ప్రతి భర్త కూడా తన గృహానికి ఆత్మీయ నాయకు నిగా యుండాలి.

మరల యోసేపు వలె మనము దేవుని ఆజ్ఞలకు విధేయత చూపించుటకాసక్తి కలిగియుండాలి. దేవుడు యోసేపుకు ముమ్మారు స్వప్నము ద్వారా దర్శనమి చ్చెను. ప్రతిసారి యోసేపు దేవుని ఆజ్ఞకు వెంటనే లోబడెను. యోసేపు నీతిమంతు డని కూడా చెప్పబడెను (మత్తయి 1:19). అతడు నీతిమంతుడై యుండి అందరితో న్యాయముగా ప్రవర్తించేవాడు. అందువల ననే మరియ విషయములో కూడ న్యాయ ముగా ప్రవర్తించాడు. ఆమెను అవమా నమునకప్పగించలేదు. క్రైస్తవుల వలె మనము నీతి యధార్థతలు గలవారముగా పేరొందాలి. యోసేపు వలె యితరులను క్షమించుటకు వారి యెడల దయ చూపిం చుటను నేర్చుకొనాలి.

## అరిమతయి యోసేపు

యేసును పెంచిన తండ్రియైన యోసే పును గూర్చి దేవుని గ్రంథములో పెక్కుగా ఎట్లు వ్రాయబడలేదో అరిమతయి యోసే పును గూర్చి కూడ అంతే. అతని గూర్చి మనం ఎరిగినది బహు స్వల్పమే. యేసు సిలువ మీద మరణించిన తరువాత ఆయన శరీరమును పాతిపెట్టుటకు ఒకడు ముందుకు వచ్చెను. అరిమతయి అనే ఊరివాడైన యోసేపు అను ఈ మను ష్యుని గూర్చి బైబిలులో నాలుగు చోట్ల మాత్రమే కనబడును (మత్తయి 27:57-60; మార్కు 15:43-46; లూకా 23:50-53; యోహాను 19:38-42). ఈ ప్రతి ఒక్క లేఖనము మన ప్రభువు యొక్క సమాధిని గూర్చి చెప్పబడినది. అరిమ తయి వాడైన యోసేపు ధనవంతుడు. మన ప్రభువు పాతిపెట్టబడిన సమాధి అతనిదే. అది క్రొత్తది (యోహాను 19:41; మత్తయి 27:60). అతడు క్రొత్త నారబట్టను కొని ప్రభువు శరీరమును దానితో చుట్టి బండలో తొలిపించిన సమాధిలో ఆయనను పాతిపెట్టెను

(మార్కు 15:46). యోసేపు తన ధనమును, ఆస్థిని, సమయాన్ని కూడ క్రీస్తు కొరకు త్యాగము చేసాడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఆ సమాధి నుండి తిరిగి లేచునని ఎరుగక ముందే యోసేపు ఈ క్రియలను చేసాడు. క్రీస్తే మన రక్ష కుడని ఎరిగిన తరువాత యోసేపువలె మనము కూడ క్రీస్తు కొరకు త్యాగం చేయాలి.

అరిమతయి యోసేపు సమాజ మందిరపు సభ్యుడై యుండెను. అది యూదుల పాలనా వ్యవస్థ. ఈ సమాజ మందిరమే యేసును చంపగోరెను. ఆయనే క్రీస్తని చెప్పుకొనుచున్నందున ఆయనకు తీర్పు తీర్చినవారు కూడ ఈ సమాజ మందిరపు వారే. యోసేపు వారిలో ఒక సభ్యుడే అయినను క్రీస్తును చంపుటకు వారు చేసిన నిర్ణయమునకు అతడు వ్యతిరేకించాడని లూకా 23:51 వలన మనకు తెలియును. "అతడు దేవుని రాజ్యము కొరకు కనిపెట్టుచున్నవాడు", అతడు సజ్జనుడును, నీతిమంతుడునని చెప్పబడి యున్నది.

రాబోవు మెస్సీయను గూర్చిన పాత నిబంధన ప్రవచనములను యోసేపు విశ్వసించాడు. సమాజ మందిరమువారు యేసును గూర్చి తీసికొన్న నిర్ణయముతో తాను ఏకీభవించుట లేదని వారికతడు తెలియజేసాడు. యూదుల భయము వలన అతడు రహస్యముగా యున్న యేసు శిష్యుడని యోహాను 19:38లో చెప్పబడినను, యేసును పాతిపెట్టుటకు అతడు ముందుకు వచ్చి పిలాతు వద్ద సెలవడిగెను. దాని పర్యవసానమును అతడు లెక్కచేయలేదు. సత్క్రియను చేయుటకు మనం ఎన్నడు వెనుకాడరాదు.

ఈ యిద్దరు యోసేపులు మనకు క్రీస్తునందలి జీవితమును గూర్చి ఎంతో బోధించుచున్నారు. మరియ భర్తయైన యోసేపును, అరిమతయివాడైన యోసేపును కూడా నీతిమంతులని చెప్పబడినది (మత్తయి 1:19; లూకా 23:50). వారు తమ్మును తాము త్యాగము చేసికొనిరి. యేసును పెంచిన తండ్రియైన యోసేపు, వివాహమునకు ముందే గర్భవతియైన స్త్రీని పెండ్లాడి గొప్ప అవమానమును సహించెను. తనది కాని బిడ్డ కొరకు అతడు సమయాన్ని, ధనాన్ని, గౌరవమును వెచ్చించాడు.

– రెబెక్కా రష్మోర్



# "ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కనును"

# ("Behold a Virgin Shall Conceive......")

*- Phil Sanders*

యెషయా 7:14లో చెప్పబడిన ఈ లేఖనము అర్థము చేసికొనుటకుగాను మనము అది చెప్పబడిన సందర్భమును గ్రహించవలెను. ఇశ్రాయేలు దేశ రాజైన పెకహును, సిరియా రాజైన రెజీనును యుద్ధము చేయవలెనని యెరూషలేము మీదికి వచ్చిరిగాని అది వారి వలన కాక పోయెను. అది దావీదు వంశస్థులకు (యూదావారికి) తెలుపబడగా వారి హృదయములు కదిలెను (యెషయా 7:1-2).

అప్పుడు యెహోవా యూదా రాజైన ఆహాజునకు యెషయా ద్వారా ఈ వర్తమానము పంపెను : "అయితే ప్రభువగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. ఆ మాట నిలువదు, జరుగదు. దమస్కు సిరియాకు రాజధాని. దమస్కునకు రెజీను రాజు; అరువది అయిదు సంవత్సరములు కాక మునుపు ఎఫ్రాయీము జనము కాకుండ నాశనమగును; షోమ్రోను ఎఫ్రాయీముకు రాజధాని; షోమ్రోనుకు రెమాల్యా కుమారుడు రాజు; మీరు నమ్మకుండిన యెడల స్థిరపడకుందురు" (యెషయా 7:3-9).

యూదా రాజైన ఆహాజును నమ్మించుటకుగాను "నీ దేవుడైన యెహోవా వలన సూచన నడుగుము. అది పాతాళమంత లోతైనను సరే, ఊర్ధ్వ (పరలోక) మంత ఎత్తైనను సరే" అని యెషయా చెప్పగా అతడు నేనడుగను, యెహోవాను శోధింపను అని చెప్పెను (యెషయా 7:11).

అప్పుడు యెషయా ఇట్లు పలికెను : "దావీదు వంశస్థులారా వినుడి; మనుష్యులను విసికించుట చాలదనుకొని నా దేవుని కూడా విసికింతురా? కాబట్టి ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కనక్య గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును" (యెషయా 7:14).

మిగతా ప్రవచనముల వలె ఈ ప్రవచనము కూడ దేవుని వాక్యము యొక్క విశిష్టతను తెలియజేయుచున్నది. బైబిలులోని ప్రతి మాటయు దేవుని పరిశుద్ధాత్మావేశము వలన లిఖించబడినది. అందువలన అది నమ్మతగినది. బైబిలు గ్రంథ మొక్కటే కొన్ని వందల సంవత్సరముల ముందే చెప్పబడిన ప్రవచనములు, వాటి నెరవేర్పును. అక్షరాల మనకు తెలియజేయుచున్నది. అది దేవుని గ్రంథము.

## ఆ సూచన

రాజైన అహాజుకు ప్రభువే ఒక సూచననిచ్చెను. కన్యక గర్భవతియై యొక కుమారుని కనును. అతనికి ఇమ్మానుయేలని పేరు పెట్టబడుననునదియే సూచన. ఈ సూచన వలన దావీదు వంశము నాశనము కాదనే నిర్ధారణ రాజుకు ఇయ్యబడెను.

కన్యక ఒక శిశువుకు జననమిచ్చుట అసాధారణమైనది; ప్రకృతి విరుద్ధమైనది. యౌవన స్త్రీ జననమిచ్చుట ప్రకృతి సిద్ధమైనది. అది రోజూ మామూలుగా జరుగుచున్న సంఘటనే. దానిని ఎవడు అద్భుతమని చెప్పడు. గాని ఎన్నడు పురుషుని ఎరుగని స్త్రీ జన్మనిస్తే అదొక ఆశ్చర్యకరమైన అద్భుతము.

## కన్యక

యెషయా 7:14లో వాడబడిన కన్యక అనే పదము హెబ్రీ భాషలో "అల్మా" (Almah) అను పదము నుండి వచ్చినది. అల్మా అను ఈ పదము పాత నిబంధనలో హెబ్రీ భాషలో 7 సార్లు వాడబడినది (ఆదికా 24:43; నిర్గమ 2:8; కీర్తన 68:25; సామె 30:19; పరమగీత 1:3; 6:8; యెషయా 7:14). కన్యయను మాటకు హెబ్రీ భాషలో బెతూల (Betulah) అను వేరొక పదము కూడ యున్నది. ఆ మాట యౌవన స్త్రీయని, కుమారి యని తర్జుమా చేయబడినది. అయితే "అల్మా" (Almah) అను పదమునకైతే ఆమె కన్యయైన యువతి యను భావము వచ్చును. వివాహితయైన యువతిని లేఖనములలో ఎక్కడ "అల్మా" (కన్య) యని సంబోధించిన సందర్భములు లేవు.

అందువలన కన్యక గర్భవతియై కుమారుని కనునని యెషయా ప్రవచించినప్పుడు అతని భార్యను గూర్చిగాని, అహాజు రాజు యొక్క భార్యను గూర్చిగాని పలికెననుటకు ఆస్కారము లేదు. అల్మా (కన్య) యను పదము కన్యయైన యువతిని గూర్చియే ఎల్లప్పుడు వాడబడెను.

యాకోబు కుమార్తె యైన దీనా హామోరు కుమారుడైన షెకెము వలన చెరుపబడినపుడు ఆమెను గూర్చి చిన్నది (Narah, Yaldah) అని చెప్పబడెను గాని ఆమె అల్మా (కన్య) యని చెప్పబడలేదు (ఆదికా 34:4,12). అల్మాయను పదము కన్యయైన పవిత్రమైన యువతి. గనుక యెషయా జరుగబోవు ఒక అద్భుతాన్ని గూర్చి ప్రవచించాడు. కన్యక కాని యే స్త్రీనైనను అల్మాయను పదము ఎన్నడు వాడబడలేదు. కొందరు కన్యకయను పదమును తొలగించి యౌవన స్త్రీయను పదమును వాడుదురు. అట్టివారు దేవుని ప్రవచనములో యున్న శక్తిని గుర్తించనివారు. అయితే యౌవన స్త్రీ కుమారుని కనుట ఒక సూచక క్రియ కానే కాదు. అది ప్రకృతిలో సహజసిద్ధముగా జరుగుచున్న ప్రక్రియయే. మరియ కన్యయై యుండుట వలన అది ఒక గొప్ప మహా అద్భుతము. కన్యయైన మరియ గర్భవతియై కుమా

రుని కనుట ఒక గొప్ప సూచక క్రియ యని లేఖనములు మనకు తెలియజేయు చున్నవి. గ్రీకు భాషలో కూడ ఆల్మాయను (కన్య) పదముకు పార్థినోస్ (Parthinos) అను పదము వాడబడినది. మత్తయి సువార్తలో పార్థినోస్ అను పదమును గ్రీకు భాషలో వాడుట ద్వారా మత్తయి కూడ యెషయా యొక్క ప్రవచనమును వాగ్దాన ముగా ధృవీకరించుచున్నాడు. మరియు కన్యక అద్భుతరీతిగా గర్భము ధరించి కుమారుని కనును అను ప్రవచనము యదార్థమని నిరూపించాడు.

మరియ పురుషునిగా యోసేపును లైంగికముగా ఎరుగనిది గనుక తానెట్లు గర్భవతినై కుమారుని కందును? అనే సంశయాన్ని వ్యక్తపరచినది. అందుకు దూత "పరిశుద్ధాత్మ నీ మీదికి వచ్చును. సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును గనుక పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడునని" చెప్పెను (లూకా 1:34-35).

ఇందులో భౌతికమైనది యేమీ లేదు. పుట్టబోవు శిశువు పరిశుద్ధుడు, దేవుని కుమారుడు! అందువలన కన్యకు జన్మించుట ఒక గొప్ప అద్భుతము. మనుష్యునిగా ఉద్భవించిన యేసు అందుకే దేవుని కుమారుడాయెను. యేసులో రెండు వ్యక్తిత్వములు మానవత్వము, దేవత్వము పరిపూర్ణమాయెను. నిత్యతత్వముగల దేవుడు మానవ తత్వము గల వానిగా మరియ గర్భమందు ఉద్భవించెను! ఆయన పరిపూర్ణ మానవుడు, పరిపూర్ణ దేవుడు! (కొలస్స 2:9).

మరియ యోసేపుకు ప్రధానము చేయబడిన కన్యయే గాని యోసేపు యేసు యొక్క తండ్రి కాడు. దీనిని మత్తయి మనకు ఇట్లు వివరించుచున్నాడు : "ఆమె భర్తయైన యోసేపు నీతిమంతుడై యుండి ఆమెను అవమానపరచనొల్లక రహస్యముగా ఆమెను విడనాడ ఉద్దేశించెను, అతడు ఈ సంగతులను గూర్చి ఆలోచించుకొనుచుండగా, ఇదిగో ప్రభువు దూత స్వప్న మందు అతనికి ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యోసేపూ, నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము, ఆమె గర్భము ధరించినది పరిశుద్ధాత్మ వలన కలిగినది" యని అతనికి నిర్ధారణ యిచ్చెను (మత్తయి 1:19-20). మరియ గర్భములో యున్న శిశువుకు యోసేపు తండ్రియైతే అతడామెను విడనాడుటకు ఎన్నడు తలంచనే తలంచడు.

## ఇమ్మానుయేలు

"గనుక ప్రభువు తానే యొక సూచన మీకు చూపును. ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును" (యెషయా 7:14). ఇమ్మానుయేలనగా దేవుడు మనకు తోడైయున్నాడని అర్థము. ఇమ్మా నుయేలను పదము యెషయా 8:8లో కూడా మనకు కనబడును. దేవుని ఆశీ ర్వాదములు మనతోయుండునని యెషయా మరల

వక్కాణించాడు. "మీరు ఆలోచన చేసికొనినను అది వ్యర్థమగును, మాట పలికినను అది నిలువదు, దేవుడు మాతోయున్నాడు" (యెషయా 8:10).

యెషయా 7:1 నుండి 9:17 వరకు యున్న సందర్భములో మనము 7:14ను చదువవలెను. యెషయాకు కలిగిన కుమారుడగు షెయార్యాషూబు విషయంలో గాక మెస్సీయ యొక్క జననములో 7:14 నెరవేరినది. వాగ్దానము చేయబడిన ఆ కుమారుని యెషయా ఇట్లు వివరించాడు: "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్య భారముండును. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును" (యెషయా 9:6-7).

ప్రభువైన యేసుక్రీస్తు ఒక్కడు మాత్రమే బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రియను ప్రవచనమును నెరవేర్చినవాడు. యేసు ఒక్కడు మాత్రమే ఆది నుండి వాక్యమైన దేవుడైయుండి, మనలను సృజించిన సృష్టికర్త. ఆయన మన మధ్య మానవునిగా నివసించి ప్రవచనమును నెరవేర్చినవాడు (యోహాను 1:1-4, 14). దావీదు కుమారుడైన యేసు క్రీస్తు మాత్రమే నిత్య రాజ్యమును కలిగియుండి ప్రవచనమును నెరవేర్చినవాడు (లూకా 1:33; అపొ.కా. 2:30-36).

## కన్యక జననమిచ్చు ప్రాముఖ్యత

యేసు నిజముగా కన్యకు జన్మించినను వాస్తవము మన విశ్వాసమును రెండు విధములుగా బలపరచును. మొదటిగా, అది లేఖనముల యదార్థతను ఘోషించుచున్నది. యెషయా యొక్క ప్రవచన నెరవేర్పుగా యేసు కన్యకు జన్మించెనని క్రొత్త నిబంధన బోధించుచున్నది. దీనిని కాదంటే లేఖనముల యదార్థతను ప్రశ్నించుటేయగును. రెండవదిగా కన్యకు జన్మించుట చేత యేసుక్రీస్తు దేవుడని ప్రకటించుచున్నది. యేసుక్రీస్తు కన్యకు జన్మించియుండకపోతే, ఆయన సాధారణ సంతానోత్పత్తి మూలముగా కలిగినవాడగును. గనుక ఆయన సాధారణ మానవుడగును. గాని యేసు జన్మించే వరకు మరియకు పురుషునితో ఎవ్విధమైన సంపర్కము లేనేలేదని మత్తయి, లూకా విపులముగా మనకు తెలియజేయుచున్నారు (మత్తయి 1:18; లూకా 1:34).

## కన్యకు జన్మించకపోతే

యేసు కన్యకు జన్మించియుండకపోతే ఆయన శరీరము ధరించిన దేవుడు కాదు (యోహాను 1:1, 14). ఆయన శరీరము ధరించిన దేవుడు కాకపోతే ఆయన పాపములను విమోచించు రక్షకుడు కానేరడు (మత్తయి 1:21; యోహాను 1:29). ఆయన పాపుల రక్షకుడు కాకపోతే మన

మింకా పాపములలోనే యున్నాము, మరియు నిరీక్షణ లేనివారమైయున్నాము. కడపటి ఆదాము అయిన యేసు క్రీస్తు (I కొరింథీ 15:45) మానవుడు కాజాల వలసియున్నది (హెబ్రీ 2:14). యేసు క్రీస్తు కన్యకు జన్మించుటలో దేవుడు పాపము బలి నిమిత్తము ఒక శరీరమును అయనకు సిద్ధపరచారు (కీర్తన 40:6; హెబ్రీ 10:5–10).

యేసు అబ్రాహాము, యాకోబు, యూదా, దావీదు వంశములో నుండి ఉద్భవించిన వాడనుటకు, అట్టి ప్రవచ నములను నెరవేర్చుటకు యేసు భౌతి కంగా కన్యయైన మరియకు జన్మించుట అత్యవసరము. మత్తయి 1:16ను గమ నించుము : "యాకోబు మరియ భర్తయైన యోసేపును కనెను; ఆమె యందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను". యాకోబు యోసేపును కనెను అని లేఖనము చెప్పు టయే గాక యోసేపు మరియ భర్త అని కూడ చెప్పుచు ఆమె యందు (అతని యందు కాదు గాని) క్రీస్తు అనబడిన యేసు పుట్టెనని అది చెప్పుచున్నది.

యోసేపు నందు కాక మరియ యందు యేసు పుట్టెననుట పౌలు చెప్పినట్లు "అయన స్త్రీ యందు పుట్టెనను" మాటను సమర్థించుచున్నది (గలతీ 4:4). మరియు ఆదికాండము 3:15లో చెప్పబడిన స్త్రీ సంతానము సర్పము యొక్క తల చితుకగొట్టుననుప్రవచన మును ఎత్తి చూపించుచున్నది. ప్రభువైన యేసుక్రీస్తు అయన మరణ, పునరుత్థా నముల వలన మరణము యొక్క బలము గల వానిని జయించెను (హెబ్రీ 2:14; I యోహాను 3:8).

బైబిలు విశ్వాసి యెవడును క్రీస్తు కన్యకు జన్మించెనని శంకించడు. అయన కన్యకు జన్మించుట ఈ లోకములో ఎన్నడు జరుగని సంఘటన. ఇమ్మాను యేలు అనగా దేవుడు మనతో యున్నా డను మాటలు యేసులో అక్షరాల నెరవే రినవి. యేసు ఉన్నప్పుడు దేవుడు మనతో నిజముగాయున్నాడని మత్తయి ఉద్ఘాటిం చాడు. అయన మానవావతారియైన దేవుడని నిర్ధారించాడు. దేవుడై యుండి, దేవుని స్వరూపము కలిగినవాడైయుండి అయన మానవ స్వరూపునిగా జన్మించెను (ఫిలిప్పీ 2:5–8). అయన సాధారణ మానవుని వలె జన్మించి యుంటే అట్టి పద ప్రయో గము అనవుసరము. క్రీస్తు కేవలము మానవ మాత్రుడు కాదు. అయన మాన వుడయ్యారు, ఆకార మందు మానవునిగా అవతరించారు. దేవుడు!


ప్రవచనములలో గాని, వాస్తవముగా గాని పాత క్రొత్త నిబంధనలు యేసుక్రీస్తు అద్భుతరీతిగా కన్యకు జన్మించెనని నిర్ధా రించుచున్నవి. యేసులో నిజముగా దేవుడు మనకు తోడైయున్నారు. మనతో యున్నారు!

– ఫిల్ సేండర్స్

# మేకలతో వెళ్లవద్దు


## (Don't go with the Goats)

*- Perry N. Hall*



కడవరి తీర్పును మన ప్రభువైన యేసు క్రీస్తు చాల విపులముగా మనకు చిత్రీకరించారు. మత్తయి 25:31-46 ఆ తీర్పు యొక్క వర్ణన మనకు లభిస్తుంది. ఆ కడవరి తీర్పులో ప్రతి మానవుడు నిత్య జీవనమునకు గాని లేదా నిత్య నరకమునకు గాని పోవునట్లు తీర్పు తీర్చబడును. ఆ గొప్ప దినమందు అందరికి తీర్పు తీర్చువాడు ప్రభువైన యేసుక్రీస్తు. "ఎందుకనగా తాను నియమించిన మనుష్యుని చేత భూలోకమునకు తీర్పు తీర్చబోయెడి యొక దినమును (ఆయన) నిర్ణయించి యున్నాడు. మృతులలో నుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసి యున్నాడు" (అపొ. కా. 17:31).

క్రీస్తు తన మహిమతో మనుష్యులందరికి తీర్పు తీర్చుటకు వచ్చునప్పుడు ఆయన తన పరిశుద్ధ దూతలందరితో కూడ వచ్చును. మరియు ఆయన తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడైయుండును. ప్రస్తుతము తన తండ్రియైన దేవుని యొక్క కుడిపార్శ్వమున సింహాసనాసీనుడై ఆయన యున్నారు. అది కృపా



సింహాసనము. అక్కడకు మనము ధైర్యముతో సమీపించగలము. అది పరిపాలించు సింహాసనము. అది తన తండ్రియైన దావీదు సింహాసనము. అక్కడ నుండి ఆయన సర్వాధికారముతో పాలించుచున్నారు.

ఆఖరి దినమందు ఆయన ఆసీనుడైయుండునది మహిమ గల ఆయన సింహాసనము. అక్కడ మానవజాతిలో విధేయత చూపించినవారిని, విధేయత చూపించని వారిని ఆయన వేరుచేయును. ఇప్పుడు వారు ఆయా జనాంగములలో దేశములలో, కుటుంబములలో కలసి జీవించు చున్నారు. గొల్లవాడు గొర్రెల నుండి మేకలను వేరు చేయునట్లు ఆ దినమందు ఆయన వారిని వేరు చేయును. గొర్రెలను తన కుడివైపునకు, మేకలను తన ఎడమ వైపునకు నిలువబెట్టును. అయితే ఆయన ఎడమ వైపున నుండు అవిధేయులు నిత్య శిక్షకు పోవుదురని ఆయన చెప్పెను.

గనుక ప్రియులారా, మేకలతో నిత్యము మనము శిక్షలో పడియుండకుండా ఉండాలంటే ఇప్పుడు మనము వారితో పోకూడదు. నేను మంచి గొర్రెలకాపరినని యేసు తన్ను గూర్చి చెప్పుకొన్నారు (యోహాను 10:11). మరియు గొర్రెల కొరకు ఆయన తన ప్రాణము పెట్టును. మరియు ఆయన గొర్రెలు ఆయన స్వరము వినునని ఆయన వారికి నిత్య జీవన మొసగుదునని చెప్పారు.

గొర్రెలు నమ్రత కలిగి, లోబడియుండు సాధు జంతువులు. అవి గొర్రెల కాపరి వెంబడి వెళ్లును.


మేకలు తిరగబడునవి, క్రమశిక్షణ లేనివి. గొర్రెలకాపరి చిత్తానికి వ్యతిరేకముగా ప్రవర్తించునవి. ఈ లోక సంబంధమైన మేకలు అవిధేయులు, ఉదాసీనులు, దేవుని చింతనలేనివారు, వారి ఆత్మలను గూర్చి జాగ్రత్తగల వారు కారు. ఇతరులను గూర్చి చింతించువారు కారు. నిత్యశిక్షకు పాత్రులు. నీవు మేకలతో వెళ్లవద్దు.

– పెర్రీ హాల్

# దాని ఖరీదెంత?

# (What does it Cost?)

*- Clarence Deloach*




"సులభము చేయబడిన క్రైస్తవ్యము" (Christianity Made Easy) అనే పుస్తకం యేమైనా ఉన్నదా? యని ఒకతను పుస్త కాల షాపులో అడిగాడు. అయ్యా అట్టిదేమీ లేదు, వుంటే అన్నిటి కంటే అదే ఎక్కువ అమ్ముడైపోతాదని ఆ దుకాణ యజమాని జవాబిచ్చాడు.

త్యాగము, బలియాగమును గూర్చి దేవుడు పాత నిబంధన ప్రజలకు నేర్పించారు. హేబెలు తన అర్పణను తెచ్చినప్పుడు దేవుడు దానిని అంగీకరించారు. ఏలయనగా అతడు విశ్వాసముతో దాని నర్పించాడు (హెబ్రీ 11:4). "హేబెలు తన తొలిచూలున పుట్టినవాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను" అని మోషే హేబెలు యొక్క త్యాగమును గూర్చి వివరించాడు (ఆది.కా. 4:4). అది విశ్వాసముతో కూడిన క్రియ. తనకున్న శ్రేష్టమైన వాటిని దేవుని కర్పించాడు!

తన కుమారుడైన ఇస్సాకును అర్పించుటలో అబ్రాహాము తన శ్రేష్టమైన అర్పణను అర్పించుటకు సిద్ధపడ్డాడు (ఆదికా 22). అబ్రాహాము యొక్క సంపూర్ణ సమర్పణను దేవుడెరిగియుండెను.

త్యాగపూరితమైన ఆత్మను గూర్చి దావీదు బాగుగా ఎరిగియుండెను. అనాలోచితముగా అతడు ఇశ్రాయేలీయులను లెక్కించినపుడు దేవుడతని శిక్షించారు. మరణకరమైన ఘోరమైన తెగులు ప్రజల మీదికి పంపబడెను. అరౌనా తన కళ్లమును, దహన బలికి ఎడ్లును, నూర్చు కర్రలను, కట్టెలను రాజుకు ఉచితముగా



ఇచ్చుటకు సిద్ధపడెను. ఉచితబలి!? అది స్వవిర్ధుము. త్యాగము లేని బలి ఉచితం ఏలాగవుతాది? అందుకు దావీదు "అట్లు కాదు, నేను నీ సొత్తును ఊరక తీసికొని యెహోవాకు దహనబలులను అర్పించను, న్యాయమైన క్రయధనమిచ్చి దాని తీసికొం దునని అరౌనాతో చెప్పెను" (I దినవృ 21:24). గనుక అతనికి దావీదు ఆరు వందల తులముల బంగారమునిచ్చెను.

మిగిలినపోయిన సంగతులను మనం దేవునికిచ్చుచున్నామా? మిక్కిలిన ముక్కల నిత్తుమా? పేరు మట్టుకే యిచ్చుచు న్నామా? త్యాగపూరిత స్వభావము క్రొత్త నిబంధనలో కూడ యున్నది. దేవుడు తన శ్రేష్టమైన ఏకైక కుమారుని మనకర్పిం చెను (యోహాను 3:16). యేసు అత్యంత విలువైన దానిని తన ప్రాణము మన కొరకు అర్పించెను (ఎఫెసీ 5:23-25). తన శిష్యులు తమ్మును తాము ఉపేక్షిం చుకొని తన సిలువ నెత్తికొనవలెనని యేసు బోధించెను (మత్తయి 16:24).

రోమాలో యున్న క్రైస్తవులు "పరిశు ద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా తమ శరీరములను సమర్పిం చుకొనవలెనని" పౌలు వారిని హెచ్చరిం చెను (రోమా 12:1-2). అన్నీ ఉచిత ముగా సులభముగా పొందే నేటి ప్రపంచ ములో త్యాగపూరిత స్వభావము శూన్యం. అయితే అది పరిచర్య చేయు క్రీస్తు యొక్క స్వభావముగానే నేటికిని యున్నది. దీనిని గూర్చి ఆలోచించుము.

– క్లేరెన్స్ డిలోచ్

# విచిత్రమైన సిలువను వీక్షించునప్పుడు

## (When I Survey the Wondrous Cross)

*- Jimmy Young*



క్రీస్తు యొక్క సిలువను గూర్చి బైబిలులో పలుమారులు మనం చదివి యున్నాము. దానిని గూర్చి అసంఖ్యాకమైన వ్యాసములు లిఖించబడ్డాయి. సిలువ వేయబడిన యేసును ప్రకటించుటయే క్రొత్త నిబంధన ముఖ్యాంశము (అపో.కా. 2:22-36; I కొరింధీ 1:17-25). యేసుక్రీస్తు సిలువ వేయబడు దృశ్యమును మన మనస్సులో ఒకసారి చిత్రీకరించు కొంటే మనం ఏమి

వీక్షిస్తాము?

**మొదటగా దేవుని అత్యున్నత ప్రేమ యొక్క శక్తిని సిలువలో చూచెదము:** మానవుని యెడల దేవుని గొప్ప ప్రేమ అత్యున్నతముగా సిలువపై చిత్రీకరించ బడినది (యోహాను 3:16,17; లూకా 11:56; 19:10; హెబ్రీ 2:9). ఎవడును నశింపవలెనని దేవుని అభీష్టము కాదు (2 పేతురు 3:9). ఆయన దాని నుండి తప్పించుకొనే మార్గమును సిలువ ద్వారా కలుగజేసారు. దేవుడు నిన్నెంతగా ప్రేమించుచున్నారో తెలిసికోవాలంటే క్రీస్తు సిలువను ఒకమారు వీక్షించి చూడుము.

**రెండవదిగా పాపము యొక్క ఘోర వాస్తవమును సిలువలో మనము చూతుము :** మానవుల పాపములే క్రీస్తును సిలువ కెక్కించెను (2 కొరింథీ 5:21; రోమా 4:25; I పేతురు 2:24; హెబ్రీ 9:28). పాపమే లేని యెడల సిలువ యొక్క అవుసరత ఉండకపోవును. అయితే పాపము వలన క్రీస్తు కల్వరిలో ఘోర శ్రమలను బాధను అనుభవించెను. క్రీస్తు సిలువలో పాపము యొక్క వాస్తవమును మనము వీక్షించగలము.

**ఘోర సిలువను వీక్షించినప్పుడు యేసు పాపముకు విరుగుడు అయెనని మనము గమనించగలము:** యేసు పాపరహితుడు, ఆయన మన పాపములను ఆయన భరించెను. మానవుడు తన్ను తాను పాపముల నుండి రక్షించుకొనలేడు. అతడు దేవుని సహాయము లేకపోతే నిత్య నాశనమునకు బద్ధుడయ్యాడు. ఆ గొప్ప అవుసరతను క్రీస్తు నెరవేర్చారు (హెబ్రీ 4:15; 7:26; I పేతురు 2:1,2). క్రీస్తు రక్తము వలన మనకు విమోచనము కలిగెను (మత్తయి 26:28). దేవునితో సమాధానము లభించెను (రోమా 5:10). దేవుని ఆజ్ఞలకు లోబడుట ద్వారా క్రీస్తు రక్తము వలన క్రొత్త నిబంధనలో చేయబడిన వాగ్ధానము లను మనము పొందగలగుచున్నాము (ఎఫెసీ 1:3; గలతీ 3:26,27).

ప్రభువునకు లోబడుటలో మనము ఆయన వాక్యమును విందుము (రోమా 10:7; యోహాను 5:24). యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుదుము (యోహాను 8:24; మార్కు 16:16). పాపముల విషయమై మారు మనస్సు పొందుదుము (లూకా 13:3; అపో.కా. 2:38; 17:30–31). యేసు దేవుని కమారుడని నోటితో ఒప్పుకొందుము (మత్తయి 10:32; రోమా 10:10; అపో.కా. 8:37). మరియు పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుదుము (అపో.కా. 2:38; 22:16).

మనము సిలువను వీక్షించినప్పుడు అది దేవుని అత్యున్నత ప్రేమను, పాపము యొక్క ఘోర వాస్తవమును క్రీస్తులో దాని విరుగుడును చూడగలము.

**– జిమ్మీ యంగ్**

# పొలములను చూడుడి

## (Look on the Fields)

*- Dayton Kesee*

"నశించిన దానిని వెదకి రక్షించుటయే" క్రీస్తు యొక్క అవతార ముఖ్య ఉద్దేశ్యము (లూకా 19:10). యిది సమర్పణతో కూడిన కృషియై యున్నది. వెదకుట అనే పదము గ్రీకు భాషలో Zeteo అని యున్నది. Zeteo అనగా కనుగొనుటకు ప్రయత్నించుట, ఆలోచించుటకు, ధ్యానించుటకు, అడిగి తెలిసికొనుటకు, గమ్యమేర్పరచుకొనుటకు చేయు ప్రయత్నము అని చెప్పవచ్చును.

నీవు ఈ మధ్య ఏదైనా నశించిన ఆత్మను గూర్చి ఆలోచించావా? ధ్యానించావా? అడిగి తెలిసికొన్నావా? క్రీస్తు యొక్క అడుగుజాడలలో నడువాలని మనం నిశ్చయించుకొంటే (I పేతురు 2:21) మనం అట్టి క్రియాజనకమైన తలంపులను, యోచనలను, ధ్యానించ నవసరం లేదా? క్రీస్తు నిజంగా తన కర్తవ్యమును సంపూర్తిగా నెరవేర్చలేదా?

ఆయన దానిని నెరవేర్చారనడానికి మంచి ఉదాహరణ యోహాను 4లో మనకు కనబడ్తాది. అది ఒక అన్య వాతావరణంలో, అనగా సమరయుల మధ్య జరిగినది. మరియు ఆయన అపొస్తలులు రొట్టెలను గూర్చియు, భోజనమును గూర్చియు ఆలోచించుకొను సమయంలో జరిగినది (యోహాను 4:8,31,33). వారు ఆత్మలను రక్షించుట కంటే సాంస్కృతిక కర్తవ్యమును గూర్చి చింతన కలిగియుండిరి (యోహాను 4:27). ఆత్మలను రక్షించే సమయం, స్థలం, ప్రజలు అది కాదని వారు తలంచిరి.

"ఇదిగో మీ కన్నులెత్తి పొలములను చూడుడి, అవి ఇప్పుడే తెల్లబారి కోతకు వచ్చియున్నవని" చెప్పి వారిని ఆయన సూక్ష్మంగా గద్దించారు (యోహాను 4:35). యోహాను సువార్త 4వ అధ్యాయ సందర్భ మును బట్టి ఆయన దేనిని గూర్చి మాట్లా డుచున్నారో దానిని బాగుగా ఎరిగినవాడై యున్నట్లు అర్థమగుచున్నది. సమరయుల మధ్య, వారి కళ్ళ యెదుటే, తన భర్త కాని మనుష్యునితో జీవించుచున్న స్త్రీతో మాట్లాడుచున్న సందర్భములో, ఆయన మాటలు విని అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి (యోహాను 4:17-42) ఆయన శిష్యులు ఆహారము విషయమై ఆలోచన కలిగియుండగా ఆయన తన కర్తవ్యమును నెరవేర్చుటలో ఆసక్తి కలిగి యుండెను.


ఆత్మల విషయమై నీవు కన్నులెత్తి చూచుచున్నావా? కోతకు వచ్చియున్న పొలమును గూర్చి నీవెరిగియున్నావా?

– డేటన్ కిస్సీ

# నీవు మారు మనస్సు పొందినట్లు నీకెట్లు తెలియును?

# (How can we know we have Repented?)

**- *O.P. Baird***



ప్రతివాడు మారు మనస్సు పొందవలెనని దేవుడు కోరుచున్నారు. ఏలయనగా మనుష్యులందరు పాపము చేసినవారే (రోమా 3:23). వారు మారు మనస్సు పొందని యెడల అందరు నశింతురు. 2 పేతురు 3:9లో దీనిని దేవుని వాక్యము మనకు తెలియజేయుచున్నది. "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదుగాని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు".

పాపమును గూర్చి విచారించుట మారు మనస్సు కాదు గాని సరియైన దుఃఖము మారు మనస్సు పొందుటకు నడిపించును : "దైవ చిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సు కలుగజేయును; ఈ మారు మనస్సు దుఃఖము పుట్టించదు; అయితే లోకసంబంధమైన దుఃఖము మరణమును కలుగ

జేయును" (2 కొరింథీ 7:10). తాను చేసిన పాప పర్యవసానము వలన ఒకడు తన పాపమును గూర్చి దుఃఖచిత్తుడైతే అది ఈ లోక సంబంధమైనది, అయితే అతని దుఃఖము దైవచిత్తానుసారమైనదైతే అతడు పాపమును ద్వేషించి దేవుని ప్రేమించును.

ప్రవర్తనలో మార్పు మారు మనస్సు కాదు గాని మారు మనస్సు ప్రవర్తనలో మార్పు తెచ్చును. యేసు ఇట్లు చెప్పారు: "మీకేమి తోచుచున్నది? ఒక మనుష్యునికి ఇద్దరు కుమారులుండిరి. అతడు మొదటి వాని యొద్దకు వచ్చి కుమారుడా, నేడు పోయి ద్రాక్షతోటలో పని చేయుమని చెప్పగా వాడు పోను అని యుత్తరమిచ్చెను గాని పిమ్మట మనస్సు మార్చుకొని పోయెను. అతడు రెండవవాని యొద్దకు వచ్చి ఆ ప్రకారమే చెప్పగావాడు, అయ్యా పోదుననెను గాని పోలేదు. ఈ యిద్దరిలో ఎవడు తండ్రి యిష్ట ప్రకారము చేసిన వాడని'' ఆయన అడిగెను (మత్తయి 21:28-29).

గనుక మారు మనస్సు దైవచిత్తానుసారమైన దుఃఖమును బట్టి కలుగు హృదయ మార్పు అయ్యున్నది. హృదయము ప్రవర్తన ను నడిపించును. గనుక హృదయ మార్పు వలన ప్రవర్తనలో మార్పు కలుగును.

**మారు మనస్సు యొక్క నిదర్శనములు**

మారు మనస్సు యొక్క లేఖనార్థమైన భావము నెరిగినవారమై మనము దేవుని యెడల మారుమనస్సు పొందామో లేదో పరీక్షించుకొనవచ్చును.

మనము మారు మనస్సు పొందితే పాపమును, అన్ని రకాల పాపమును ద్వేషిస్తాము. అది దేవుని దృష్టికి అసహ్యమైనది గనుక మనము పాపమును ద్వేషిస్తాము.

మనము మారు మనస్సు పొందితే నీతిని ప్రేమిస్తాము. ఏలయనగా నీతి దేవునికి ప్రీతికరమైనది. దేవుడు ప్రేమించు దానిని మనము ప్రేమిస్తాము.

మనము మారు మనస్సు పొందినప్పుడు దాని వలన దేవుని చిత్తమును ఉల్లంఘించినవారమని గ్రహించి తక్షణమే దుఃఖిస్తాము.

మనము మారు మనస్సు పొందితే దేవుని కయిష్టమైనదేదయినను చేయుటకు నిరాకరించెదము.

మనము మారు మనస్సు పొందిన యెడల నీతి కొరకు ఆకలిదప్పులు గలవారమై యుందుము (మత్తయి 5:6). దేవుని సత్యమును ప్రేమించుదుము. దేవుని వాక్యమే సత్యము (యోహాను 17:17). "నీ వాక్యమే సత్యము" అని యేసు ప్రభువు చెప్పారు. మనము సత్యమును కనుగొను ఒకే ఒక్క స్థావరము అదే. అదే దేవుని వాక్యము. ఆయన సత్యము కొరకు బైబిలు గ్రంథమును అన్వేషించు, చదివి ధ్యానించు. దాని ప్రకారము జీవించు.

– ఓ.పి. బైర్డ్

# పాపము యొక్క మూడు వాస్తవములు
## (The Three Facts of Sin)
### (కీర్తన 103:3-4)

*Frank L. Cox*



సరిహద్దును దాటుట పాపము. అది తిన్నని మార్గములో కాక వంకరటింకరగా పయనించునది. దేవుడు నియమించిన ఉన్నత లక్ష్యమును సాధించకపోవుట పాపము. అది పతనమైపోవుట. దిగువ సంగతులను గమనించుము.

### 1. దాని యొక్క శక్తి

అది ఆశ చూపించును, ఉవ్విళ్లూరించును, ఉద్రేకించును. శోధింపబడని మానవుడెవడు లేరు (మత్తయి 4:1-11; రోమా 7:21). దానికి ఎంత లోబడుదుమో దానినెదిరించుట అంత కష్టమగును. దానినెంత ఎదురింతుమో అంత దూరముగా అది పారిపోవును (యాకోబు 4:7-8).

అది మోసగించును (హెబ్రీ 3:13; I తిమో 2:14). అది విలాసాన్నే చూపించును గాని విషాదాన్ని దాచిపెట్టును. బాధను, అవమానమును కనబడనీయదు అది గొప్ప వాగ్దానములు చేయును. గాని మానవుడెరిగిన దాని కంటే ఎంతో తక్కువ యిచ్చును.

అది బానిసగా చేయును. ఉన్నత భావములను అణచివేయును. మానవులను బందీలుగా నడిపించును (గలతీ 4:3; రోమా 6:16). అది చిత్తానికి పక్షవాతము కల్పించును, అనురాగాన్ని కల్మషము చేయును, విజ్ఞతను గ్రుడ్డిదిగా చేయును. మనుష్యులు దానికి లోబడే కొలదీ, వారిపై దాని పట్టు బిగించును.

### దాని యొక్క మరక

రాపిడి లేకుండా యేదీ పని చేయదు. ప్రతి గాయము దాని మరకను విడిచిపెట్టును. రోగము దాని చెరగని ముద్రను శరీరమందు విదుల్చును. అగ్ని, తుఫాను, వరద యివన్నీ భూమిపై తమ గురుతుల నుంచును. ఒకని జీవితంలో యున్న పాపము కూడ దాని మరకలను వానిపై మిగుల్చును.

అతని పేరు ప్రఖ్యాతులు : పాప జీవి

తము వలన ఒకని మంచి పేరు చెడును. దానిని తిరిగి సంపాదించుట కష్టమగును.

**అతని శరీరము** : కామాంధుడు విజ్ఞత లేని తన జీవితం యొక్క పర్యవసానమును తన శరీరమందు అనుభవించును. దుష్ప్రవర్తన వలన అనేక రోగములు సంభవించును.

**ఒకని ఆత్మ** : పాపము మనస్సాక్షిని ముతకచేయును. తదుపరి వాత వేయును (I తిమో 4:2). దుష్క్రియను జరిగించి పవిత్ర తలంపులు కలిగియుండుట అసాధ్యము.

**దాని అపరాధము**

పాపము వలన అపరాధ భావము కలుగును. పరలోకంలో అది పాపి యొక్క అకౌంటుగా రికార్డు చేయబడును. పాపము చేయునప్పుడు ప్రభువు దానిని మనకు విరుద్ధముగా రికార్డు చేయును. మానవులందరు దేవుని యెదుట అపరాధులని దిగువ సంగతులను బట్టి గమనించగలము.

1. పరలోక సాక్ష్యము : (రోమా 3:23; I యోహాను 1:10).

2. మానవుని అంతరాత్మ : మానవులం దరు తాము విలువ లేనివారమని తలం తురు. దుఃఖము నుండి పాపమును వేరు చేయుట అసాధ్యము.

3. మానవుని పిరికితనము : పాపము మానవులందరినీ పిరికిపందలుగా చేయును (ఆదికా 3:8).

4. దేవుని కుమారుని మరణము : (I కొరింథీ 15:3-4).

పాపము యొక్క మూడు వాస్తవములు విషాద వాస్తవములను తెలియజేయుచున్నవి (రోమా 7:24). గాని దేవుడు తన మహోచితమైన కృప చొప్పున మనకు రక్షకుని అనుగ్రహించారు (మత్తయి 1:21). పాపము యొక్క ముప్పిధ వాస్తవముల లోనుండి ఆయన మనకు ముప్పిధ రక్షణననుగ్రహించుచున్నారు. దాని యొక్క శక్తి నుండి ఆయన మన ప్రాణ మును శరీరమును విడిపించును. దాని మరక నుండి ఆయన తప్పించును. "ఆయన మన రోగములన్నిటిని కుదుర్చును" మనలను క్షమించి దాని అపరాధము నుండి కాపాడును.

విధేయత ఆయన పెట్టిన షరతు (రోమా 6:17-18). హృదయపూర్వకముగా ఆయన యిచ్చిన ఉపదేశ క్రమమునకు లోబడుట వలన మనము పాపము యొక్క శక్తి నుండి, దాని డాగు నుండి మరియు దాని అపరాధము నుండి విడిపింపబడుదుము. యేసు ఒక గొప్ప వైద్యుడు. ఆయన యిచ్చు ఔషధము సేవించకుండా ఏ రోగీ బాగుపడలేదు!!

– ఫ్రేంక్ కాక్స్

# అసూయ - ఒక భయంకర పాపము

## (Envy is a Deadly Sin)

*- Ronnie Lowe*

ఎవరికైనా అదృష్టము కలిసివస్తే నీవు సంతోషించెదవా? ఉద్యోగములో నీ కంటే ముందుగా ఎవరికైనా ప్రమోషన్ వస్తే నీవు సంతోషించెదవా? నీవు చేసిన దానికి నీకు మెప్పు రాకపోయినను యితరులు చేసిన దానికి వారికి మెప్పు వస్తే నీవు సంతోషించెదవా? యిట్టి పరిస్థితుల్లో చాలా సార్లు మనం సంతోషముగా యుండము. దానికంతటికి కారణము అసూయ. ఇతరులకు కలిగిన మేలులు ఆస్థి మొదలైనవాటిని గూర్చిన అసంతృప్తి, దుస్వభావములే అసూయయని నిఘంటువు పరంగా మనం చెప్పుకోవచ్చును. తాను కోరేది మరొకడు కలిగియున్నప్పుడు కలిగే నిరసనభావం అసూయ.

అసూయ సర్వసామాన్యమైన ఒక సమస్య. అది భౌగోళిక సరిహద్దులనేమీ ఎరుగదు. అది యౌవనులలోను, వృద్ధులలోను, ధనవంతులలోను, దరిద్రులలోను, ఉపదేశకునిలోను, విద్యార్థిలోను కనబడును. అసూయ నుండి విడుదల పొందిన వాడెవడు మనకు కనబడకపోయినను, ఈ పాపాన్ని కనుగొనడం అంత సులభమయిన పని కాదు. ఎందుకంటే, ఒక నేరస్థుడు తన రూపురేఖలను కప్పిపుచ్చులాగున అసూయ అనేక నామకరణములను ధరిస్తాది. అనేకమైన యితర పాపములలోను మన సంతోషాన్ని నాశనం చేయుటకు సాతానుడు వినియోగించే అతి ప్రమాదకరమైన పనిముట్టు అది.

### అసూయకు కారణములు

ఈ లోకములో మొట్టమొదటి నరహత్యకు కారణము అసూయయే. ఏలయనగా అసూయను బట్టియే కయీను తన తమ్ముడైన హేబెలును హత్య చేసెను (ఆది 4: 1-8). అసూయ వలన యోసేపు సహోదరులు అతనిని బానిసగా అమ్మివేసిరి (ఆది 37). దేవుడు మోషే అహరోనులకిచ్చిన ప్రముఖ స్థానములను గూర్చి కోరహు దాతాను అబీరాములు అసూయ చెంది తిరుగుబాటు చేసిరి. దేవుడు ఆ ముగ్గురినీ వారి అనుచరులగు రెండు వందల యాభై మందినీ నాశనము చేసెను (సంఖ్యా 16). ఈ ప్రపంచ చరిత్రయంతటిలోను అతి ఘోరమైన పాపకృత్యమును, దేవుని కుమారుడైన యేసుక్రీస్తును సిలువ వేయించుటలో యున్న పాపములలో అసూయ ఒకటి. పిలాతు యేసును విడుదల చేయ గోరెను. "ఏలయనగా వారు అసూయ చేత ఆయనను అప్పగించిరని అతడు

ఎరిగియుండెను" (మత్తయి 27:18).

## అసూయ ఒక కొరుకుడు పుండు

అసూయ మన జీవితమును నెమ్మదిగా కొరికివేయునట్టి రోగము వంటిది. అది మితిమీరిపోయేందుకు అనేకసార్లు అది కనబడకయుండును. "సాత్వికమైన మనస్సు శరీరమునకు జీవము. మత్సరము ఎముకలకు కుళ్ళు" (సామెతలు 14:30). "అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనిన వారైతే అతిశయపడవద్దు. సత్యమునకు విరోధముగా అబద్ధ మాడవద్దు. ఈ జ్ఞానము పై నుండి దిగివచ్చునది కాక భూసంబంధమైనదియు దయ్యముల జ్ఞానము వంటిదియునై యున్నది. ఏలయనగా మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచ కార్యమును ఉండును" (యాకోబు 3:14-16).

మత్సరముతో బాటు మిళితమైయున్న మరికొన్ని ఇతర పాపములను గమనించుము. కొంతమంది అన్యజనులు సమస్తమైన దుర్నీతి చేతను, దుష్టత్వము చేతను, లోభము చేతను, ఈర్ష్య చేతను నిండుకొని మత్సరము నరహత్య కలహము కపట వైరమను వాటితో నిండినవారై యుండిరని పౌలు చెప్పెను (రోమా 1:29). అందువలన "అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసములైనను, పోకిరి చేష్టలైనను లేకయు కలహమైనను మత్సరమైనను లేకయు పగటి యందు నడుచుకొన్నట్లు మర్యాదగా నడుచుకొందము" అని పౌలు మరల చెప్పుచున్నాడు (రోమా 13:13).

యితరులకు అదృష్టము లభించినప్పుడు మనమెట్లు ప్రవర్తించాలి? యితరులు దీవించబడినప్పుడు క్రైస్తవుడు నిజముగా ఉల్లసించు స్వభావము కలిగి యుండాలి. అనేకసార్లు యితరుల సాధక బాధకములను వినుటకు వారి ఆపదలలో సహాయపడుటకు మనము సులభముగా సంసిద్ధులగుదుము. గాని వారి సంతోషములో నిజంగా పాలు పొందుటకు, వారిని ప్రోత్సాహించుటకు మనకు చాలా కష్టతరముగా యుండును.

మన తోటివారిని గూర్చి యదార్ధమైన ప్రేమ సుహృద్భావములతో మనము నిండియుండాలి. నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమించుట యనునది పాత నిబంధనలో రెండవ ప్రాముఖ్యమైన ఆజ్ఞయని యేసు చెప్పెను (మత్తయి 22: 37-40). ప్రేమ మత్సర పడదు అని పౌలు వ్రాసెను (I కొరింథీ 13:4). యితరులకు మేలు కలుగగా మనము సంతోషించాలి. వారు దీవించబడుచున్నందున కృతజ్ఞత చెల్లించాలి. మనమట్లు చేసిన యెడల మనము సంతోషముగా యుండుటయే గాక మనము దేవుని సంతోష పెట్టిన వారమగుదుము.

– రానీ లోవే

# యేసుక్రీస్తు స్థాపించిన సంఘము

# (The Church that Jesus Built)

*- Charles E. Burch*



యేసు క్రీస్తు స్థాపించిన సంఘము ప్రవచనాంశము. ప్రవక్తయైన యెషయా ఇట్లు చెప్పాడు : "అంత్యదినములలో పర్వతముల పైన యెహోవా మందిర పర్వతము పర్వత శిఖరమున స్థిరపరచబడి కొండల కంటె ఎత్తుగా ఎత్తబడును. ప్రవాహము వచ్చినట్లు సమస్త అన్యజనులు దానిలోనికి వచ్చెదరు. ఆ కాలమున సీయోనులో నుండి ధర్మశాస్త్రము, యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలువెళ్లును. జనులు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వతమునకు మనము వెళ్ళుదము రండి. ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును, మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు'' (యెషయా 2: 2-3). ఈ ప్రవచనము నుండి మన మనేక సంగతులు నేర్చుకొనవచ్చును.

మొదటిగా అది అంత్యదినములలో జరుగును. అపో.కా. రెండవ అధ్యాయములో జరిగిన, జరుగుచున్న సంఘటనలు అంత్యదినములని అపో. పేతురు చెప్పాడు. అక్కడ సంఘము స్థాపించబడెను.

రెండవదిగా యెషయా, యెహోవా మందిరమును గూర్చి చెప్పాడు. I తిమోతి 3:15 నుండి యెహోవా దేవుని మందిరమే క్రీస్తు సంఘమని మనము గ్రహించగలము.

మూడవదిగా అది యెరుషలే ములో ఆరంభమగును. అపో.కా. 2లో క్రీస్తు

సంఘము యెరూషలేములో ఆరంభ మైనట్లు మనము నేర్చుకొనగలము. గనుక యెషయా నిజానికి క్రీస్తు సంఘమును గూర్చి ప్రవచించినట్లు గ్రహించగలము.

### వాగ్దానము

మన ప్రభువు సిలువ వేయబడక ముందు ఒక వాగ్దానము చేసారు. ఆయన సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు అని పేతురు ఒప్పుకొనిన తరువాత (మత్తయి 16:16), యేసు "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువనేరవ ని" ఆయన చెప్పెను (మత్తయి 16:18). మన ప్రభువు తన సంఘమును స్థాపింతు నని ఇక్కడ వాగ్దానము చేసారు. "నేను నా సంఘమును కట్టుదును" అని చెప్పిన ఆయన మాటలను గమనించుము. నా సంఘము అని ఆయన చెప్పినప్పుడు అది ఆయన సంఘమని మనం ఎరుగుదుము. దానిని యేసు తన స్వరక్తమిచ్చి సంపాదిం చినట్లు అపొ. పౌలు చెప్పాడు (అపొ.కా. 20:28). గనుక ప్రభువు సంఘము ఆయనకే గాని మరెవనికిని చెందదని మనమెరుగుదుము.

మరల "నా సంఘము మును కట్టుదునని" యేసు చెప్పిన మాట లను గమనించుము. నా సంఘములను కట్టుదును అని ఆయన చెప్పలేదు. ఈ లోకములో ఆయన అనేక సంఘములను గాక ఒకే ఒక్క సంఘముండ వలెనని వుద్దేశించారు. అందువలననే విశ్వాసు లందరు ఏకమైయుండవలెనని ఆయన ప్రార్థించారు. "తండ్రీ నా యందు నీవును నీయందు నేనును ఉన్న లాగున వారును మన యందు ఏకమైయుండవలె నని వారి కొరకు మాత్రము నేను ప్రార్థిం చుట లేదు; వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచువారందరును ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించు చున్నాను" (యోహాను 17: 20-21).

### మత శాఖలు కల్పితములు

క్రీస్తు సమాధి నుండి తిరిగి లేచిన తరువాత "ఇహమందును, పరమందును సమస్తాధికారము నాకియ్యబడియున్నది" యని చెప్పారు (మత్తయి 28:18). క్రీస్తు కు సమస్తాధికారము ఇయ్యబడియుంటే, వేరే ఇంకొక సంఘమును స్థాపించుటకు ఎవరికీ ఏ అధికారము లేదు.

నేడున్న వేలకొలది మానవ కల్పిత సంఘములు దేవుని సంకల్పమునకు భిన్నముగా యున్నవి. అందరు ఏకమై యుండాలని ఆయన సంకల్పిస్తే, మానవ కల్పిత సంస్థలు అందరినీ విడదీయుచు న్నవి. కాలాంతమందు యేసు తన రాజ్య మైన సంఘమును తండ్రికి అప్పగించును. "అటు తరువాత ఆయన సమస్తమైన ఆధి పత్యమును, సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవు నికి రాజ్యము అప్పగించును. అప్పుడు అంతము వచ్చును" (I కొరింథీ 15:24). ఆయన తండ్రికి అప్పగించే సంఘములో నీవుందువా?

– చార్ల్స్ బర్క్

# మహిమ గల సంఘము

## (The Glorious Church)


*- Clarence Deloach Jr.*



సంఘము అంత ప్రాముఖ్యము కాదను రోజులలో, దేవుని దృష్టిలో దాని విలువను గమనించినప్పుడు మనం సంతోషిస్తాము. సంఘము యొక్క స్థానము, దాని ప్రయోజనమును ఎఫెసీ పత్రిక మనకు వివరించుచున్నది. దానిలో ఆరు ప్రాముఖ్య వాస్తవములను గమనించుము :

**క్రీస్తు దాని శిరస్సైయున్నారు** (ఎఫెసీ 1: 22-23) : అధికారము విషయమై యున్న గందరగోళమును యిది శాశ్వతముగా పరిష్కరించును. సంఘమునకు ప్రాణము ఆయనే. యేమి చేసినా సంఘము ఆయన మహిమ కొరకే చేయాలి (ఎఫెసీ 2: 13- 16). సంఘానికి రక్షణకు యేమి సంబంధము లేదని కొందరు వాదింతురు. గాని ఆయనే మనలను సంఘముతో చేర్చునని బైబిలు బోధించుచున్నది (అపొ.కా. 2:47).

**అది దేవుని నిత్య సంకల్పము**



**ప్రకారము న్నది** (ఎఫెసీ 3:9–12) : దేవుని సంకల్ప ములో అది అకస్మాత్తుగా తగిలింపబడ లేదు. అది ఆయన నిత్య సంకల్పమును నెరవేర్చినది. పాత నిబంధనలో చేయబడి న వాగ్దానములు, దృశ్యములు, ప్రవచన ములన్నియు దానిని గూర్చి చెప్పబడినవి.

**అది ముఖ్యాతి ముఖ్యముగా ఒక్కటేయున్నది** : సంఘము చీలికలై డినానేషన్లుగా యుండాలనేది ఆయన సంకల్పము ఎన్నడుకాదు. "ఒకే ఒక్క శరీరమున్నది" యని పౌలు వక్కాణించాడు (ఎఫెసీ 4:4). గుంపుతత్వము పాపము. విభజనలు లేక చీలికలు తప్పు. తన శిష్యులందరు ఏకమై యుండాలని యేసు చేసిన ప్రార్థనకు అది వ్యతిరేకము (యోహాను 17:21–22).

**అది పవిత్రమైన క్రీస్తు వధువు వలె పరిశుద్ధమైనది** : ప్రేమతో నడుచుకొన వలెను, వెలుగులో నడుచుకొనవలెనని దానికి చెప్పబడినది (ఎఫెసీ 5:2,8). నిష్ఫలమైన అంధకార క్రియలతో మనకు సహవా సము యేమీ లేదు (ఎఫెసీ 5:11). సంఘము ప్రత్యేకముగా యుండుటకు "పిలువబడినవారు".

**దేవుని సైన్యము వలె అది పోరాట పటిమ కలిగియుండును** (ఎఫెసీ 6: 10–18) : మనమొక పోరాటములో యున్నాము. గనుక సంఘము నిర్లిప్తముగా యుండరాదు. దేవుడు మనకు ఎదుర్కొనుటకు, ఎదిరించుటకు అవుసరమైన ఆయుధము లననుగ్రహించి యున్నారు (ఎఫెసీ 6:11) మన శత్రువును మనం తెలిసికొనాలి!

ఎఫెసీ పత్రిక ఎంత గొప్పదో! దేవుని చిత్తములో సంఘము యొక్క స్థానమునది హెచ్చించును. ఈ ప్రాముఖ్య సూత్రము లను మనందరము ఎరిగివారమై యుండాలి!

– క్లేరెన్స్ డి లోచ్

# హింసింపబడిన సంఘము

# (The Persecuted Church)

*- Garry C. Hampton*



స్ముర్నలో యున్న సంఘమునకు ప్రభువు వ్రాసిన లేఖ తమ విశ్వాస పరీక్షను ఎదుర్కొనుచున్నవారికి ఆదరణ కరమైన మాటలతో నిండియున్నది. ఎఫెసునకు 40 మైళ్లు ఆగ్నేయముగా స్ముర్న యున్నది. అలెగ్జాండరు చక్రవర్తి వలన మొదట్లో అది నిర్మించబడెను. అక్కడ వుండే పెద్ద గ్రంథాలయము అలెగ్జాండ్రియాకు తరలించబడెను. ఒలింపిక్ క్రీడలకు అది కేంద్రమైయుండెను. క్రీ॥పూ॥ 23 నాటికి ఆ పట్టణము తిబెరియ చక్రవర్తికి ఒక ఆలయము నిర్మించి, చక్రవర్తి పూజకు ఆసియాలో నాంది పలికెను. డొమెషియన్ చక్రవర్తి కాలములో యిది మరింత ప్రబలియుండెను. ఆ పట్టణములో అసంఖ్యాకమైన యూదులు కాపురముండేవారు. అక్కడున్న క్రీస్తు సంఘము ఘోరమైన హింసలను, మరణశిక్షలను ఎదుర్కొనుచుండెను. అయితే యేసు నిత్యుడని, సమాధిని జయించినవాడని గ్రహించి స్ముర్నలో యున్న సంఘము ఆదరణ పొందెను (ప్రక 2:8-10).

శ్రమల నెదుర్కొనువారు ఏకాకులమని తలంచుట సులభమే. మరియు వారిని గూర్చి ఎవరు చింతించుట లేదనే భావము కూడ కలుగును. అయితే ప్రతి వ్యక్తి ఎదుర్కొనిన, ఎదుర్కొనుచున్న, ఎదుర్కొనబోవుచున్న హింసలను, బాధలను యేసు ఎరుగును. ఆ శ్రమలను భరించు

టకు ఆయన సహాయమును వాగ్దానము చేసెను (హెబ్రీ 2:17-19; 4:15-16; I కొరింథీ 10:13). ప్రభువు వారి యొక్క దారిద్ర్యమును కూడ ఎరిగియుండెను. నిజానికి ఆయనే అట్టి పరిస్థితులను ఎదుర్కొనెను (మత్తయి 8:20). ఇహ సంబంధమైన ధనమును కూర్చుకొనుటకు క్రైస్తవులు కేంద్రీకరించరాదు (మత్తయి 6:19-20). స్ముర్నలో యున్న సంఘము భౌతికంగా కడుపేదదే గాని ఆత్మీయంగా చాల ధనిక సంఘము. తాము యూదులమని చెప్పుకొనుచు యూదులు కాక సాతాను సమాజపు వారి వలన స్ముర్నలో యున్న సంఘము ఎదుర్కొనుచున్న దూషణను ప్రభువు ఎరుగును (ప్రక 2:9). అక్కడ యూదుల సమాజ మందిరమొకటి యుండెనుగాని అది సాతాను సమాజ మందిరమని ప్రభువు చెప్పెను. క్రైస్తవ యుగములో హృదయమందు అంతరంగిక సున్నతి పొందినవారే ప్రభువు యొక్క నిజమైన ఇశ్రాయేలీయులు (ప్రక 2:9; రోమా 2:28-29; ఫిలిప్పీ 3:3).

ఇంకా ఘోరమైన శ్రమలు వారికి కలుగబోవుచున్నను వారు వాటిని సహింతురు. వారి శ్రమలు ఒకానొక దినమందు అంతమగునని స్ముర్నలో యున్న సంఘమునకు ఆదరణ ఇయ్యబడెను (2 తిమో 3:12; ఫిలిప్పీ 1:29). సంఘము యొక్క అసలైన శత్రువు అపవాదియైన సాతాను. అపవాది యనగా నిందలు మోపువాడు (యోహాను 8:44; I పేతురు 5:8; లూకా 22:31). క్రైస్తవులు పాపము చేయునట్లు వాడు శక్తి కొలది ప్రయత్నించును, వారిని చెరసాలలో వేయించును, దేశము నుండి బహిష్కరింపజేయును లేదా చంపించును. క్రైస్తవులు వీటిని గూర్చి యేమీ భయపడ నక్కరలేదు. వారు విశ్వాసములో నమ్మకముగా యున్న యెడల తమ విశ్వాసము వలన మరణము సంభవించినను, నిత్య జీవ కిరీటము తమదగును (ప్రక 2:10; లూకా 12:4-5; యాకోబు 1:12; 2 తిమో 4:6-8; I పేతురు 5:4; I కొరింథీ 9:25).

స్ముర్న ఒలింపిక్ క్రీడలకు కేంద్రమని గుర్తుంచుకొనుము. అందువలన నిత్య జీవము ఒక విజయ కిరీటముగా వర్ణించబడినది. ఈ లేఖలోని సంగతులను సహోదరులు గైకొనాలి. అట్లయితే రెండవ మరణము వారిని యేమీ చేయదు (ప్రక 2:10-11; 20:14; రోమా 6:23). విజయం సాధించువారికి అట్టి విరుగుడు వాగ్దానము చేయబడినది.


నేడు మనమెవరు ఎదుర్కొనని హింసలను స్ముర్నలోని క్రీస్తు సంఘము ఎదుర్కొన్నది. వారెన్ని శ్రమలనొందినా, నమ్మకముగా యుండిరి. మరణ పర్యంతము నమ్మకముగా యుంటే నిత్యజీవ కిరీటము వారికి వాగ్దానము చేయబడినది. ఆనాటి క్రైస్తవులను చూచి నేటి క్రైస్తవులు విశ్వాసములో నమ్మకముగా యుంటే, విజయ చిహ్నమైన జీవ కిరీటము లభించును.

– గేరీ హేంప్టన్

# పేరు లేని సంఘము

## (A Nameless Church)

*- Hugo McCord*



చాలా సంఘాలకు ప్రత్యేక పేర్లు న్నాయి. కాని క్రొత్త నిబంధన సంఘమున కొక నామము లేదు. డినామినేషన్లకు ప్రేత్యక పేర్లున్నాయి. డినామినేట్ అనగా ఒక దానికి పేరు పెట్టుటయని అర్థము. క్రొత్త నిబంధన సంఘము దేవుని మంది రము, దేవుని కుటుంబము, క్రీస్తు శరీ రము, క్రీస్తు రాజ్యము అని పిలువబడి నది (గలతీ 6:10; ఎఫెసీ 1:22-23; కొలస్స 1:13; హెబ్రీ 3:5-6; I తిమో 3:15). గాని దానికొక నామవాచకము లేదు.

క్రొత్త నిబంధన సంఘములోని వ్యక్తి గత సభ్యులకొక నామవాచకమున్నది. శిష్యులు అనునది వారి నామము కాదు గాని వారు శిష్యులే (అపొ.కా. 9:1). వారు సహోదరులు, సహోదరీలు అయి నను అది వారి పేరు కాదు (అపొ.కా. 9:30). వారు పరిశుద్ధులే అయినను పరిశుద్ధులు అనునది వారి నామము కాదు (అపొ.కా. 9:32). దైవికంగా వారికి అనుగ్రహించబడిన నామము క్రైస్తవులు అను నామము (అపొ.కా. 11:26; I పేతురు 4:16).

అయితే సంఘమును క్రైస్తవ సంఘ మనునప్పుడు దానినొక డినామినేషన్‌గా చేయుదుము. క్రైస్తవులే సంఘమయినను అది క్రైస్తవ సంఘము (Christian Church) కాదు. క్రీస్తు స్థాపించిన అత్యంత ఉన్నతమైన సంఘము ఒక డినామినేషన్ కాదు.

క్రొత్త నిబంధన సంఘమును క్రీస్తు సంఘము అని పిలుచుట సరియైనదే. అది దేవుని సంఘము (రోమా 16:16; I కొరింథీ 1:2). అయితే ఈ రెంటిలో యేదీ ఒక నామవాచకము కాదు. క్రీస్తు సంఘమనగా అది క్రీస్తుకు చెందినట్టిది. దానిని ఆయన స్వరక్తమిచ్చి సంపాదిం చారు (అపొ.కా. 20:28). అది ఆయ నదే. మరెవరిదీ కాదు.

- హ్యూగో మెకార్డ్

# అభివృద్ధి చెందుతున్న సంఘ లక్షణములు
## (Marks of a Growing Church)

*- Ian McPherson*

క్రీస్తు సంఘము ఆరంభమైన పెంతె కొస్తునాడు మూడువేల మంది బాప్తిస్మము పొందుట మనము చూడగలము. వారు సంఘముతో చేర్చబడిరి. నాటి నుండి గొప్ప అభివృద్ధి జరుగుట మనము గమనించ గలము. రెండు అధ్యాయముల తరు వాత 5 వేల మంది సంఘముతో చేర్చ బడుట మనము గమనించగలము (అపొ. కా. 4:4). దీని తరువాత నాలుగు సంద ర్భములలో యెరూషలేములోని సంఘము వృద్ధియగుట మనము గమనించగలము (అపొ.కా. 6:17; 7:17; 9:31). యెరూ షలేములోని ఆదిమ క్రీస్తు సంఘము ఎట్లు అభివృద్ధి జెందినదో అదే సూత్రములు నేటికిని వర్తించును (అపొ.కా. 2:42- 47).

**ఎడతెగక యుండిరి :** "వారు అపొస్తలుల బోధయందును, సహవాసమునందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). క్రైస్తవులు దేవుని వాక్య జ్ఞానము నందు అభివృద్ధి జెందునట్లు వారు తరుచు కూడుకొనుచుండిరి. ఈ రీతిగా వారి ఒండొరుల సహవాసము బలపడెను. సంఘము కూడుకొనునప్పు డెల్లా సభ్యులందరు హాజరయ్యేవారు.

క్రికెట్ మేచ్‌కు ఆటగాళ్లు మాత్రమే హాజరైతే ఆ ఆట యొక్క పరిస్థితి, క్రికెట్ క్లబ్ యొక్క పరిస్థితి దీనముగాయుం డును. అదే రీతిగా సంఘ సభ్యులు కూట ములకు ఆరాధనకు హాజరు కాకపోతే సంఘము అభివృద్ధి జెందుట కష్టము.

**భయము కలిగియుండిరి :** "అప్పుడు ప్రతి వానికి భయము కలిగెను. మరియు అనేక మహత్కార్యములును సూచక క్రియలును అపొస్తలుల ద్వారా జరిగెను" (అపొ.కా. 2:43). ప్రతి సభ్యుడు దైవ భయము కలిగియుండకపోతే సంఘము అభివృద్ధి కాజాలదు. "పగ తీర్చుట నా పని, నేనే ప్రతిఫలమిత్తుననియు మరియు ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చును అనియు చెప్పిన దానిని ఎరుగుదుము గదా. జీవము గల దేవుని చేతిలో పడుట భయంకరము" (హెబ్రీ 10:30-31). ఈ లోకస్థులకే తీర్పు తీర్చబడునని మనం తరుచు అనుకొంటాము గాని ఈ వచనం అయితే ప్రభువు తన ప్రజలకు తీర్పు తీర్చునని చెప్పుచున్నది. ప్రభువు యొక్క ఉగ్రతను బట్టి పౌలు బలమైన సువార్త చేయగలిగెను. "కావున మేము ప్రభువు

విషయమైన భయము నెరిగి..." అని 2 కొరింధీ 5:11లో అతడు చెప్పుచున్నాడు. దేవుని గూర్చిన సరియైన భయము కలిగి యున్నప్పుడు సంఘములు అభివృద్ధి జెందును.

**ఆదుకొను చుండిరి :** "విశ్వసించిన వారం దరు ఏకముగా కూడి తమకు కలిగిన దంతయు సమిష్టిగా ఉంచుకొనిరి. ఇది యుగాక వారు తమ చర స్థిరాస్తులను అమ్మి అందరికిని వారి వారి అక్కరకొలది పంచిపెట్టిరి" (అపొ.కా. 2:44-45). సంఘము ఒక సంస్థ కంటే గొప్పది. అది ఒక కుటుంబము! ఆదిమ యెరూషలేము సంఘము ఒకరినొకరిని గూర్చి ఎక్కువ ఆసక్తి కలిగియుండిరి. దాతృత్వము ఒక్కటి మాత్రమే సరిపోదు. గాని అది లేకుండా సంఘము అభివృద్ధి జెందదు (I యోహాను 3:17; ప్రక 2:4; యాకోబు 6:10).


**ఐక్యత కలిగియుండిరి :** "మరియు వారే కమనస్కులై ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు ఇంటింట రొట్టె విరుచుచు దేవుని స్తుతించుచు ప్రజలందరి వలన దయ పొందిరి'' (అపొ.కా. 2: 46). సహోదరులు ఐక్యత కలిగి నివసిం చుట ఎంత మేలు ఎంత మనోహరము" అని దావీదు మహారాజు వ్రాసాడు (కీర్తన 133:1). సహోదరులలో ఐక్యత లేని యెడల సంఘము అభివృద్ధి కాజాలదు.

**ప్రజాదరణ కలిగియుండిరి :** వారు "ప్రజ లందరి వలన దయ పొందినవారై ఆనం దముతోను నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుం డెను" (అపొ.కా. 2:47). సమాజమునకు వేరై సంఘము అభివృద్ధి జెందదు. అది సమాజమునకు కనబడాలి (మత్తయి 5: 13-14). యెరూషలేము క్రీస్తు సంఘము క్రీస్తు కొరకు ప్రత్యేకముగా జీవించుచున్న సంఘము (I పేతురు 2:9). క్రీస్తును సమాజమునకు చూపించుచుండిరి.

**సువార్త చేయు సంఘము :** అనుదినము రక్షణ పొందుచున్న వారిని ప్రభువు వారితో చేర్చుచుండెను. సువార్తను ప్రకటించుచు సభ్యులు తీరిక లేకయుండిరి. వారికి హింస సంభవించినను, చెదరి పోయినవారు వాక్యము ప్రకటించుచు, ఆత్మలను సంపాదించుచు సంచరించు చుండిరి (అపొ.కా. 8:4).

నాడు యెరూషలేము సంఘము వలె నేడు మనమును అభివృద్ధి జెందాలంటే వారి వలెనే నేడు మనము ఉండాలి. పని చేయాలి. సువార్త వినకుండా లక్షలాది ప్రజలు మరణించుచున్నారు.


– ఇయన్ మెక్‌ఫర్సన్



# సంఘము అంత ప్రాముఖ్యమా?

# (Is the Church Really that Important?)

*- Patrick Morrison*



మత శాఖల ఆర్గనైజేషన్‌ను, అందున్న దశలవారి అధికారులను చూచి విసిగి చెంది సంఘము అంత ప్రాముఖ్యము కాదంటారు. గనుక ఎవరి దారి వారిదే యనే ధోరణిని వారు వ్యక్తపరుస్తారు. డినామినేషన్లు అంత ప్రాముఖ్యము కాదు. గాని క్రీస్తు స్థాపించిన సంఘము ప్రాముఖ్యమే. దేవునితో నిజమైన ఆత్మీయ సంబంధము కలిగియుండుటకు క్రీస్తు సంఘములో సభ్యునిగా యుండుట అత్యవుసరము. అది ఒక డినామినేషన్ కాదు. మానవ కల్పిత ఆర్గనైజేషన్ దానికి లేదు. దిగువ సంగతులు గమనించుము.

**సంఘము పరలోకములో జన్మించినది గనుక అది చాల ప్రాముఖ్యము :** సంఘాన్ని గూర్చి అనేకులు అది మానవ కల్పితమని తలంచి ఉదాసీనత కలిగి యుందురు. అది నిజానికి మానవ కల్పితమే అయితే మనందరము దానిని వ్యతిరేకించాలి. అయితే క్రొత్త నిబంధనలో మనకు కనబడు సంఘము దైవికమైనది. అది దైవిక ఆరంభమును కలిగియున్నది. దేవుని నిత్య సంకల్పములో సంఘము ఉండెను. అది క్రీస్తులో నెరవేరెను. "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్య సంకల్పము చొప్పున

పరలోకములో ప్రధానులకును, అధికారులకును సంఘము ద్వారా తన నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలియజేయబడవలెనని ఉద్దేశించెను" (ఎఫెసీ 3: 10-11). సంఘము యొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చేయు ఏ ప్రయత్నమైనను, దేవుని రక్షణ సంకల్పము లోపభూయిష్టమైనదని చెప్పుచున్నట్లగును. సంఘము స్థాపించబడిన తరువాత రక్షింపబడిన ప్రతివారును ఆయన ప్రియ కుమారుడు స్థాపించిన సంఘముతో చేర్చబడునని సర్వశక్తిమంతుడైన దేవుడు నిర్ణయించారు (అపో.కా. 2:47). సంఘము అంత ప్రాముఖ్యము కాదు. క్రైస్తవ్యానికి అది అడ్డుబండయనుట యెహోవా దేవుని జ్ఞానమును కించపరచుటయే యగును.

**సంఘము రక్తముచే కొనబడినది గనుక అది ప్రాముఖ్యమైనది :** అది క్రీస్తుకు అంత ప్రాముఖ్యమైనప్పుడు మనకు ప్రాముఖ్యము కాదని ఎవరు చెప్పగలరు? యేసును ప్రేమించుచున్నామని ఆయనను వెంబడించుచున్నామని చెప్పుకొనేవారున్నారు. గాని ఆయన దేని కొరకు మరణించారో దానిని మన్నన చేయరు. సంఘమును సంపాదించు నిమిత్తము ఆయన తన రక్తాన్ని చిందించారు (అపో.కా. 20: 28). యేసు సంఘాన్ని ఎంత ప్రేమించారంటే దాని కొరకు ఆయన తన ప్రాణమర్పించారు. ప్రభువు యొక్క వధువైన సంఘమును మనము చులకన చేయుట తప్పు. మనము క్రీస్తును అనుకరించాలంటే ఆయన తన ప్రాణమర్పించిన సంఘమును ప్రేమించాలి.

**సంఘము మహిమలో ప్రవేశించునది గనుక అది ప్రాముఖ్యము :** యేసు వరుడైయుండగా సంఘము ఆయన యొక్క వధువై యున్నది (ఎఫెసీ 5:22). ఆయన తన ప్రశస్త వధువు కొరకు నిత్య నివాసము ఏర్పరచుటకు వెళ్ళుచున్నారు (యోహాను 14:1-6). ఆ సిద్ధపరచిన స్థలమునకు తన వధువును తీసికొనివెళ్లుటకు ఒకానొక దినమందు ఆయన తిరిగి వచ్చును. అంతము వచ్చినప్పుడు ఆయన తన రాజ్యమైన సంఘమును తండ్రియైన దేవునికప్పగించును (I కొరింథీ 15:24). ఆయన సంఘములో నమ్మకముగా జీవించిన వారందరు తండ్రియైన దేవునితో, కుమారుడైన క్రీస్తుతో, పరిశుద్ధాత్మతో నిత్యము నివసింతురు. మరియు విమోచింపబడిన వారందరితో వారు నిత్యము నివసింతురు. అంత్య దినమందు సంఘమును యేసు తండ్రికి సమర్పించువాడైతే సంఘము అంత ప్రాముఖ్యము కాదని ఆయన ఎన్నడు తలంచియుండరు!


– పేట్రిక్ మోరిసన్



# ఎఫెసులోని సంఘ పెద్దలకు హెచ్చరిక

# (A Charge for the Ephesian Elders)

***- Gary Hampton***



పెంతెకొస్తు నాటికి పౌలు యెరూష లేములో యుండగోరెను. గనుక ఎఫెసు లోని క్రీస్తు సంఘ పెద్దలు వచ్చి మిలేతు లో అతనిని కలిసికొనవలెనని వారికి వర్త మానము పంపెను. వారు రాగానే, అతడు ఆసియలో పడిన శ్రమలను గూర్చి వారికి

తెలియజేసాడు. తాను ప్రభువుకు వినయ విధేయతలతో సేవ జేసాడు. యూదులు అతని ప్రాణమును తీయజూచినా ప్రభు వతని రక్షించారు. వారికి బహిరంగముగా వారి సమాజ మందిరములలో సువార్త ప్రకటించాడు, ఇంటింటా సువార్త చాటాడు. తురన్న పాఠశాలలో నమ్మక ముగా బోధించాడు. మారు మనస్సు, విశ్వాసములను గూర్చి అతడు యూదులకు, గ్రీసు దేశస్థులకు కూడ ప్రకటించాడు.

యెరూషలేముకు వెళ్లితే బంధింప బడుదునని అతడు ఎరిగియుండినను, ఆ పట్టణమునకు వెళ్లుచున్నానని అతడు సంఘ పెద్దలకు తెలియజేసాడు. పౌలు యొక్క ముఖ్య ఆవేదన అతని భద్రత కాదు గాని, యేసు క్రీస్తు అతనికిచ్చిన బాధ్యతను నెరవేర్చుటయే. అది రాజ్య సువార్త చాటుటయే. మరియు వారిలో ఎవరును అతని ముఖమును మరల చూడరని అతడు తెలియజేసాడు. "కాబట్టి మీలో ఎవరి నాశనము విషయమైనను నేను దోషిని కానని నేడు మిమ్మును సాక్ష్యము పెట్టుచున్నాను. దేవుని సంకల్ప మంతయు మీకు తెలుపకుండ నేనేమియు దాచుకొనలేదు" (అపొ.కా.20:26-27).

ఆ సంఘ పెద్దలు తమ స్వంత ఆత్మ లను గూర్చియు, దేవుడు తమకప్పగించిన సంఘ సభ్యుల ఆత్మలను గూర్చియు జాగ్రత్త వహించవలెనని పౌలు వారిని హెచ్చరించాడు. ఏలయనగా వారు క్రీస్తు తన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘ మునకు అధ్యక్షులుగా చేయబడ్డారు. వారు జాగ్రత్తగ యుండకపోతే అబద్ధ బోధకులు పెద్దలలో నుండి సయితము తలయెత్తి సంఘ సభ్యులను పాడు చేయుదురు. తాను మూడు సంవత్సరములు రాత్రింబ వళ్లు కన్నీరు విడుచుచు ప్రతి మనుష్యునికి మానక ఎట్లు బుద్ధి చెప్పెనో ఆ పెద్దలు జ్ఞాపకముంచుకొనవలెనని పౌలు వారిని హెచ్చరించాడు.


వారు దేవుని యందును ఆయన వాక్యము నందును నమ్మికయుంచాలని, దేవుడు వారు బలవంతులై నిత్య జీవము నకు వారసులుగా చేయునని అతడు హెచ్చరించాడు. తన నిమిత్తమును తనతో యున్న వారి నిమిత్తమును అతడు తన స్వంత చేతులతో కష్టపడి పనిచేసాడు. అతడు వారి ధనమును యేమీ ఆశించ లేదు. మరియు "పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము" అని ప్రభువైన యేసు చెప్పిన మాటలను వారు జ్ఞాపకము చేసి కొనవలెనని చెప్పెను. "అతడీలాగు చెప్పి మోకాళ్లూని వారందరితో ప్రార్థన చేసి "కన్నీటితో వారి యొద్ద సెలవు పుచ్చుకొ నెను" (అపొ.కా. 20:13-38).

– గేరీ హేంప్టన్

# అక్కర లేకుండా కాపురమున్నవాడు

# (Unwanted Occupant)

*- Dan Wheeler*



నెహెమ్యా గ్రంధములో ఆసక్తి జనకమైన సంఘటన ఒకటి రికార్డు చేయబడినది. దేవాలయపు సామగ్రి తన పర్యవేక్షణలోయున్న యాజకుడొకడు అతని బంధువైన వానినొకని ఆలయ సామగ్రియుంచు గది దగ్గర నివసించుటకు అనుమతించెను. ఆ సమయములో నెహెమ్యా యెరూషలేములో లేడు. అతడు గనుక ఉండియుంటే ఇట్టి సంఘటన ఎన్నడు జరుగనీయడు. అయితే అతడు తిరిగి రాగానే అక్కర లేకుండా దేవాలయపు గదులలో ఒక దానిలో నివసించు వాని సామగ్రిని, అతనిని బయటకు పారవేసాడు. అప్పుడు మాత్రమే లేవీయులకు అవుసరమైన సామగ్రిని దానియుంచుటకు వీలు కలిగెను (నెహెమ్యా 9:4-10).

టోబియా అనునతనిని దేవాలయపు గదులలో నుండకుండా నెహెమ్యా ఎట్లు పారవేసాడో, దుష్టత్వము మన హృదయ

ములో ఉండకుండా జాగ్రత్త వహించాలి. మన మెదడులోనికి వెళ్లే సమాచారాన్ని బట్టి దుష్ట తలంపులు ఉద్భవిస్తాయి. టెలివిజన్, సినిమాలు, ఇంటర్నెట్ మొ॥నవి ఇందు విషయమై నిందించదగినవి. అవి మన కంటికెదురుగా అక్కరలేకున్నను ప్రత్యక్షమవుతాయి. వాటి వలన మన హృదయాల్లో రకరకాల భావాలు ఉత్పన్నమవుతాయి. మరీ ముఖ్యముగా మంచి కంటే చెడుగే మన హృదయాల్లో కాపురం చేస్తాది. అట్లయినప్పుడు మనం బుద్ధి పూర్వకముగా మారుమనస్సు పొంది, ప్రార్థనలో గడిపితే ఆ దుష్ట తలంపులు క్రమముగా నిష్క్రమిస్తాయి. ఒకని మనస్సును మంచి తలంపులతో నింపితే అతని మనస్సాక్షి కూడ మంచిగనే యుంటాది.

గనుక ఫిలిప్పయిలో యున్న సహోదరులకు పౌలు యిచ్చిన హెచ్చరిక చాల ముఖ్యము : "మెట్టుకు సహోదరులారా, యే యోగ్యతయైనను మెప్పైనను ఉండిన యెడల ఏవి సత్యమైనవో, ఏవి మాన్యమైనవో, ఏవి న్యాయమైనవో, ఏవి పవిత్రమైనవో, ఏవి రమ్యమైనవో, ఏవి ఖ్యాతిగలవో వాటి మీద ధ్యానముంచుకొనుడి" (ఫిలిప్పీ 4:8).

మన జీవితంలోని చెడు సంగతులను తొలగించి మంచివాటితో నింపుకొనవలెనని యేసు చెప్పారు. లేని యెడల ముందున్నవాటి కంటే ఎక్కువ చెడు ఖాళీ స్థలములో కాపురముండునని యేసు చెప్పారు. ఆయన ఇట్లు చెప్పారు : "అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదలిపోయిన తరువాత అది విశ్రాంతి వెదుకుచు నీరు లేని చోట్ల తిరుగుచుండును. విశ్రాంతి దొరకనందున నేను వదలి వచ్చిన నా యింటికి తిరిగి వెళ్లుదుననుకొని వచ్చి, ఆ యింట ఎవరును లేక అది ఊడ్చి అమర్చియుండుట చూచి, వెళ్లి తన కంటె చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంట బెట్టుకొని వచ్చును". అందుచేత ఆ మనుష్యుని కడపటి స్థితి మొదటి స్థితి కంటే చెడ్డదగును. అలాగే యీ దుష్టతరము వారికి సంభవించును" (మత్తయి 12: 43-45).

నెహెమ్యా వలె అక్కరలేనివారిని లేదా అక్కరలేనివాటిని మన అంతఃకరణము నుండి పారద్రోలి వేయాలి. పాత నిబంధన దేవాలయము ఎంత పవిత్రముగను, పరిశుద్ధముగను ఉండాలని దేవుడు కోరారో అట్లే మన హృదయములు అంతే పవిత్రముగా యుండాలి!

– డేన్ వీలర్



# గొప్పతనము యొక్క పరిమాణములు

## (Measures of Greatness)

*- Wayne Barrier*

తమ సంస్థలను అభివృద్ధి పరచాలను కొనేవారు, మంచి సంస్కరణలతో పాటు తాము తయారుచేయునవి మన్నిక గలవిగా యుండునట్లు చూస్తారు. విజయం సాధించడంలో యిది ముఖ్య సూత్రం.

ప్రపంచములో యున్న అత్యున్నత సంస్థ యొక్క కృషిలోను విజయంలోను పాటించవలసిన నియమముల సంగతి యేమిటి? అదే క్రీస్తు సంఘము! దేవుని రాజ్యము! సంఘము యొక్క విజయం యొక్క పరిమాణములు యేమిటి? అనేక రీతులుగా దీనిని మనం గమనించవచ్చును. మనం అనేక గొప్ప సంగతులను గూర్చి ఇప్పుడు చూడబోవుచున్నాము. లేఖనములోని కొన్ని భాగములపై మాత్రము ఆ విషయంలో ఆధారపడుదాము.

### గొప్ప ప్రజలు

మత్తయి 18:1-4లో దేవుని రాజ్యములో గొప్పవారిని గూర్చి యేసు ఇట్లు నిర్వచించారు. "ఆ కాలమున శిష్యులు యేసునొద్దకు వచ్చి, పరలోక రాజ్యములో ఎవడు గొప్పవాడని అడుగగా ఆయన యొక చిన్నబిడ్డను తన యొద్దకు పిలిచి వారి మధ్యను నిలువబెట్టి యిట్లనెను - మీరు మార్పు నొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింపరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. కాగా ఈ బిడ్డ వలె తన్ను తాను తగ్గించుకొను వాడెవడో వాడే పరలోక రాజ్యములో గొప్పవాడు".

### గొప్ప స్థానము

పరలోక రాజ్యములో గొప్ప స్థానమును గూర్చి యేసు ఇట్లు వివరించెను. యాకోబు యోహానుల తల్లి యేసునొద్దకు వచ్చి తన కుమారులకు పరలోక రాజ్యములో ప్రాముఖ్య స్థానము లిమ్మని కోరెను. యేసు ఇట్లు చెప్పెను : "అన్యజనులలో అధికారులు వారి మీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారి మీద అధికారము చేయుదురనియు మీకు తెలియును. మీలో ఆలాగుండకూడదు. మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడై యుండవలెను. మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడైయుండవలెను. ఆలాగే మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెనని

చెప్పెను" (మత్తయి 20:20-28).

## గొప్ప సూత్రము

ఆజ్ఞలలో గొప్పది యేది? అనే ప్రశ్న కు మత్తయి 22:23-40లో యేసు జవా బిచ్చెను : "ఒక ధర్మశాస్త్రోపదేశకుడు ఆయనను శోధించుచు బోధకుడా ధర్మ శాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడి గెను. అందుకాయన నీ పూర్ణ హృదయ ముతోను నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణ మనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమై నదియు, మొదటిదియునైన ఆజ్ఞ. నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దాని వంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్త లకును ఆధారమైయున్నవని అతనితో చెప్పెను".

## గొప్ప సైన్యాధిపతి, గొప్ప కర్తవ్యము

యేసు పరలోకమున కారోహణము కావలసిన సమయము ఆసన్నమైనప్పుడు యేసు తన సంఘము యొక్క గొప్ప కర్త వ్యమును గూర్చి యిట్లు ఆజ్ఞాపించారు : "పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యు లనుగా చేయుడి. తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తి స్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతు లను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొ నవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:18-20).

## అత్యంత గొప్ప సంస్థ

మత్తయి 16:18లో యేసు "ఈ బండ మీద నా సంఘమును కట్టుదును, పాతాళ లోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవని" చెప్పెను. ఈ సంఘము కంటె గొప్ప సంస్థ ఈ లోకములో యేదీ లేదు. మరియు భూమి మీద నున్నది యేదీ దానిని నాశనం చేయలేదు.

మత్తయి సువార్తలో చేయబడిన ప్రక టనలు గ్రహించుకొనుట కష్టము కాదు. అవి సంఘము యొక్క ప్రాముఖ్యత, గుణము, విజయములను కొలుచు పరి మాణములు మాత్రమే కాదు గాని అవి అనేక సంగతులను ఆకళించుకొనునట్టివి. దేవుని యొక్క గొప్ప ప్రేమను అవి మనకు చూపించుచున్నవి (యోహాను 3:16). అవి I కొరింథీ 13:13లో చెప్పబడిన సారాంశముతో ఏకీభవించుచున్నవి. "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును. వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే". ఈ సంగతులను మన క్రైస్తవ జీవితంలో అలవరచుకొంటే ఎంతో లబ్ధి పొందగలము.

- వేయిన్ బేరియర్

# అమూల్యమైన మన స్వాధీనములు

## (Precious Possessions)

*- Charles Pugh*




బైబిలు గొప్ప పదములతో కూడిన గ్రంథము. వాటిలో "అమూల్యమైన" అనే పదము ఒకటి. పేతురు వ్రాసిన రెండు పత్రికలలోను ఈ పదమును పలుమార్లు వినియోగించాడు. దానికి గ్రీకులో timius అను పదము వాడబడినది. గొప్ప విలువ గలది, గొప్పదైన మూల్యము, మిక్కిలి ఘనత గలది, హెచ్చుగా ఎంచబడునది. ముఖ్యముగా ప్రియమైనది యనే భావము ఆ మాటలో యున్నది. క్రైస్తవునికున్న గొప్ప మూల్యము గలది, విలువైనది అని చెప్పుటకు పేతురు ఈ పదమును వినియోగించాడు. దిగువ సంగతులు ఆలోచించుము.

అమూల్యమైన విశ్వాసము (I పేతురు 1:7; 2 పేతురు 1:1) : "నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్ష వలన శుద్ధపరచ బడుచున్నది గదా? దాని కంటే అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనల చేత పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమై

నప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారమగును" (I పేతురు 1:7). మరల "యేసుక్రీస్తు దాసుడును, అపొస్తలుడునైన సీమోను పేతురు మన దేవుని యొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తు యొక్కయు నీతిని బట్టియు మావలెనే అమూల్యమైన విశ్వాసము పొందిన వారికి శుభమని చెప్పి వ్రాయునది" (2 పేతురు 1:1).

ఈ విశ్వాసము సువర్ణము కంటె అమూల్యమైనది. ఆ విశ్వాసము ఎవరిపై కేంద్రీకృతమైనదో అందును బట్టి అమూల్యమైనది. దాని వలన మెప్పును ఘనతయు కలుగును. దేవుని యందు నీకిట్టి విశ్వాసమున్న యెడల, యేసు నందును ఆయన వాక్యమందును నీకిట్టి విశ్వాసమున్నయెడల జాగ్రత్త కలిగియుండుము. దానిని పోషించుము. దాని కొరకు పోరాడుము. దాని కొరకు ప్రాణమర్పించుము. ఇంత అమూల్యమైన విశ్వాసమును కొందరు పోగొట్టుకొనుట ఎంత విచారము!

**అమూల్యమైన రక్తము** (I పేతురు 1: 18- 19): "వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరి". ఇది మన స్వాధీనములోయున్నది. అమూల్యమైనది. అదే రక్తము. భౌతికంగాను, ఆత్మీయముగాను ప్రాణము రక్తములోనే యున్నది (లేవీ.కా. 17:11; హెబ్రీ 9:22). అది నిష్కళంకమైనది గనుక అమూల్యమైనది. అది అక్షయమైనది గనుక అమూల్యమైనది. ఆ రక్తము ఎవరిదో అందువలన అమూల్యమైనది. అది నిష్కళంకమును, నిర్దోషమునగు గొర్రెపిల్ల రక్తము. అనగా క్రీస్తు రక్తము.

**అమూల్యమైన వాగ్దానములు** (2 పేతురు 1:4) : "ఆ మహిమా గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములును అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించియున్నాడు. దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్దానముల మూలముగా మీరు తప్పించుకొని దేవ స్వభావము నందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను"

**అమూల్యమైన విశ్వానము - అమూల్యమైన రక్తము - అమూల్యమైన వాగ్దానములు...** యివి నిజముగా మనకున్న అత్యంత అమూల్యములే. యివి ప్రశస్తమును అ మూల్యములును గనుక వాటిని జాగ్రత్తగా కాపాడుకొందము!

చార్ల్స్ పగ్

# అత్యంత విలువైన దానిని కనుగొనుట
# (The Most Valuable Discovery)

*- H to H*



సర్ జేమ్స్ సింప్సన్ అనునతడు 1847లో ఎడింబర్గ్, ఇంగ్లాండులో క్లోరోఫార్మ్‌ను (Chloroform) కనుగొన్నాడు. శస్త్ర చికిత్సకు ముందు నొప్పి తగులకుండా రోగికి ఈ మత్తుమందును వైద్యులు ఇస్తారు. యిది అధునిక వైద్య శాస్త్రములో అత్యంత విలువైన సంగతియని అందరు ఆయనను కొనియాడారు. క్లోరోఫార్మ్‌ను కనుగొనకముందు మత్తుమందు లేకుండగనే ఆ రోజులలో ఆపరేషన్లు జరిగించబడేవి. రోగులు పడిన బాధ ఇంతా అంతా కాదు.

అనేక సంవత్సరముల తరువాత సర్ జేమ్స్ సింప్సన్‌గారు ఎడింబర్గ్ యూనివర్సిటీలో ఉపన్యసించుచుండగా ఒక విద్యార్థి "మీ జీవితంలో మీరు కనుగొనిన అత్యంత విలువైన సంగతి యేమిటి?" యని ఆయనను ప్రశ్నించాడు. ఆయన వెంటనే "నా జీవితంలో నేను ఒక పాపినని యేసు క్రీస్తు నా రక్షకుడని కనుగొనుటయే అత్యంత విలువైన సంగతి" యని జవాబిచ్చాడు.

జాన్ న్యూటన్ అనునతడు ఇంగ్లీషు పాటలలో అత్యంత ప్రాబల్యము చెందిన "Amazing Grace" అను పాటను వ్రాసాడు. తనకు 82వ సంవత్సరము వచ్చేసరికి, జ్ఞాపకశక్తి కుంటుబడుచు,



దృష్టిమాంద్యము వలన అంధుడయ్యే పరిస్థితిలో యుండగా ఇట్లు చెప్పాడు : "నా జ్ఞాపకశక్తిని ఇంచు మించు కోల్పోయాను. గాని రెండు సంగతులను నేను మరచిపోలేదు. నేనొక గొప్ప పాపిని, యేసు క్రీస్తు నా గొప్ప రక్షకుడు" అని చెప్పాడు.

రోమీయులకు వ్రాయబడిన పత్రిక సింప్సన్, జాన్ న్యూటన్ గార్లు చెప్పిన సంగతులను మనకు విశదీకరించుచున్నది.

మన సమస్య పాపము (రోమా 3:10, 23).

పాపము వలన వచ్చు జీతము మరణము (రోమా 6:23).

పాపులను రక్షించే శక్తి, క్రీస్తు సువార్త (రోమా 1:16).

మనలను రక్షించుటకు క్రీస్తు చనిపోయెను (రోమా 5:8).

పాపవిమోచన క్రయధనము రక్తము (రోమా 5:9).

ఆ రక్తము దరికి మనము చేరుకొనే విధానము? మన విశ్వాసాన్ని క్రీస్తునందుంచి (రోమా 5:1), పాపముల విషయమై మారు మనస్సు పొంది (రోమా 2:4), క్రీస్తు నామమును ఒప్పుకొని (రోమా 10:9-10) క్రీస్తు నామమున బాప్తిస్మము పొందవలెను (రోమా 6: 1-4). తదుపరి మన జీవితాన్ని ఆయన సేవ కొరకు ప్రతిష్ఠించుకొనవలెను (రోమా 6:12-18; 12:1).

నీ రక్షకుని నీవు కనుగొనుటయే జీవితంలో నీవు కనుగొనే అత్యంత విలువైన సంగతి!!

***- H to H***

# "నేను నీ రాజ్యమును ప్రేమించుచున్నాను ప్రభువా!"

## (I Love The Kingdom Lord)

*- Jimmy Young*

దేవుని రాజ్యము లేదా దేవుని సంఘము ఈ లోకములో దేవుని దయను చూపించు గొప్ప ఋజువు. అది పనిలోను, తత్త్వములోను ఇహలోక సంబంధమైనది కాదు. పరలోక సంబంధమైనది. దేవుని సంఘములో సభ్యత్వము పొందిన యెడల అది పరలోకములో సభ్యత్వము పొందినట్లుండును (ఎఫెస్సీ 2:12-17). అటులనే జీవగ్రంథములో కూడ మన పేర్లు చేర్చబడును (ప్రకటన 21:27). ఆ గొప్ప సంగతి మనకు అర్థమైనప్పుడు మనము దానిని ప్రేమించకుండ ఉండలేము.

మనము కొంత సమయము వెచ్చించి బైబిలులోని కొన్ని సంగతులు తెలిసుకుందాము.

1. దేవుడు మన కొరకు చేసిన గొప్ప సంగతులు మనము పరిశీలించి చూచిన యెడల ఆయన రాజ్యమును మనము యెంతగానో ప్రేమించెదము. ఇందు నిమిత్తము మూడు సంగతులు మనము గ్రహించాలి. మొదటిది "నేను దేవుని స్వరూపమున చేయబడ్డాను కాబట్టి నేను దేవుని రాజ్యమును ప్రేమించెదను" (ఆది 1:26,27). రెండవది "దేవుడు నన్ను స్వేచ్ఛ జీవిగ చేసెను గనుక నేను ఆయన రాజ్యమును ప్రేమించెదను". మూడవది "నేను దేవునిలో యెదిగిన విధానము చూచి నేను దేవునిని ప్రేమించెదను". దేవుడు మనకు ఆయన పిల్లలగుటకు అధికారము అనుగ్రహించెను (యోహాను 1:12).

2. దేవునికి కృతజ్ఞతాస్తుతులు కలిగిన హృదయము దేవుని సంఘము. యేసు ప్రభువారు "నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును" అని చెప్పారు (మత్తయి 6:21). కొంత మందికి ప్రేమ గురించి సరియైన అవగాహన లేదు. ప్రేమ కొన్ని సంగతులను కోరుకొనును. ప్రేమ యే విషయాలను కోరుకొనునో ఈ క్రింది వాటిని చూడుడి :

ఎ. దేవుని రాజ్యము కొరకు నీ హృదయ ధ్యాస పెట్టుము (I సమూయేలు 16:7; సామెతలు 4:23).

బి. దేవుని రాజ్యమును మొదట వెదకుడి (మత్తయి 6:33).

సి. ఆయన నామమును పేరును మన నడవడికతో కాచుకొనుడి (తీతు 2:11, 12; I తిమోతి 4:12).

డి. ఆయన రాజ్య అజ్ఞలను పాటించుడి (మత్తయి 7:21; యోహాను

14:15; I యోహాను 5:13).

ఇ. దానిని సంరక్షించుడి (యూదా 3).

ఎఫ్. దాని కార్యములు చేయుడి (మత్తయి 28:18–20).

జి. దాని యందు విశ్వాసముతో ఉండుడి (ప్రకటన 2:10).

3. దేవుని రాజ్యమును ప్రేమించిన యెడల అది ఆయనది అని యెరిగి అది మనది కాదు అని గ్రహించుకొందుము. మనము ఆయన సంగతులు అన్నియు ప్రేమించవలెను (యోహాను 3:3–5). ఆయన రాజ్యమునకు రాజునైయున్నాడు (లూకా 19:38; I తిమోతి 6:15; ప్రకటన 1:6). నిజమే ఆయనే మనకు రారాజు!

4. ఆ రాజ్యము పరలోక రాజ్యము (మత్తయి 4:17; కొలస్సి 1:13). దేవునిచే నిత్య సంకల్పించినది, వాగ్దానించబడినది (ఆది.కా. 3:15). మరియు దేవునిచే ప్రవచింపబడినది (యెషయా 2:2–4; దానియేలు 2:44). బాప్తిస్మ మిచ్చు యోహాను దానికి దారి సరాళము చేసియున్నాడు (మత్తయి 3:12). క్రీస్తు యేసు తన స్వరక్తమిచ్చి కొనునది (అపో. కా. 20:38). పరిశుద్ధాత్ముని చేత పరిశుద్ధపరచబడినది (అపో. 2). చివరిగా అపొస్తలచేత బోధింపబడినది. అది :

ఎ) రక్షణమార్గములోను, బి) కార్యచరణలోను, సి) నామములోను, డి) ఆలోచనలోను, ఇ) నిరీక్షణలోను మనము చూసుకొనవచ్చును.

ఆయన రాజ్యమును ఇందు నిమిత్తము నేను ప్రేమించెదను.

ఎ. అందులో దివ్యమైన సంగతులు కలవు. (హెబ్రీ 12:28).

బి. అది నాకును నా కుటుంబమునకును, నా పనిలో యేమి చేయుచున్నదో దాని నిమిత్తము.

సి. అది దివ్యమైన వాక్యముచే నడుపబడునది గనుక.

డి. అది గొప్ప పరిచర్య (మత్తయి 28: 18–20).

ఇ. రాజ్యాధిపతి ఎన్నడును మారడు (అపో.కా. 2:36; హెబ్రీ 13:8). ఇందు నిమిత్తము పరలోక రాజ్యమునకు మనము వారసులము.

5. యేసుక్రీస్తు మనకు రక్షకుడు, ప్రభువును (అపో.కా. 2:36). నేను ఆయనను ప్రభువుగా అంగీకరించినవాడను ఆయన ఆజ్ఞలను పాటించినవాడను. అటుల చేయుచున్నప్పుడు నా జీవితము అన్ని సంగతులలో ఆయనే ప్రాముఖ్యత కలిగినవాడాయెను.

మనము ఆ ప్రేమను క్రియారూపములోను, విశ్వాస రూపము లోను, రాజ్యాధికార రూపములోను, కార్యాచరణ రూపములోను చేయవలెను. ప్రేమ క్రియల రూపములో వ్యక్తపరచ వలెను (యోహాను 14:15, 21, 23, 24).

– జిమ్మి యంగ్

# "పది మంది కన్యకలను గూర్చిన ఉపమానము"
## (The Parable of the Ten Virgins)
### (మత్తయి 25:1-13)

*- Louis Rushmore*

**పరిచయము :**

1. ఈ ఉపమానము యొక్క అసలు సం దర్భము ఈ లోకాంతము, యేసు క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చినట్టిది (మత్తయి 24:36-51).

ఎ. ఈ సందర్భమును పురస్కరించు కొని యేసు క్రీస్తు మూడు ఉపమానములు చెప్పారు. అవి తలాంతులు, గొప్ప తీర్పు, పది మంది కన్యకలు అనునవి.

**2. పది మంది కన్యకల ఉపమానము తూర్పు దేశస్థుల వివాహాచారమును అందముగా చిత్రీకరించుచున్నది.**

ఎ) ఈ అందమైన జీవితానుభవముతో నిత్యత్వము యొక్క విషాదమును గూర్చిన హెచ్చరిక ఇయ్యబడినది.

బి) పెండ్లికుమార్తె పరివారములో యున్న పది మంది కన్యకలను ఊహించుకొనుము.

సి) పెండ్లికుమార్తెను తన యింటికి తీసి కొని వెళ్లుటకు వచ్చుచున్న పెండ్లికుమారుని గూర్చి ఆలోచించుము.

డి) అతని మిత్రులు అతనితో యుందురు. పెండ్లికుమార్తె యొక్క మిత్రులు, ఇతరులు కూడ ఆ పరివారముతో సరదాగా యుందురు.

ఇ) సాధారణముగా వివాహ విందు రాత్రి సమయమందు జరిగించబడేది. అది చాల సేపు కొనసాగించబడేది (ఉదా: యాకోబు, లేయాల వివాహము, ఆదికా. 29:21-25).

**3. యేసు ఈ ఉపమానము చెప్పగా అపొస్తలులు ఆలకించిరి :**

ఎ) ఈ ఉపమానము మొదటవారికి వర్తించెను.

బి) నిజానికి ఈ ఉపమానము అందరికీ ఇప్పుడు వర్తించును.

సి) పదిమంది కన్యకలను గూర్చిన ఉపమానము క్రైస్తవేతరులకు వర్తించదు.

4. ఈ ఉపమానము యొక్క ఉద్దేశ్యము 13వ వచనములో కనబడును. "ఆ దిన మైనను ఆ గడియయైనను మీకు తెలియదు గనుక మెలకువగా యుండుడి".

ఎ) ఇందులో ముఖ్యమైన మాట "మెలకువగా యుండుడి".

బి) ఈ ఉపమానములో క్రీస్తు మరల రావడం కొంత ఆలస్యము కావచ్చుననే భావము ఇమిడియున్నది. గనుక మెలకువగా యుండి, సిద్ధపడి యుండుట అవశ్యకము.

5. క్రీస్తు రెండవ రాకడ ఖచ్చితము. గాని ఆయన వచ్చు సమయము ఎవరికీ తెలియదు (మత్తయి 24:36).

ఎ) తేదీలు నిర్ణయించువారందరు తప్పు చేయుచున్నారు.

బి) అందువలన క్రైస్తవులు మెలకువగా యుండాలి.

## *I.* ఉపమాన వివరణ : (1వ)

1) పరలోక రాజ్యము క్రీస్తు సంఘము రెండు సరిసమానమే.

2) యూదులు పది సంఖ్యను పరిపూర్ణ తను సూచించునది తలంచిరి. (ఉదా : 10 మంది యూదులున్నట్లయితే వారు సమాజ మందిరమును స్థాపింప బాధ్యులు). (ఎల్కానా తన భార్యయైన హన్నాతో పది మంది కుమారుల కంటె నేను నీకు శ్రేష్టమైనవాడను కానా? యని ప్రశ్నిం చెను. I సమూ 1:8)

3) కన్యకలు పవిత్రులు, సత్ప్రవర్తనులు. అందువలన వారు దేవుని బిడ్డలుగా గుర్తింపనగును (2 కొరింధీ 1:2).

4) పదిమంది కన్యకలు సువార్తకు లోబడు వారందరికీ షరతుగా యున్నారు.

5) దివిటీలు సాధారణంగా మట్టితో చేయబడిన దివ్వెలు.

6) ఈ ఉపమానములో పెండ్లికుమారుడు యేసుక్రీస్తుకు సాదృశ్యముగా యున్నాడు.

## B. 2-4 వచనములు :

ఎ) పది మంది కన్యకలలోను కొందరు బుద్ధిగలవారు, కొందరు బుద్ధిలేనివారని చెప్పబడినది. వారిలో ఎవరు అనీతిమం తులని చెప్పబడలేదు.

బి) బుద్ధిగలవారు సిద్ధపడియున్నను, బుద్ధి లేనివారు సిద్ధపడలేదు.

సి) ఆ కన్యకలందరు ఆరంభములో సిద్ధ పాటును ప్రదర్శించి తమతో కొంత నూనె తీసికొనిపోయిరి. అయితే బుద్ధి లేనివారు పెండ్లికుమారుని రాక ఆలస్యమును గూర్చి సిద్ధపడలేదు. గనుక సరిపడినంత నూనె తీసికొనిపోలేదు.

డి) గనుక 'నూనె' సిద్ధపాటును సూచిం చుచున్నది. క్రీస్తు యొక్క రెండవ రాకడను గూర్చిన సరిపడినంత సిద్ధపాటు లేక సరిపడనంత సిద్ధపాటును నూనె సూచించుచున్నది.

## C. 5వ వచనము

ఎ) పెండ్లికుమారుడు వచ్చే సమయము ఎవరికీ తెలియదు. గనుక వారు కనిపెట్టు చుండిరి. ఈ కనిపెట్టుట క్రీస్తు కొరకు క్రైస్తవులందరు క్రీస్తు రెండవ రాకడ కొరకు చేయవలసినదే.

బి) ఆ పది మంది కన్యకలు కునికి నిద్ర పోవుచుండిరి. పెండ్లికుమారుని రాక సమయము ఎరుగనందున అలసిపోయి మెల్లగా నిద్రలోనికిపోయిరి. అదే రీతిగా క్రీస్తు ఎప్పుడు మరలా వచ్చునో తెలియక నేటి క్రైస్తవులు తమ పనులలో కొనసాగుచుయున్నారు (మత్తయి 24:36-39).

## D. 6వ వచనము :

ఎ) "అర్ధరాత్రివేళ" అనుకొనని గడియలో పెండ్లికుమారుడు వచ్చెను.

బి) "పెండ్లికుమారుడు వచ్చుచున్నాడు" అను ప్రకటన కన్యకలలో ఎవరు చేయ లేదు. అదేరీతిగా క్రీస్తు సంఘము కూడ ఆయన ఎప్పుడు వచ్చునో చెప్పలేదు.

సి) తదుపరి సిద్ధపాటు కొరకు తరుణము యేమీ లేకుండెను. వారు ఎదురుచూచు చున్న సంఘటన సంభవించుచున్నది.

## E. 7-9 వచనములు :

ఎ) నిద్ర నుండి లేచిన తరువాత మాత్రమే నూనె తేమని గూర్చి వారు తెలిసికొనిరి.

బి) అయిదు మంది కన్యకలు ముందు కొంతమట్టుకు సిద్ధపడినను వారు సరిపడినంతగా సిద్ధపడలేదు.

సి) బుద్ధిగలవారు లేనివారికిచ్చుటకు తమ యొద్ద నూనె లేకపోయింది.

డి) నిజానికి బుద్ధిలేనివారి యొక్క ఉద్దేశ్య ములు మంచివే. అయితే మంచి ఉద్దేశ్య ములొక్కటే సరిపోవు. అవి వ్యర్థమా యెను.

## F. 10-13 వచనములు :

ఎ) పదవ వచనములో ముఖ్యమైన మాట సిద్ధపాటు! సిద్ధపడియున్నవారు మాత్రవే పెండ్లి విందులలో ప్రవేశించుటకు అను మతి ఇయ్యబడెను.

బి) అంతట తలుపు వేయబడెను. లోపల యున్న వారందరు విందులో చేర్చబడిరి. బయటనున్న వారందరు విందునకు బహి ష్కరింపబడిరి. (ఉదా: నోవహు నిర్మిం చిన ఓడ తలుపును దేవుడు మూయుగా బయటనున్న వారందరు బహిష్కరింప బడిరి-ఆదికా 7:16),

సి) ఆలస్యముగా వచ్చిన వారిని గుర్తించు టకు ప్రభువు నిరాకరించెను; వారెవరో ఆయనకు తెలిసినా వారికి ప్రవేశము లేక పోయెను.

డి) బుద్ధిలేని కన్యకలు దగ్గరగానే వచ్చారు గాని వారు బయటనే ఉండిపోయారు.

ఇ) ఈ ఉపమానము యొక్క ప్రయోజన ము 13వ వచనములో గుర్తించవచ్చును: కనిపెట్టు, ఓరిమితో కనిపెట్టు, రెండవ రాకడ కొరకు సిద్ధపడియుండు!!

## *II.* నేర్చుకొనదగిన పాఠములు :

ఎ) ప్రాధమిక సిద్ధపాటు, దాని కొనసా గింపు అత్యవసరము.

బి) దాటిపోయిన తరుణములను ఎవడు తిరిగి తెచ్చుకోలేడు.

సి) నశించినవారి ఆవేదన వలన దేవుని తత్వములో మార్పు ఉండదు.

డి) పరలోక ద్వారములలోనికి ప్రవేశిం చాలంటే విశ్వాసము, క్రియలు కూడ అత్యవసరము (యాకోబు 2:17,20, 24,26).

ఇ) కాలాంతమందు సిద్ధపడియుండ లేని వారిని ఎవరు రక్షించలేరు, రక్షణ వ్యక్తి గత బాధ్యతయై యున్నది.

ఎఫ్) నైతిక సద్వర్తనము వలన మాత్రమే పరలోక ప్రవేశము కొరకు సరిపోదు.

జి) విశ్వాసభ్రష్టత్వములో పడుట సాధ్యమే (I కొరింధీ 10:12).

హెచ్) యేసు తిరిగి రాగా తలుపు మూ యబడును. రక్షింపబడినవారు మాత్రమే లోపలప యుందురు. మిగతా వారందరు బయటకు త్రోసివేయ బడుదురు.

ఐ) క్రైస్తవులమని చెప్పుకొనినంత మాత్ర మున పరలోక ప్రవేశము దొరుకదు (అపో. కా. 5:1-10).

జె) అంత్య దినమందు పరలోక ప్రవేశము కొరకు తాము తగురీతిగా సిద్ధపడ్డారో లేదో దేవుని ప్రజలు నిర్ణయించుకోవాలి (2 కొరింధీ 13:5).

**ముగింపు :**

1) విచారం యేమంటే యేసు మరల వచ్చినప్పుడు కొందరు క్రైస్తవులు కూడ నశించుదురు (2 పేతురు 2:20-22; లూకా 8:6-7; 13-14).

2) లౌకికతత్వము క్రైస్తవ్యము నుండి వేరు చేయును. దాని వలన దేవుని ప్రజలలో కొందరు నాశనము పాలగుదురు (యాకోబు 4:4).

3) దేవుని బిడ్డయైన ప్రతివాడు మొదట దేవుని రాజ్యమును వెదకాలి (మత్తయి 6:33).

4) అందువలన క్రైస్తవులు లేఖనములను బట్టి తమ్మును తాము పరీక్షించుకోవాలి (I కొరింధీ 11:31).

– లూయిస్ రష్మోర్



# సాత్వీకులు ఎవరు?

## (Who are the Meek?)

***- Greely Kirkpatrick***

యేసు ప్రభువు చెప్పిన ధన్యతలలో మానవజాతి యొక్క మంచి వర్ణన ఈయబడినదని ఒకరు చెప్పారు. అయితే యేసు ప్రభువు వర్ణించిన లక్షణములకు భిన్నముగా మన లక్షణములున్నట్లు అగుపడుచున్నది.

"సాత్వీకులు ధన్యులు, వారు భూలోకమును స్వతంత్రించుకొందురు" అని మత్తయి 5:5లో చెప్పబడినది. నేటి మన సమాజములో సాత్వీకము సద్గుణమని ఎంతమంది నమ్ముదురు? అదొక బలహీన లక్షణముతో సమానమని అనేకులు భావింతురు. అయితే సాత్వీకము బలహీనత కాదు (Meakness is not Weakness) గాని అదుపులో యుంచబడిన బలము.

విలియం బార్క్లే అనునతడు ఇట్లు చెప్పాడు : గ్రీకు భాషలో ప్రాస్ (Praus) అను మాట ప్రత్యేకముగా వాడబడెను. సాదువు చేయబడిన జంతువును గూర్చి అది వాడబడెను. ఒకప్పుడు అదుపులో లేని గుర్రము కళ్లెము వేయబడినందున విధేయత చూపు జంతువాయెను. ప్రాస్ అను మాట యొక్క భావ రహస్యము ఇందులో యున్నది. ప్రాస్‌లో మృదుత్వమున్నది. గాని ఆ మృదుత్వము వెనుక ఇనుములాంటి శక్తియున్నది. అట్లే సాత్వీకుడైన మనుష్యుని లక్షణమేమంటే అతడు పరిపూర్ణ నిగ్రహాశక్తిగలవాడు. అది వెన్నెముకలేని మృదుత్వము కాదు, అది నిగ్రహము చేయబడిన శక్తి".


సాత్వీకము యొక్క కొన్ని ఉదాహరణలు బైబిలు మనకిచ్చుచున్నది. మోషేను ఒక ఉదాహరణగా గమనించుము. అతడు శక్తిమంతుడు అయినను సాత్వీకుడు. తదుపరి అందరికంటే శక్తిమంతుడైన యేసు ఉన్నారు. అయినను ఆయన అందరి కంటే సాత్వీకుడు. నేను సాత్వీకు డనా? అని మనలో ప్రతివాడూ ప్రశ్నిం చుకోవాలి. నాకున్న శక్తి దేవుని అదుపులో యుంచబడిందా? నా జీవితాన్ని దేవుని చిత్తమునకు అప్పగించానా? యని ప్రతి వాడు ప్రశ్నించుకోవాలి. సాత్వీకుడు అంటే శక్తిహీనుడు కాదు.

– గ్రీలీ కర్క్ పేట్రిక్

# యోబు గ్రంథము నుండి గొప్ప పాఠములు

## (Great Lessons from the Book of Job)

*- Therman Hodge*



*I.* మానవులను పట్టుకోదానికి సాతానుడు విశ్వప్రయత్నాలు చేయునని యోబు గ్రంథము బోధించుచున్నది : (యోబు 1:7; 2:2).

1) ఎవని మ్రింగుదునా అని సాతాను వెదుకుచుయున్నాడని పేతురు చెప్పుచున్నాడు (I పేతురు 5:8).

2) సంఘము అభివృద్ధి జెందకుండా సాతానుడు నానా తంత్రములను వినియోగించునని తానెరిగినట్లు పౌలు చెప్పాడు (2 కొరింథీ 2:11).

3) అబద్ధ బోధకుల ద్వారా సంఘమును నాశనము చేయుటకుగాను అపవాది తోడేళ్లను పంపును. వాడు సంఘ నాయకులను కూడ తన పనికి వాడుకొనును (అపొ. కా. 20:28-31; 2 తిమో 4:3-5).

4) తదుపరి క్రైస్తవులు ప్రభువును గాక మనుష్యులను వెంబడించునట్లు అపవాది వారిలో చీలికలు ఏర్పరచును (I కొరింథీ

1:10-13).

***II.*** **మానవుని వేదాంతము పనికిరాదని యోబు గ్రంథము బోధించుచున్నది (యోబు 16:2-3):**

1) మనుష్యులు తమ మార్గమునేర్పరచుకొనుట వారి వశములో లేదని యిర్మియా చెప్పాడు (యిర్మియా 10:23).

2) సత్క్రియలు చేయునట్లు దేవుని జ్ఞానము మనకు నేర్పును. అది మనలను పరిపూర్ణులుగా చేయును (I కొరింథీ 2:6-13; 2 తిమో 3:16-17).

3) గనుక మానవ జ్ఞానమును విసర్జించాలని పౌలు మనకు బోధించుచున్నాడు (2 కొరింథీ 10:5).

***III.*** **దేవుని యందు మనం సంపూర్ణ విశ్వాసము కలిగియుండాలని యోబు గ్రంథము బోధించుచున్నది (యోబు 42:1-6) :**

1) మనం దేవునిపై ఆధారపడాలని జ్ఞానియైన సొలొమోను మనకు హెచ్చరికనిచ్చుచున్నాడు (సామెతలు 3:5-7).

2) అట్లే మధుర గాయకుడైన దావీదు మనలను దేవునివైపు నడిపించ యత్రించుచున్నాడు (కీర్తన 33:8-12).

3) అందువలననే "దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు"? ప్రశ్నను పౌలు అడుగుచున్నాడు (రోమా 8:31).

***IV.*** **ఈ జీవిత క్లిష్ట సమస్యలన్నీ యేసు క్రీస్తులో నెరవేరునని యోబు గ్రంథము మనకు గొప్ప పాఠమును నేర్పుచున్నది:**

1) తనకును దేవునికిని మధ్య ఒక మధ్యవర్తియుండాలని యోబు కోరాడు. (యోబు 23:3; 9:33).

2) యేసు క్రీస్తు ఆ స్థానమును భర్తీ చేయునని మనం ఎరుగుదుము (I తిమోతి 2:5; I యోహాను 2:1; హెబ్రీ 4:14-16).

3) సమాధి యనంతరం జీవితముందునా యని యోబు యోచించాడు (యోబు 14:14).

4) తన బోధ ద్వారాను, మృత్యుంజయుడై తానే లేచుట ద్వారాను యేసు పునరుత్థానమును రుజువు కాదు (యోహాను 11:25-26; I యోహాను 2:1; కొలస్స 3:4).

5) మనందరి వలె యోబు తనకొక విశ్రాంతి స్థలము కావాలనుకొన్నాడు (మత్తయి 11:28-30; హెబ్రీ 4:1-11).

6) అది మనందరినీ ఈ లోక సాధక బాధకాల నుండి విడిపించునట్టిది (ప్రకటన 21:4-7).

– థెర్మన్ హాడ్జ్



# ప్రసంగ మాలికలు

## (Sermon Starters)

*- Mark Posey*



**1. సమస్తము క్రొత్తవాయెను :**

లేఖన భాగము : I పేతురు 3:10-13

నూతన జీవము : రోమా 6:4

నూతన సృష్టి : 2 కొరింథీ 5:17

క్రొత్త నిబంధన : మత్తయి 26:28

క్రొత్త ఆజ్ఞ : యోహాను 13:34

నూతన స్వభావము గల మనుష్యుడు : ఎఫెసీ 4:24

**ముగింపు :** ఒకడు నూతనముగా జన్మించినప్పుడు (యోహాను 3:3) అది క్రొత్త జన్మ యగును.

**2. మాతో కూడ విశ్రాంతి పొందుడి :**

లేఖన భాగము : 2 థెస్స 1:7 మీకు, మాకు విశ్రాంతి.

దేవుడు ఏడవ దినమందు విశ్రమించెను: ఆదికా. 2:2

సబ్బాతునాడు యూదులు విశ్రమించిరి: నిర్గమ 20:10

ఇశ్రాయేలీయులు కానానులో విశ్రమించిరి : యెహోషువా 1:13

పాపులు యేసునొద్దకు వచ్చినప్పుడు విశ్రాం తి పొందుదురు (మత్తయి 11:

28-30

రక్షింపబడినవారు పరలోకమున విశ్రాంతి పొందుదురు (హెబ్రీ 4:9-11; ప్రకట 14:13)

**ముగింపు :** ఒక నిత్య విశ్రాంతి ననుభవించాలంటే అతడు ఇక్కడ విశ్రాంతిలో ప్రవేశించాలి (మత్తయి 11:28).

**3. పరలోకము ఎంతో ప్రశస్తమైనది :**

లేఖన భాగము : ఫిలిప్పీ 1:23; 2 పేతురు 3:13; క్రొత్త భూమి క్రొత్త ఆకాశము.

పరలోకములో నూతన విశ్రాంతి కలుగును : హెబ్రీ 4:9

పరలోకములో నూతన సంబంధముండును! : I థెస్స 4:17

పరలోకములో నూతన బహుమానముండును : మత్త 5:12

**ముగింపు :** నీ నూతన గృహము పరలోకమా?

**4. మన దేవుడు సజీవుడైయున్నారు!:**

లేఖన భాగము : కీర్తన 91:1-2. నీ పూర్ణ శక్తితో దేవుని యందు విశ్వాసముంచుము.

దేవుడు సర్వోన్నతుడు (ELYON) కీర్తన 91:1

దేవుడు సర్వశక్తిమంతుడు (SHADDAI) కీర్తన 91:1

దేవుడు యెహోవా (YAHWEH) ప్రభువు కీర్త 91:2

దేవుడు నా దేవుడు (ELOHIM) కీర్తన 91:2

**ముగింపు :** దేవుని యందు విశ్వాసముంచుము. ఆయనే మన రక్షకుడు!

**5. పిచ్చివానిలో కలిగిన గొప్ప మార్పు:**

లేఖన భాగము : మార్కు 5:14-20

యేసు అతనిని మార్చారు. అతని వేధించుచున్న అపవిత్రాత్మలను యేసు వెళ్లగొట్టారు.

యేసు వలన అతడు మరల వస్త్రధారుడయ్యాడు.

యేసు అతని శాంతిపర్చారు. అతడికమీదట దిగంబరిగాక, వస్త్రధారుడయ్యాడు.

యేసు అతనికి చేయ పనినప్పగించారు. తన బంధుమిత్రుల దగ్గరకు ఆయన అతని పంపివేసారు.

అతడు ఇతరులతో పంచుకొను నిమిత్తము వర్తమానమును యేసు అతనికిచ్చారు.

**6. క్రైస్తవులుగా ఎల్లవేళలా విస్తరించాలి:**

లేఖన భాగం : 2 పేతురు 1:8

విశ్వాసములో విస్తరించాలి (2 కొరింథీ 8:7)

నిరీక్షణలో విస్తరించాలి (రోమా 15:13)

ప్రేమలో విస్తరించాలి (ఫిలిప్పీ 1:9)

సత్క్రియలలో విస్తరించాలి (2 కొరింథీ 9:8)

ప్రభువు పనిలో విస్తరించాలి (I కొరింథీ 15:58)

**7. దేవుడు సమర్థుడు :**

లేఖన భాగం : ఎఫెసీ 3:20

దేవుని ఐశ్వర్యము శోధింప నశక్యము (ఎఫెసీ 3:8)

దేవుని సంతోషము చెప్పనశక్యము (I పేతురు 1:8)

దేవుని సమాధానము సమస్త జ్ఞానమునకు మించినది (ఫిలిప్పీ 4:7)

క్రీస్తు ప్రేమ జ్ఞానమునకు మించినది (ఎఫెసీ 3:19)

దేవుని మార్గముల అడుగుజాడలు పట్ట నశక్యము (రోమా 11:33)

**8. క్రీస్తు యొక్క అవతారము :**

లేఖన భాగము : 2 కొరింథీ 8:9

"మీరు మన ప్రభువైన యేసు కృపను ఎరుగుదురు గదా".

ప్రభువు – ఆయన దైవత్వమును సూచించును.

యేసు – ఆయన మానవత్వమును సూచించును.

క్రీస్తు – ఆయన దైవిక కర్తవ్యమును సూచించును.

"చెప్పశక్యము కాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రములు!" (2 కొరింథీ 9:15).

**9. ఫిలిప్పు బోధించినది :**

అపొ.కా. 8:12 – "అయితే ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసు క్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులును స్త్రీలును బాప్తిస్మము పొందిరి".

సంఘము : ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చి బోధించెను (అపొ.కా. 2:47).

అధికారము : ఫిలిప్పు యేసు క్రీస్తు నామ మందలి అధికారమును గూర్చి బోధించె ను (ఫిలిప్పీ 2:9–11).

రక్షణ : ఫిలిప్పు బాప్తిస్మమును గూర్చి బోధించెను (అపొ.కా. 2:38; 22:16).

ముగింపు : "అప్పుడు సీమోను కూడ నమ్మి బాప్తిస్మము పొంది ఫిలిప్పును ఎడ బాయకుండి, సూచకక్రియలును, గొప్ప అద్భుతములును జరుగుట చూచి విభ్రాంతి నొందెను" (అపొ.కా. 8:13).

**10. యేసును చూచుచున్నాము :**

లేఖన భాగం : హెబ్రీ 2:9

యేసుక్రీస్తును దేవుని కుమారునిగా చూచు చున్నాము : యోహాను 1:49; 20:31.

యేసుక్రీస్తును మనుష్య కుమారునిగా చూచుచున్నాము : లూకా 9:22; 19:10.


యేసుక్రీస్తు పాప పరిహారార్థ బలిగా చూచుచున్నాము : హెబ్రీ 9:22; 10:12.

యేసుక్రీస్తును పాపుల రక్షకునిగా చూచుచున్నాము (I తిమో 1:15; రోమా 5:8).

– మార్క్ పోసీ

# ద్రాక్షావల్లి మరియు తీగెలు
# (The Vine and the Branches)

***- Perry Cotham***




అలంకార రీతిగా ఉపదేశించడం యేసుప్రభువుకు యిష్టమైన ఒక పద్ధతి. సామాన్య జీవితంలో యదార్థతకు సమీపంగా యున్న ఈ వర్ణనల ద్వారా తన పాఠములు అర్ధమయ్యేలాగున ఆయన బోధించేవారు. అందువలన "సామాన్య జనులు ఆయన మాటలను సంతోషముతో వినుచుండిరి" (మార్కు 12:37). అట్టి ఉపదేశములలో ఆయన అప్పగింపబడక ముందు ద్రాక్షవల్లి దాని తీగెలను గూర్చి చేసిన ఉపదేశమొకటి. అది ఆత్మీయ సత్యమును బోధించుటకు ఉపదేశించ బడినది.

"నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలించవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసిపారవేయును. నేను మీతో చెప్పిన మాటలను బట్టి మీరిప్పుడు పవిత్రులైయున్నారు. నా యందు నిలిచి యుండుడి, మీ యందు నేనును

నిలిచియుండును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనేగాని తనంతట తానే యేలాగు ఫలింపదో అలాగే నా యందు నిలిచి యుంటేగాని మీరును ఫలించరు. ద్రాక్షావల్లిని నేను తీగెలు మీరు. ఎవడు నా యందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలిచియుండునో వాడు బహుగా ఫలించును. నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగ వలె బయట పారవేయబడి యెండిపోవును. మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు. అవి కాలిపోవును. నా యందు మీరును మీ యందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు" (యోహాను 15:1-8). యేసుప్రభువు చెప్పిన ఈ సుందర దృశ్యములో, తన శిష్యులతో ఆయనకున్న సంబంధము చక్కగా వర్ణించ బడినది. ఈ ఉపమానాలంకారములో క్రీస్తు బోధించిన కొన్ని పాఠములను గమనించుము.

## ద్రాక్షావల్లి యాజమాని దేవుడు

మొదటిగా, దేవుడు ద్రాక్షావల్లి యజమానుడై యున్నాడు. "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు" అని క్రీస్తు చెప్పారు. జీవనాధారముగ దేవుడు క్రీస్తును ఈ లోకంలో నాటి, ఆయన ద్వారా తీగెలు దేవునితో సంబంధము కలిగి జీవము కలిగి యుండునట్లు ఆయననొక్కని మాత్రమే ద్రాక్షావల్లిగా చేసాడు. పాత నిబంధన ప్రవచనమును నెరవేర్చిన మెస్సీయ యేసుక్రీస్తు గనుక ఆయన నిజమైన ద్రాక్షావల్లియై యున్నాడు. అందువలన దేవుని యొద్దకు వెళ్ళే మార్గము యేసు ద్వారానే యున్నది. జీవము గల నిజమైన ద్రాక్షావల్లి ఆయన ఒక్కడు మాత్రమే.

ద్రాక్షావల్లి యొక్క యజమాని దానిని సరిచేసి కత్తిరించి సాగుచేస్తాడు. యజమానియు సాగుచేయువాడైన దేవుడు, తీగెలు బహుగా ఫలించాలని కోరుచున్నాడు. ఫలించు తీగెలు మరి ఎక్కువగా ఫలించునట్లు, ఫలింపలేని తీగెలను ఆయన కోసి బయట పారవే యును. వాక్యము ద్వారా ఈ పరిశుభ్రత జరుగును (3వ వచనము).

## క్రీస్తుకును ఆయన శిష్యులకును మధ్య వ్యక్తిగత సంబంధమున్నది.

రెండవదిగా, ద్రాక్షావల్లికి తీగెలకు ఉన్న సంబంధము క్రీస్తుకు ఆయన శిష్యులకు ఉన్న సంబంధము ఒక్కటే. ప్రకృతి ప్రపంచములో తీగెకు ద్రాక్షావల్లి యెట్టిదో, ప్రతి మనుష్యునికి క్రీస్తు అట్టివాడు. తీగెలకు ద్రాక్షావల్లి ఆహారము సరఫరా చేయును. తండ్రితో ఏకమైన యేసు సమస్త జీవానికి ఆధారభూతుడు. ఆయన శిష్యులు పరిశుద్ధ ఫలము ఫలించునట్లు ఆయన సహాయము

చేయును. ఒండొరుల సంబంధములో ద్రాక్షావల్లి తీగెలు ప్రముఖ ఏకత్వము కలిగియున్నవి. తీగెలు ద్రాక్షావల్లి నుండి జీవమును పొందుచు తండ్రితో ఏకమైయున్నారు.

పండ్లు ద్రాక్షావల్లిగా గాక ఎల్లప్పుడు తీగెలపైనె కాయును. అట్లే ద్రాక్షావల్లికి వేరై తీగెలు ఎన్నడు పండ్లు కాయవు. తీగెలు లేకుండా ద్రాక్షావల్లి ఫలములు ఫలించదు. ద్రాక్షావల్లి లేకుండా తీగెలు బ్రతుకవు. అట్టి పరస్పర సంబంధమే క్రీస్తుకు ఆయన అనుచరులకు మధ్య ఉన్నది. అందువలన "నేను ద్రాక్షావల్లిని మీరు నా తీగెలు" అని క్రీస్తు చెప్పారు.

క్రీస్తు ద్రాక్షావల్లి అయి యున్నారు. వ్యక్తిగత క్రైస్తవులు తీగెలు. ద్రాక్షావల్లి తీగెలకున్నట్టి సంబంధమువలె క్రీస్తు శిష్యులకు క్రీస్తుకు మధ్య సంబంధ మున్నది.

## తీగెలు శిష్యులుగాని మతశాఖలు కాదు

మూడవదిగా, ఆయా డినామినేషన్లు సంఘము యొక్క శాఖలు కాదు. నేటి లోకములో యున్న ఆయా మతశాఖ లన్నియు ద్రాక్షావల్లి యొక్క తీగెలని, అవన్నియు కలిసి నిజమైన సంఘ మగునని కొందరి భావన. అయితే "నేను నిజమైన ద్రాక్షావల్లిని. డినామినేషన్ల న్నియు తీగెలని" క్రీస్తు చెప్పలేదు. "ద్రాక్షావల్లిని నేను, మీరు తీగెలని" ఆయన చెప్పారు. తీగెలను మాట వివిధ మతశాఖలకు వర్తించ దనుటకు కనీసం మూడు కారణాలున్నాయి.

మొదటిగా ద్రాక్షావల్లిని నేను అని యేసు చెప్పుసరికి నేడున్న మతశాఖలలో యేదియు లేదు. క్రీస్తు తరువాత కొన్ని వందల సంవత్సరముల వరకు మతశాఖల తత్వము ఆరంభం కాలేదు. తీగెలు లేకుండా ద్రాక్షావల్లి ఫలములు ఫలించి జీవము కలిగియుండలేదు. కొందరను కొనుచున్నట్లుగా మతశాఖలు గనుక తీగలైతే అవి ఉద్భవించిన కొన్ని శతాబ్దముల వరకు సంఘము తీగలు లేనిదై ఫలహీనమైనదై నిర్జీవము అయిన సంస్థ వలె యున్నదన్నమాట! అయితే తీగెలను గూర్చి చెప్పినప్పుడు అవి మతశాఖలని క్రీస్తు యొక్క ఉద్దేశము కాదనునది విధితమే.

రెండవదిగా, ఒకే ద్రాక్షావల్లి నుండి వందలకొలది, వేలకొలది తీగెలు వచ్చి, ఒక్కొక్క తీగె మీద వేర్వేరు ఫలములు ఫలించుట ప్రకృతి విరుద్ధము. అమెరికా లోనే 250 కంటే ఎక్కువ డినామినేషన్లున్నవి. ద్రాక్షావల్లి యొక్క ఒక తీగె గుమ్మడి కాయలు, మరొకటి దోసకాయలు, ఇంకొకటి ద్రాక్షాపండ్లు కాయునా? అట్టిది ప్రకృతి విరుద్ధము కాదా? అయితే ప్రకృతిలో ద్రాక్షావల్లి యొక్క ప్రతి తీగెలు ద్రాక్షా ఫలములను ఫలించును. అయినను నిజ ద్రాక్షావల్లి యైన క్రీస్తులో యున్న ప్రతి తీగె ఒక

డినామినేషనని చెప్పే వింత వర్ణనను అంగీకరిస్తారు. మతశాఖల తత్వాన్ని సమర్ధించుటకు బైబిలులో ఎవనికి యేమి దొరుకదు. దేవుని దృష్టిలో చీలికలు పాపము. ఆదిమ సంఘము ఏకత్వము కలిగిన విశ్వాసుల సమాజము (యోహాను 17:20, 23; 1 కొరింథీ 1:10-13; 12:12-27; ఎఫెసీ 1:22, 23; 4:3, 6). అపొస్తలుల కాలములో క్రైస్తవులు నేడున్న మత శాఖలలో దేనిలోను సభ్యులు కారు. వారు కేవలము ప్రభువు సంఘ సభ్యులు. అందువలన అపొస్తలు డెవడును సంఘము యొక్క 'ఏ శాఖను' సంబోధించలేదు.

మూడవదిగా వివిధ డినామినేషన్లు తీగెలని క్రీస్తు వర్తింపజేయులేరు. ఏలయనగా ఆయన వ్యక్తిగత నామవాచకమగు 'మీరు' అను మాటలను వినియోగించారు. "ద్రాక్షావల్లిని నేను **తీగెలు మీరు"** అని ఆయన చెప్పారు. మరల ఎవడైనను (ఏ మనుష్యుడైనను) నాయందు నిలిచియుండని యెడల వాడు (ఆ మనుష్యుడు) అని ఆయన చెప్పారు. ద్రాక్షావల్లి నుండి వచ్చిన తీగెలన్నియు ఆయన శిష్యులని యేసు పలికారు. క్రీస్తు యొక్క శిష్యులు 'సంఘ శాఖ' యొక్క సభ్యులు కారు. ప్రజలే క్రీస్తు యొక్క తీగెలు లేక కొమ్మలు.

"నేను ఫలాని మతశాఖలో సభ్యుడనని" కొందరు చెబుతారు. "నాలో నిలిచి యుండుడి" యని క్రీస్తు చెప్పారు. డినామినేషన్లలలో సభ్యులు కాకుండా మొదటి శతాబ్దములో ప్రజలు క్రీస్తు సంఘ సభ్యులుగా ఉండగలిగిన యెడల, అప్పుడది సరియైతే ఇప్పుడెందుకు సరికాదు? ఈనాడు ప్రజలు క్రొత్త నిబంధనను విశ్వసించి విధేయత చూపిన యెడల అది వారిని క్రైస్తవులుగాను క్రీస్తు శరీరములో సభ్యులు గాను మాత్రమే తయారుచేయును. క్షేమకరమైన మార్గదర్శిగా క్రొత్త నిబంధన యుండగా, తాను క్రైస్తవుడను, క్రైస్తవుడనుగా మాత్రమే యుందునని మానవుడు నిశ్చయించుకొన వలెను. అతడు ఏ డినామినేషన్‌కు చెందకుండా సత్యాన్నంతటిని విశ్వసించి విధేయత చూపగలడు. అతడు అప్పుడు ఏ డినామినేషన్‌కు చెంద కుండా రక్షింపబడి పరలోకమునకు వెళ్ళగలడు.

## ఫలించాలంటే క్రీస్తులో యుండాలి

ఒకడు ఫలములు ఫలించాలంటే క్రీస్తుతో ప్రాముఖ్యమైన సంబంధం కలిగి యుండాలి. తీగె యొక్క ఫలించు శక్తి ద్రాక్షావల్లితో దానికి గల నజీవ సంబంధము పై ఆధారపడి యుంటాది. అందువలన, "నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును" అని క్రీస్తు చెప్పారు. మరల, "నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు" అని ఆయన చెప్పారు. మనము ధ్యానించుచున్న

వాక్యభాగములో క్రీస్తు "నాలో" అను మాటను 6 సార్లు వినియోగించారు.

మానవుడు క్రీస్తులో నున్నప్పుడే దేవుని కొరకు ఫలములు ఫలిస్తాడు. ఒకడు నైతికంగా ఎంతటి పవిత్రుడైననూ క్రీస్తు నుండి వేరై రక్షణ పొందలేడు.

క్రీస్తులో ఏకము కాకముందు కొర్నేలి నైతికంగా మంచివాడే గానీ అతడు రక్షింపబడలేదు (అపొ.కా. 10:1-3; 11:14). రక్షణ క్రీస్తులో ఉన్నది. గనుక క్రీస్తుకు వెలుపల ఆత్మీయ జీవము లేదు (2 తిమో 2:10). "మరి ఎవని వలనను రక్షణ కలుగదు" అని పేతురు చెప్పాడు (అపొ. 4:12). కుమారునిలో జీవమున్నది (1 యోహాను 5:11-12). "నేనే మార్గమును, సత్యమును జీవమును, నా ద్వారానే తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడు" అని క్రీస్తు చెప్పారు (యోహాను 14:6).

క్రైస్తవులు కానివారు క్రీస్తుకు వెలుపల యుండి క్షేమముగానే యున్నామను కొనుచూ మోసపోవుచున్నారు. ద్రాక్షావల్లి నుండి వేరై తీగె ఫలములను ఫలించ లేదు. క్రీస్తుతో సత్సంబంధము కలిగిన వారే ఫలములు ఫలించగలరు. అట్లయితే ఒకడు క్రీస్తులోనికెట్లు ప్రవేశిస్తాడు? పౌలు దానికి జవాబిచ్చాడు: "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో అలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి" (రోమా 6:4). మరల, క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు" (గలతీ 3:27).

పై వచనమును బట్టి ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందేవరకూ యోగ్యమైన ఫలములు ఫలించలేడని గ్రాహ్యమగుచున్నది. ఒకడు క్రీస్తులోనైనా వుంటాడు. లేదా ఆయనకు వెలుపలనైనా వుంటాడు. మానవులను క్రీస్తులోనికి తెచ్చుటకు బాప్తిస్మము దేవుడు నిర్ణయించిన మార్గము.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుట అని బైబిలు బోధించుచున్నది. సంఘమను శరీరము నకు క్రీస్తు శిరస్సైయున్నాడని పౌలు చెప్పాడు (కొలస్స 1:18). సంఘమను శరీరము (ఎఫెసీ 1:23). గనుక క్రీస్తులో నుండుట యనగా ఆయన శరీరమయిన సంఘములో నుండుటయే. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు అతడు గత పాపముల నుండి రక్షింపబడి ప్రభువుచే సంఘముతో చేర్చబడతాడు (అపొ.కా. 2:47). ఒకడు క్రీస్తులోను, ఆయన సంఘములోను యున్నాడనుటలో అతడొక డినామి నేషన్‌లో యున్నాడనుట కాదు. సంఘము రక్షింపబడిన దేవుని

కుటుంబము.

క్రీస్తులో యుండుట అనగా ఆయన సంఘములో యుండుటతో సమానము గనుకను, ఫలించాలంటే ఒకడు క్రీస్తులో యుండాలి గనుకను, క్రీస్తు సంఘములో లేనివాడు దేవుని మహిమ కొరకు ఫలములు ఫలించలేదు (ఎఫెసీ 3:21).

## ఫలిస్తూ యుండాలంటే క్రీస్తులో నిలిచియుండాలి

జీవము కొరకు, ఫలించుట కొరకు శిష్యుడు క్రీస్తులో నిలిచియుండాలి. నా యందు మీరును, మీ యందు నా మాటలును నిలిచియుండాలని క్రీస్తు చెప్పారు. క్రీస్తులోనికి ప్రవేశించుట మాత్రము కాదు గాని ఆయనలో నిలిచియుండాలి కూడా. "ఎవడు నా యందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును''. ఆయనలో నిలిచియుండకపోతే, ఫలహీనత వలన పారవేయబడుట సంభవించును. "నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును" (యోహాను 15:2).

తీగె యొక్క ప్రయోజనం ఫలించడం. ఫలింపని తీగె నరికివేయబడును. తీగెకును ద్రాక్షావల్లికిని యున్న సంబంధమే క్రీస్తుకును, క్రైస్తవునికి ఉన్నందున, క్రీస్తునందున్నవాడు ఫలించని యెడల అతడు పారవేయబడును. "ఎవడైననూ నా యందు నిలిచియుండని యెడల వాడు తీగె వలె బయట పారవేయ బడి యెండిపోవును. మనుష్యులు అట్టి వాటిని ప్రోగు చేసి అగ్నిలో పారవేతురు. అవి కాలిపోవును''. గనుక ద్రాక్షావల్లిలో యున్న తీగె పారవేయబడును. ఫలింపని తీగె బయట పారవేయబడి యెండి పోగలదు.

ఫలింపని తీగెలు ఎట్లు పారవేయబడి, ఎండిపోయి కాల్చబడునో అట్లే క్రీస్తు నుండి వేరుచేయబడిన వారి గతి యుండును. కాలాంతమందు క్రీస్తు "తన దూతలను పంపును. వారాయన రాజ్యములో నుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతి పరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు. అక్కడ ఏడ్పును, పండ్లు కొరుకుటయు ఉండును" (మత్తయి 13:41, 42).

మార్పు నొంది, దేవుని బిడ్డయైన వాడు నిత్యము నాశనము కావచ్చునని దీని యర్థము. క్రైస్తవుడైనవాడు పతనము కాలేదని వాదించేవారు, అతడెన్నడు ద్రాక్షావల్లిలో లేడని అంగీకరించాలి. క్రైస్తవులు క్రీస్తులో నిలిచియుండాలని బోధించు నిమిత్తము పౌలు ఇశ్రాయేలీయుల నుండి మంచి పాఠాన్ని ఉపదేశించాడు. ''దేవుడు స్వాభావికమైన కొమ్మలను విడిచిపెట్టని యెడల నిన్నును విడిచి పెట్టడు. కాబట్టి దేవుని అనుగ్రహమును, కాఠిన్యమును అనగా పడిపోయిన వారి మీద కాఠిన్యమును నీవు

అనుగ్రహప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీ మీద నున్న దేవుని అనుగ్రహము చూడుము. అట్లు నిలువని యెడల నీవును నరికివేయబడుదువు" (రోమా 11:21, 22).

క్రైస్తవుడు పడిపోయి చివరకు నిత్యనాశనము కాగలడని లేఖనములు బోధించుచున్నవి. వీటిలో కొన్నిటిని గమనించుము. క్రీస్తులో నుండి బొత్తిగా వేరైపోయి కృపలో నుండి తొలగిపోయిన వారిని గూర్చి పౌలు ఈలాగు చెప్పాడు : "మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులో నుండి వేరు చేయబడియున్నారు. కృపలో నుండి తొలగిపోయియున్నారు" (గలతీ 5:4). తనను గూర్చి చెప్పుకొనుచు, ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత నేను భ్రష్టుడనై పోదునేమో అని నా శరీరమును నలగగొట్టి దానిని లోపరచుకొనుచు న్నాను" అని పౌలు చెప్పాడు (1 కొరింధీ 9:27). అంతేకాదు, పౌలు మిగిలిన క్రైస్తవులను కూడ వారు పడిపోకుండునట్లు హెచ్చరించాడు : "తాను నిలుచు చున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను (1 కొరింధీ 10:12). ఒకడు పడిపోయే ప్రమాదము లేకపోతే ఈ హెచ్చరిక ఎందుకు?

క్రైస్తవులు దూతల కంటే భద్రముగా యున్నారా? దేవదూతలు పాపము చేసారని పేతురు చెప్పాడు : "దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళ లోకమందలి కటిక చీకటి గల బిలములోనికి త్రోసి తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను'' (2 పేతురు 2:4). లవొదికయ సంఘముతో నులివెచ్చగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోట నుండి ఉమ్మి వేయ నుద్దేశించుచున్నాను" అని ప్రభువు చెప్పారు (ప్రకటన 3:16). మరల, "జయించువాడు అలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును; జీవ గ్రంథములో నుండి అతని పేరెంత మాత్రమును తుడుపు పెట్టక... అతని పేరు ఒప్పుకొందునని'' ప్రభువు చెప్పుచున్నారు (ప్రకట 3:5). ఒకని పేరు జీవగ్రంథములో ఎన్నడు లేకపోతే అది తుడుపు పెట్టబడదు. ఒకడు గత పాపముల నుండి రక్షింపబడక పోతే అతని పేరు జీవగ్రంథములో ప్రవేశించదు. రక్షింపబడిన వాని పేరు ఆ గ్రంథములో ఎన్నడు ఉండదు. అయితే జయించని వారి పేర్లు ఆ గ్రంథము నుండి తుడుపు పెట్టబడునని ప్రభువు చెప్పుచున్నారు. అట్టివారు తీర్పులో నిత్య నాశనమొందుదురు. "ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడెను'' (ప్రక 20:15). "యెవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచి వేయుదునని" యెహోవా దేవుడు మోషేతో అన్నారు (నిర్గమ 32:33).

విశ్వాసియైనవాడు విశ్వాస భ్రష్టుడు కాగలడని (1 తిమోతి 4:1), విశ్వాస విషయమై ఓడ బద్ధలైనవాని వలె కాగలడని (1 తిమోతి 1:19). విశ్వాసము చెరుపుకోగలడని లేఖనములు బోధించుచున్నవి (2 తిమో 2:18). అందువలననే మరణ పర్యంతము నమ్మకముగా యుండుము : నేను నీకు జీవకిరీట మిచ్చెదనని" బైబిలు చెప్పుచున్నది (ప్రకట 2:10).

## క్రీస్తులో నిలిచియుండాలంటే విధేయత అవసరం

ఆత్మీయ ద్రాక్షావల్లి యగు క్రీస్తులో విధేయత చూపిస్తూ యుంటే గాని ఎవడును నిలిచియుండలేడు. "నా యందు మీరును, మీ యందు నా మాటలును నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి; అది మీకు అనుగ్రహింపబడునని" యేసు చెప్పారు (యోహాను 15:7). గనుక క్రీస్తు యొక్క మాటలకు లోబడుట ద్వారా ఒకడు, క్రీస్తులో నిలిచియుండును. నమ్మకమైన విధేయత వలన ఒకడు క్రీస్తులో నిలిచియుండును. "నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమ యందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలను గైకొనిన యెడల నా ప్రేమ యందు నిలిచియుందురు" అని యేసు చెప్పారు (యోహాను 19:10) ".... కృపా సహితముగా మీ హృదయములలో దేవునిని గూర్చి గానము చేయుచు సమస్త విధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింప నియ్యుడి" యని పౌలు క్రైస్తవులను హెచ్చరించాడు (కొలస్స 3:16).

ఒకడు క్రీస్తులో నిలిచియుంటేనే అతని ప్రార్థనలంగీకరించబడును. ఎవనిలో దేవుని వాక్యము నివసిస్తూ యుంటాడో అతని ప్రార్థనలకు జవాబు దొరుకును (యాకో 5:16). "మనమాయన ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచు న్నాము గనుక, మనమేమి అడిగినను అది ఆయన వలన మనకు దొరుకును" (1 యోహాను 3:22). గాని "ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనువాని ప్రార్థన హేయము" (సామె 28:9). "ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునకు ఉన్నవి గాని ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది" (1 పేతురు 3:12).

## ఫలదాయకమైన జీవితము వలన దేవుడు మహిమ పరచబడును

క్రైస్తవులందరు ఫలములను ఫలించుట వలన దేవుని మహిమ పర్చుదురు. "మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమపరచబడునని" యేసు అన్నారు (యోహా 15:8). తన బిడ్డలు ఆత్మీయ ఫలములను ఫలించాలని అపొ. పౌలు ఇట్లు చెప్పారు "ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము,

సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశా నిగ్రహము; ఇట్టివాటికి విరోధమైన నియమము ఏదియులేదు" (గలతీ 5:22,23). క్రైస్తవులు నమ్మకముగాను, ఆసక్తిపరులుగాను, వినయులుగాను ప్రతిష్ఠించుకొనిన వారుగాను, విధేయత చూపుచు ప్రభువు కార్యాభివృద్ధి యందు ఎప్పటికిని ఆసక్తులై యుండాలి (1 కొరింథీ 15:18).

## సంగ్రహము

యోహాను 15:1-8లో చెప్పబడిన సుందర దృశ్యము క్రీస్తుకును ఆయన శిష్యులకును ఉన్న అత్యంత సన్నిహిత సంబంధమును చూపుచున్నది. దానిలో ఏడు పాఠములు గమనించుము.

1. దేవుడు ద్రాక్షావల్లి యజమాని.
2. ద్రాక్షావల్లి దాని తీగెలకు ఉన్న సంబంధము యెట్టిదో క్రీస్తుకు ఆయన శిష్యులకు ఉన్న సంబంధము అట్టిది.
3. అయా డినామినేషన్లు సంఘము యొక్క శాఖలు కావు.
4. ఎవడైనను ఫలములు ఫలించాలంటే క్రీస్తుతో ప్రాముఖ్యమైన సంబంధమును కలిగియుండాలి.
5. జీవము కొరకు ఫలము కొరకు శిష్యుడు క్రీస్తులోనే యుండాలి.
6. విధేయత చూపుచు యుంటేనే గాని ఎవడును క్రీస్తులో నిలచి యుండ లేదు. మరియు
7. ఫలములు ఫలించుట ద్వారా క్రైస్తవులు దేవుని మహిమ పరతురు. నమ్మకమైన క్రైస్తవునిగా యుండుట కంటే శ్రేష్టమైన, ఆనందదాయకమైన, సంపూర్ణమైన జీవితం మరొకటి లేదు.

–పెర్రీ కోతమ్

